




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 8 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 218

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం శుద్ధ విదియ తె.4.16, పుష్యమి పూర్తి, వర్జ్యం మ.1.23 నుంచి 3.04 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.50 నుంచి 5.42 వరకు

## తెలంగాణలో టీడీపీకి
# పూర్వ వైభవం

- విద్యావంతులైన యువతకు బాధ్యతలను అప్పగిస్తా
- సీఎం రేవంత్ రెడ్డితో పరిష్కారం దిశగా చర్చలు జరిగాయి
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



6 లో

నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్టీఆర్ భవన్కు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టీటీడీపీ క్యాడర్ తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తానని.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు ఫలప్రదంగా జరిగాయన్నారు. విభజన వలన కంటే.. జగన్ పాలనతో ఏపీ ఎక్కువ నష్టపోయిందని, ఏపీలో కూటమి రాకపోయి ఉంటే.. తెలంగాణకు ఆంధ్రకు వంద శాతం తేడా ఉండేదన్నారు.

## నేడు విజయవాడకు
# తెలంగాణ సీఎం

- విజయవాడలో జరిగే వైఎస్ వర్ధంతి కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి
- వైఎస్ వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వానించిన ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల
- సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు హాజరు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆంధ్రప్రదేశ్ వెళ్లనున్నారు. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ఆధ్వర్యంలో విజయవాడలో జరగనున్న వైఎస్సార్ జయంతి సభలో రేవంత్ రెడ్డి పాల్గోనున్నారు. సీఎంతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు కూడా పాల్గొనున్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం విజయవాడ సీకే కన్వెన్షన్ సెంటర్ లో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో జరగనున్నాయి.



వివరాలు-6లో

## నెతన్యాహుకు నిరసన సెగలు!



6 లో

- అప్పుడే యుద్ధం ఆరంభమై తొమ్మిది నెలలు..
- హమాస్ వద్ద బందీలుగా ఉన్న తమవారిని విడిపించాలని నిరసనలు
- ఇజ్రాయెల్ హైవేలను దిగ్బంధించిన నిరసనకారులు

## వైద్యం కోసం ప్రజలు ఎక్కడికీ వెళ్లక్కర్లే



6 లో

- రెండోరోజూ జమ్మూకశ్మీర్ పర్యటనలో నడ్డా
- జమ్మూలోని ప్రసిద్ధ శ్రీ రఘునాథ్జీ ఆలయాన్ని సందర్శించుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు
- ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) సందర్శన

## ఆరంభమైన జగన్నాథుడి
# రథోత్సవం



6 లో

- కనులపండువగా జరిగిన ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ రఘుబర్‌దాస్, సీఎం మోహన్ చరణ్ మాంఝి



## త్వరలో తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు

- రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు షురూ
- సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది
- మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది

వివరాలు-6లో

## వివిధ రంగాల ప్రతినిధులతో
# ఆర్థికమంత్రి భేటీ

- వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ కోసం పలు సూచనలు
- 23న ప్రవేశపెట్టబోతున్న నిర్మలా సీతారాం
- 'భవిష్యత్ దృష్టి'తో అనేక చారిత్రాత్మక చర్యలు, ప్రధాన ఆర్థిక నిర్ణయాలు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ తయారీ ప్రక్రియలో భాగంగా పరిశ్రమలు, సామాజిక రంగ ప్రతినిధులతో సహా వివిధ రంగాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. నిర్మలా సీతారామన్ వరుసగా ఏడో సారి తన బడ్జెట్‌ను జూలై 23న ప్రవేశపెట్టబోతున్నారు.



6 లో

## తెలుగు రాష్ట్రాల్లో
# భారీ వర్షాలు



2 లో

- ఏపీ తీరం వద్ద ఆవర్తనం
- తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు
- ఎపిలో ఇంకొన్ని చోట్ల, ఎల్లుండి చాలా చోట్ల భారీగా కురిసే అవకాశం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



మిమ్మల్ని ఉద్దేశించే అన్నారనుకుంటా సార్

## వాట్సప్ సమాచారంతో
# సమస్య పరిష్కారం

- దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జీఓ విడుదల
- 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన యువనేత
- లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృథ్వీ సత్యదేవ్

స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చేసి చదువు విలువ తెలిసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ దివ్యాంగ విద్యార్థులు తమ దృష్టికి తెచ్చిన ఓ సమస్యపై మెరుపువేగంతో స్పందించి 25 మంది భావిభారత పౌరుల బంగారు భవిష్యత్తును కాపాడారు. మంత్రి చూపిన చొరవ కారణంగా ఆ విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న ఐఐటి, ఎన్ఐటి వంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందగలిగారు. విజయవాడకు చెందిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృథ్వీ సత్యదేవ్ ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించాడు.



3 లో


## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు



- తాత్కాలికంగా చార్ధామ్ యాత్ర నిలిపివేత
- ఉత్తరాఖండ్ గర్వాల్ డివిజన్‌లో కుంభవృష్టి

దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## తెరపైకి ప్రత్యేక హోదా



- ఉద్యమానికి సిద్ధమౌతున్న వామ పక్షాలు
- అధికార పార్టీపై వత్తిడి తీసుకు వస్తున్న రాష్ట్ర కాంగ్రెస్
- మిన్నకుండిపోతున్న టీడీపీ, జనసేన పార్టీలు
- ఆశతో ఎదురు చూస్తున్న రాష్ట్ర ప్రజలు

వివరాలు-6లో




● సమస్యల పరిష్కారంకు ఆస్కారం
● సమయస్ఫూర్తిలో బాబు, రేవంత్ వ్యవహరించాలి
● వైరల్ అవుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య ట్వీట్

## ఇద్దరు సీఎంల భేటీ కీలక ముందడుగు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడంపై భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సోషల్‌మీడియా ద్వారా రియాక్ట్ అయ్యారు. తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న విభజన అంశాల పరిష్కారమే లక్ష్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడం మంచి శుభపరిణామం అని వెంకయ్యనాయుడు తనదైన శైలిలో అభివర్ణించారు. ఇది కీలక ముందడుగు అని పేర్కొన్నారు. అంతేకాదు ఉభయ తెలుగు రాష్ట్రాల సీఎంలు సమయస్ఫూర్తితో ముందుకు సాగాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఏపీ, తెలంగాణ మధ్య అపరిష్కృతంగా అంశాలపై వీలైనంత త్వరలో అంగీకారానికి వస్తారని ఆశిస్తున్నానని ట్విట్టర్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. ఇది ఇలా ఉంటే ఏపీ, తెలంగాణ సీఎంల భేటీపై రెండు రాష్ట్రాల ప్రజలు మంచి శుభపరిణామం అని, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, అభ్యున్నతికి పాటుపడాలని ఇరువురిని కోరుతున్నారు. అంతేకాకుండా ఇరు రాష్ట్రాల సీఎంలు అభివృద్ధి విషయంలోనూ పోటీ పడాలని రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని పలువురు ప్రముఖ రాజకీయ నేతలు, వక్తలు అభిప్రాయపడుతున్నారు. ఇక చంద్రబాబు టీడీపీ కార్యకర్తలను కలుసుకోవడం తెలంగాణలోనూ పార్టీ అధ్యక్షుడిని నియమించేందుకు ఆ దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. చూడాలి మరి ఆ పార్టీ తెలంగాణలో పుంజుకోనుందా లేదా అనేది లోకల్ ఎన్నికల్లో తేలిపోనుందంటూ కొందరి నేతల అభిప్రాయం

# ఇకపై ఏపీలో ఇసుక ఫ్రీ



● సామాన్యులు ఎండ్ల బండ్ల ద్వారా ఫ్రీగా తీసుకెళ్లొచ్చు ● సోమవారం నుంచి అమలు పరుస్తున్న ఏపి ప్రభుత్వం ● అక్రమ రవాణాపై నిఘా పెడుతున్న సర్కారు ● అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన కీలక ఆదేశాలు

అమరావతి : ఏపీ ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెల 8 (సోమవారం) నుంచి ఉచితంగా ఇసుకను అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయగా.. అందుకు అనుగుణంగా జిల్లాల యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా అన్ని చోట్లా స్టాక్ ఉన్న కేంద్రాల్లో ఇసుక డంప్‌ల నుంచి ఉచితంగా ఇసుకను అందిస్తుంది. ఇందుకోసం రూపాయి కూడా చెల్లించనవసరం లేదు. అయితే, నిర్వహణ ఖర్చుల కింద టన్నుకు రూ. 20, సీనరేజ్ కింద టన్నుకు రూ. 88 వసూలు చేస్తారు. నిల్వ కేంద్రాల నుంచి తరలించే ఇసుకకు వే బిల్లులు జారీ చేస్తారు. అదే వాగులు, వంకలు, చిన్న చిన్న నదుల్లోని ఇసుకను ఎండ్ల బండ్ల ద్వారా ఫ్రీగా తీసుకెళ్లొచ్చు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎండ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా ఇసుకను తరలించుకోవచ్చు. ఇప్పటివరకూ కాంట్రాక్టర్లు కొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించేవారు. అయితే, నూతన ప్రభుత్వ నిర్ణయంతో ఉచితంగానే ప్రజలకు ఇసుక అందనుంది.

ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం నిఘా ఉంచుతుంది. కమర్షియల్ అవసరాల కోసం ఎవరైనా లారీల్లో ఇసుకను భారీగా తరలించేందుకు యత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా.. అక్రమ రవాణా జరగకుండా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఆయా జిల్లాల్లో ఇసుక నిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనుల శాఖ అధికారులు అంచనా వేశారు. సెప్టెంబర్ వరకూ 88 లక్షల టన్నుల అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు. సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉంటుందో కలెక్టర్లు ప్రకటించనున్నారు. దీన్ని ఎవరి పర్యవేక్షణలో అందజేయాలో కలెక్టర్లు, స్థానిక ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేస్తారు.

రీచ్ నుంచి దూరంగా ఉన్న నిల్వ కేంద్రానికి ఇసుక తరలించి ఉంటే రవాణా ఖర్చు కింద టన్నుకు, కి.మీకు రూ. 4.90 పైసలు.. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు రూ. 20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18 శాతం జీఎస్టీ వేస్తారు. స్టాక్ పాయింట్లలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అక్కడ ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ణయిస్తారు. కాగా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ సొసైటీల ద్వారా తవ్వించిన ఇసుక టన్నుకు రూ. 225 చొప్పున తీసుకోనున్నారు. అయితే, ఉచిత ఇసుకకు దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి అధికారిక సమాచారం లేకపోయినప్పటికీ.. అధికారిక పోర్టల్ మాత్రం సిద్ధంగా ఉంది. ఇందుకు వెబ్‌సైట్‌ను అధికారులు సిద్ధం చేశారు.

ఇందులోనే దరఖాస్తు చేసుకునే ఛాన్స్ ఉండొచ్చు. ఉచిత ఇసుకకు సంబంధించిన పూర్తి వివరాలు సైతం ఇందులో ఉంటాయని తెలుస్తోంది. కాగా, రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు కావడంపై భవన నిర్మాణ కార్మికులు, గుత్తేదారులు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ వ్యయం తగ్గుతుందని.. తమకు ఉపాధి లభిస్తుందని కార్మికులు చెబుతున్నారు.

## హద్దులు దాటితే చర్యలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అభివృద్ధి క్షీణ దశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమై ఉన్న స్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా పగ్గాలు చేపట్టిన ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలబడాలని, పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడవద్దని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్న తరుణంలో పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలోని ఎవరు మాట్లాడినా, అధికారుల పని తీరును బలహీనపరిచే విధంగా లేదా ఆధారాలు లేని ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా పార్టీ అధ్యక్షులు ఆదేశించారని .జనసేన పార్టీ ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. ప్రోటోకాల్ ఉల్లంఘించి సమావేశాలలో పార్టీ నాయకులుగాని, కార్యకర్తలుగాని పాల్గొనడం నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని, అటువంటివారిపై కూడా చర్యలు తప్పవన్నారు. తొలుత షోకాజ్ నోటీసు జారీ అవుతుందని,. నోటీసుకు సంతృప్తికరమైన సమాధానం రాని పక్షంలో కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల పార్టీలోని ప్రతి ఒక్కరు పార్టీ ప్రతిష్టను ముందుకు తీసుకువెళ్లే విధంగా వ్యవహరించాలని కోరారు.

## బాధితులకు అండగా నిలవండి



ఎన్టీఆర్ జిల్లా : ఎన్టీఆర్ జిల్లా, బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై సీఎంఓ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుండి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుండి కూడా సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలడంతో దాదావు 15 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని బీహార్, ఉత్తర్రపదేశ్, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట, విజయవాడ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాయిలర్ పేలిన ఘటనలో క్షతగాత్రులను అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహంతో కంపెనీ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయంపై దాడి ఘటనలో గ్రామస్థులు అద్దాలను ధ్వంసం చేశారు. ఘటనా స్థలంలో విచారణ చేపట్టి పోలీసు వివరాలు నమోదు చేశారు.

# తెలంగాణతో కలిసి డ్రగ్స్‌పై యుద్ధం



● ఏపీలో స్కూల్ విద్యార్థుల బ్యాగుల్లో గంజాయి ● ఏపీ నుంచి తెలంగాణకు డ్రగ్స్ వస్తున్నట్టు ఆరోపణలున్నాయి ● ఇది రెండు రాష్ట్రాలను పట్టి పీడిస్తోన్న సమస్యగా పరిగణిస్తున్నాం ● ఇప్పటికే డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటు ● మంత్రి అనగాని సత్యప్రసాద్

హైదరాబాద్: రాష్ట్ర విభజనతో తలెత్తిన సమస్యలతో పాటు రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారం కోసం భేటీలో చర్చించినట్లు సీఎంల భేటీ అనంతరం మంత్రులు తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా చూడాలని చర్యలు తీసుకుంటున్నారని, ఏపీలో ప్రస్తుతం డ్రగ్స్ మహమ్మారి ప్రజల్ని పట్టి పీడిస్తోందని ఏపీ మంత్రులు పేర్కొన్నారు. సీఎంల భేటీ అనంతరం ఉమ్మడి ప్రెస్ మీట్‌లో ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు అనే పోరాటంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందన్నారు. మరోవైపు ఏపీ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

రెండు రాష్ట్రాలను పట్టి పీడిస్తోన్న సమస్య డ్రగ్స్. ఏపీలో డ్రగ్స్, గంజాయి తమ రాష్ట్రానికి సరఫరా అవుతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ఏపీలో ఇదివరకే ఆరుగురు మంత్రులతో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు సబ్ కమిటీ ఏర్పాటు చేశాం. 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల స్కూల్ బ్యాగుల్లో సైతం గంజాయి దొరుకుతోంది. తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్ కల్చర్ ను రూపుమాపుదాం. డ్రగ్స్ ను పూర్తిగా అరికట్టి ఏపీ, తెలంగాణ యువతను ఈ డ్రగ్స్ నుంచి విముక్తి చేయాలనుకుంటున్నాం. జాయింట్ ఆపరేషన్ గా రెండు తెలుగు రాష్ట్రాలు ఆ సమస్యపై ఉమ్మడిగా ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. రెండు వారాల్లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సూచన మేరకు ఉన్నతాధికారులు డ్రగ్స్ అరికట్టడంపై తీసుకోవాల్సిన చర్యలపై విధివిధానాలు రూపొందించడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎంల భేటీలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

విభజన సమస్యలపై పరిష్కారం కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కొన్ని రోజుల కిందట లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ భేటీ కోసం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జులై 6న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ వేదికగా భేటీకి నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో చంద్రబాబుతో పాటు ఏపీ మంత్రులు అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ సీఎస్ తెలంగాణకు వచ్చారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఏపీ, తెలంగాణ సీఎంలు భేటీ అయి గత పదేళ్లలో పరిష్కారం కాని సమస్యలపై చర్చించారు. విద్యుత్ బకాయిలు, ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏపికి ప్రభుత్వ భవనాలు ఆస్తులు, విభజన చట్టంలో షెడ్యూల్ 9,10 లలో పేర్కొన్న పలు అంశాలపై చర్చ జరిగింది.

విభజన సమస్యల పరిష్కారం కోసం మొదట ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించనున్నారు. అయినా పరిష్కారం కాని అంశాలపై రెండు రాష్ట్రాల మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి పరిష్కరించనున్నారు. అయినా పరిష్కారం దొరకని అంశాలపై రెండు రాష్ట్రాల సీఎంలు మరోసారి ప్రత్యేకంగా సమావేశమై ఏం చేయాలన్నది డిసైడ్ చేస్తారని సీఎంల భేటీ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.

## ఎన్టీఆర్ జిల్లాలో భారీ పేలుడు

అమరావతి : ఎన్టీఆర్ జిల్లా బోదవాడలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో బాయిలర్ పేలి 16 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని విజయవాడలోని పలు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులను యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. వీరిలో ఇద్దరు మృతిచెందినట్లు తెలుస్తోంది. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ సృజన పరామర్శించారు. మరో ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం.

# ఏపీ తీరం వద్ద ఆవర్తనం : తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

అమరావతి : జూలై 7న హైదరాబాద్ వాతావరణ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆవర్తనం ఒకటి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద పశ్చిమ – మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 5.8 నుండి 7.6 కి. మీ. మధ్యలో కేంద్రీకృతమై ఉందని.. వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. తెలంగాణపై నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల, ఎల్లుండి చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో స్థిరమైన ఈదురుగాలులు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే అవకాశం ఉంది ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం వుంది. ఈరోజు, రేవు, ఎల్లుండి రాష్ట్రంలో ఉరుములు, మెరువులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే వర్షాలు అవకాశం వుంది. నేడు ఉరుములు, మెరువులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో కూడిన వర్షాలు ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేదా రాత్ర సమయంలో తేలికపాటి వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 33 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు నైరుతి దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 6 – 10 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 33.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23.8 డిగ్రీలుగా నమోదైంది. 81 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. నిన్న తూర్పు మధ్య బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇప్పుడు పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంలో సముద్రమట్టానికి సగటున 5.8 కిలో మీటర్లు, 7.6 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించిందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అమరావతి వాతావరణ విభాగం అధికారులు జూలై 6న విడుదల చేసిన ఓ ప్రకటనలోని వివరాల ప్రకారం.. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం, లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరువులు బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలోనూ ఓ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు కొన్ని చోట్ల 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో కూడా వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాయలసీమలోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన మెరువులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

● చంద్రబాబుకు అంగన్వాడీల డిమాండ్
● గత ప్రభుత్వంపై మాది వీరోచిత పోరాటం
● అధికారంలోకి వచ్చి నెలరోజులైనా పట్టించుకోరేం
● ఇప్పటికీ కొనసాగుతున్న కక్ష్యసాధింపులు
● అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడానికి చంద్రబాబు చొరవ తీసుకోవాలి
● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బవరమ్మ




ఆంధ్రప్రదేశ్‌లోని అంగన్వాడీలు మరో సారి గళమెత్తడానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం మారినా తమ సమస్యలు, పరిస్థితులు మారలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, దాంతో పాటు తమ జీతాలను కూడా పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనికోసమే జూలై 10న తాము రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపట్టనున్నామని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పాడిన టీడీపీ కూటమి ప్రభుత్వం కలిసి తమ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. తిరుపతిలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధర్యంలో సమావేశం జరిగింది. అందులో సుబ్బరావమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాకు అన్యాయం జరిగింది. ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేరలేదు. అందుకే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 42 రోజుల పాటు వీరోచితంగా పోరాటం చేశాం. ఆ సందర్భంగానే ప్రభుత్వంతో కొన్ని ఒప్పందాలు చేసుకున్నాం. ఆనాడు మేము చేసిన పోరాటానికి ప్రస్తుత ముఖ్యమంత్రి సహా టీడీపీ నేతలు కూడా మా శిబిరాల దగ్గరకు వచ్చి మద్దతు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని, అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీ కూడా ఇచ్చారు అని గుర్తు చేశారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి నెల రోజులు ముగిశాయి. అయినా అంగన్వాడీల సమస్యలపై కనీసం ఆరా కూడా తీయలేదు. ఈ నేపథ్యంలోనే మా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం. ఇప్పటికే మా సమస్యల పరిష్కారానికి సంబంధిత మంత్రికి వినతి పత్రం కూడా సమర్పించాం. ఇప్పటికే మా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని వెల్లడించారామే. సమస్యల పరిష్కారం కోరడంతో ఎఫ్ఆర్ఎస్ యాప్ పేరుతో వేధించొద్దు. అది ఏమాత్రం సమంజసం కాదు. ఇప్పటికే యాప్‌ల భారంతో అల్లాడిపోతున్నాం. అలాంటి అంగన్వాడీలను యాప్‌ల భారం నుంచి మినహాయింపు అందించండి. ఇప్పుడు కొత్తగా మరోసారి ఎఫ్ఆర్ఎస్ యాప్ పేరుతో ఫేస్ రికగ్నియషన్ యాప్‌ను ప్రవేశపెట్టడం ఏమాత్రం సరైనది కాదు. దీనిని తక్షణమే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గతేడాది ఐసీడీఎస్ కోసమని నిధుల నుంచి రూ. 300 కోట్లు కోత వేసింది. ఆ ధోరణి ఈ ఏడాది కూడా కొనసాగితే ఐసీడీఎస్ బలహీనపడటం ఖాయం. ఐసీడీఎస్ బలోపేతం కోసం కేంద్రం రూ. 50 కోట్ల నిధులను కేటాయించాలి అని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఈనెల 23న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తున్నట్లు ప్రకటించాలని, వారికి తగినంత నిధులు కేటాయించాలని కోరారు. తమ పాలనలో కక్ష్య సాధింపు చర్యలు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కానీ ఆ మరుసటి రోజు నుంచే అనేక ప్రాంతాల్లో స్కీం వర్కర్లను ముఖ్యంగా అంగన్వాడీలు, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లకు స్థానిక నేతలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పార్టీ పేర్లు పెట్టి తొలగింపులకు పాల్పడుతన్నారు.

# తెరపైకి ప్రత్యేక హోదా



● ఉద్యమానికి సిద్దమౌతున్న వామ పక్షాలు ● అధికార పార్టీపై వత్తిడి తీసుకు వస్తున్న రాష్ట కాంగ్రెస్ ● మిన్నకుండిపోతున్న టీడీపీ, జనసేన పార్టీలు ● ఆశతో ఎదరు చూస్తున్న రాష్ట్ర ప్రజలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మరోసారి ప్రత్యేక హోదా అంశం తెర మీదకు వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో ప్రత్యేక హోదా సాధనకు ఎటువంటి ప్రయత్నాలు జరగలేదు. ప్రధాన నరేంద్ర మోదికి అప్పటి పార్లమెంట్ లో అత్యధిక మెజార్టీ ఉండటంతో వైసీపీ ప్రభుత్వం ఆ ప్రస్తావన తీసుకు వచ్చే ధైర్యం చేయలేదు. హోదా సాధనకు కేంద్రంపై వత్తిడి తీసుకువస్తే, తనపై ఉన్న కేసులను ప్రధాని మోది తిరగతోడే ప్రమాదం ఉందని భావించి జగన్ ఆ ప్రస్తావనే తీసుకురాలేదు. ఢిల్లీ వెళ్ళినా, రాష్ట్రానికి రావాల్సిన బిల్లులు, ఇతర సమస్యలను గురించే జగన్ కేంద్రం వద్ద ప్రస్తావించారు. ఈ కారణంగా దాదావు ఐదు సంవత్సరాలు ప్రత్యేక హెదా మరుగున పడిపోయింది.అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యధిక మెజార్టీలో అధికారంలోకి రావడం, దేశంలో బీజేపీకి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన పార్లమెంట్ స్ధానాలు లభించలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు మోది రాష్థ్రంలోని టీడీపీ, జనసేన ఎంపీలపైన బీహార్లోని నితీశ్ ఎంపీలపైన ఆధారపడక తప్పలేదు. వారి మద్దతులోనే ప్రధానిగా మోది బాధ్యతలు స్వీకరించారు. అయితే ప్రధాని బాధ్యతలు స్వీకరించి నెల రోజులు దాటక మునుపే భాగస్వామిగా ఉన్న బీహార్ సీఎం నితీశ్ తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదా ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్టీ తీర్మానం చేసారు. దీనితో రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక హోదాపై ఆశలు చిగురించాయి. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్ పెండింగ్ లో ఉంది. ఇప్పుడు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అయిన సమయంలో తిరిగి ప్రత్యేక హోదా డిమాండ్ తో ఉద్యమానికి రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం సిపిఐ తప్పకుండా ఉద్యమం చేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ఆస్తులు తీసుకోమని అప్పట్లో జగన్ తెలంగాణ ప్రభుత్వానికి చెప్పాడు అని గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ స్వాగతిస్తున్నామన్నారు. ఇక, బ్రిటిష్ వాళ్ళు ప్రవేశ పెట్టిన చట్టాలు అమలు చేస్తూ.. మోదీ ఆ చట్టాల పేర్లు మార్చారు అని సీపీఐ నారాయణ తెలిపారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతుతోనే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నడుస్తుందని చెప్పుకొచ్చారు. జగన్ ను ఓడించి నితీశ్..చంద్రబాబు ఇద్దరూ ప్లేట్ ఫిరాయించకుండా మోడీ పట్టుకున్నారని నారాయణ వ్యాఖ్యానించారు. ప్రమాదకరమైన బీజేపీని చంద్రబాబు రెండోసారి రాష్ట్రానికి రప్పించారన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రానికి ప్రత్యేక హోదా, నిధుల కోసం ఒత్తిడి చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు పరిగణలోకి తీసుకొని సీఎం చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని ప్రజలు చంద్రబాబుకు అధికారం అప్పగించారు తప్ప.. బీజేపీ, జనసేన పార్టీల పొత్తు వల్ల కాదు అని తెలిపారు

ఏపీ ప్రజల హక్కు ప్రత్యేక హోదా ఆంధ్ర ప్రజల హక్కు అని, ఇది రాష్ట్ర అభివృద్ధితో ముడిపడిన అంశమని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక సమస్యలను ప్రత్యేక హోదాతో ముడిపెట్టడం ఆక్షేపణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కేంద్రం నుంచి నిధులు సాధించటం దీనితో సంబంధం లేని విషయమని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయటానికి ప్రత్యేక హోదాతో ముడి పెట్టడం సరైనది కాదన్నారు. ఇప్పటి వరకు జనసేన, టీడీపీలు ప్రత్యేక హోదా గురించి ప్రస్తావించకపోయినా, మారిన రాజకీయ పరిణామ క్రమంలో ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేపట్టాలని వామ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉద్యమానికి సిద్దమని స్పష్టం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ప్రత్యేక హోదా సాదనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రయత్నించాలని, కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతానికి టీడీపీ, జనసేన పార్టీలు మిన్నకుండిపోయినా, ఇతర పార్టీల వత్తిడి మేరకు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేయక తప్పదు.



## మీరైనా మా గురించి చెప్పండి ప్లీజ్ : చంద్రబాబుకు నిరుద్యోగుల వినతి

హైదరాబాద్... తెలంగాణలో నిరుద్యోగులు.. తమ సమస్యలు పరిష్కారించాలంటూ తమ నిరసనలను ముమ్మరం చేశారు. మొన్న చేపట్టిన టీజీఎస్పీఎస్సీ ముట్టడి కార్యక్రమం.. అరెస్టులతో ఉద్రిక్తంగా మారగా.. ఈరోజు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పర్యటిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబుకు తమ వినతి పత్రాన్ని అందించారు తెలంగాణ నిరుద్యోగులు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ సమావేశానికి వెళ్లిన చంద్రబాబుకు.. నిరుద్యోగులు వినతిపత్రం అందించటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం (జులై 5న) రాత్రి హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు.. శనివారం (జులై 06న) రోజున ప్రజాభవన్‌లో ఇరు రాష్ట్రాల సీఎంలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల మధ్య పరిష్కారమవ్వని విభజన సమస్యలతో పాటు పలు కీలక అంశాలపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించారు. అయితే.. ఈరోజు (జులై 07న) కూడా హైదరాబాద్‌లోనే ఉన్న చంద్రబాబు.. ఎన్టీఆర్ భవన్‌లో టీటీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామంటూ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ క్రమంలోనే.. ఎన్టీఆర్ భవన్ వద్ద ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రస్తుతం.. తెలంగాణలో నిరుద్యోగుల ఆందోళనలు నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు.. తెలంగాణ గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులు ఎన్టీఆర్ భవన్ వెళ్లారు.

# సహకారం ఇక వాణిజ్యం

**● ప్రతీ జిల్లాలో ఆప్కాబ్ శాఖలు ● దశల వారీగా సొసైటీల కంప్యూటరీకరణ**
**● ఆన్‌లైన్ సేవల ప్రారంభానికి చర్యలు ● సిబ్బంది కోసం అమరావతిలో శిక్షణా కేంద్రం**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల్లోంచి వచ్చిన నాయకునికి సమస్యలపై పూర్తి అవగాహన ఉంటుంది. వ్యవస్థల్లో చొచ్చుకుపోయిన అవసవ్య విధానాలను లోతుగా అధ్యయనం చేయగలరు. ఆ దిశగానే వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు పని చేస్తున్నారు. ముందుగా సహకార శాఖను ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండే వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో (పీఏసీఎస్) అవినీతి పెచ్చరిల్లి పోయింది. దీనికి తోడు ఇవి రైతుకు సకాలంలో రుణాలు, ఎరువులు, పురుగు మందులను అందించలేక పోతున్నాయి. మరోదారి లేక రైతులు గ్రామాల్లోని వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలు తీర్చలేక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లోనే కూరుకుపోతున్నారు. వీటిన్నింటిపైన అవగాహన కలిగిన మంత్రి అచ్చన్న బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ శాఖలో వినూత్న మార్పులు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో రెండు వేలకు పైగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, సహకార బ్యాంకులు సాలీనా రూ.15 వేల కోట్లకు పైగా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నాయి. వీటిని ప్రతీ ఏడాది రైతులు తీసుకుంటున్నా, వారి ఆర్థిక పరిస్థితిల్లో మార్పు రావకపోవడానికి సహకారశాఖ సిబ్బంది, అధికారుల అవినీతి కూడా ఒక కారణం. బినామీ రుణాలు, ప్రాజెక్టులు లేకుండానే రైతులకు రుణాలను ఎక్కువగా ఇస్తున్నారు. ఆ రుణ మొత్తాలను సవ్యంగా వినియోగించుకోలేక రైతులు వాయిదాలు చెల్లించలేని పరిస్థితికి అనతికాలంలోనే వస్తున్నారు. ఈ విధానాల ద్వారా రైతులు నష్టపోవడం తోపాటు ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలు నష్టాల్లో కూరుకు పోతున్నాయి. చాలా సంఘాలు పుస్తకాల్లోనే లాభాలను చూపిస్తున్నాయో కాని వాస్తవంగా లాభాలను పొందలేకపోతున్నాయి. అందుకు వెయ్యి సంఘాల్లో కేవలం 300 లోపు సంఘాలే లాభాలను పొందుతున్నాయి. వీటిన్నంటిపైనే మంత్రి అచ్చన్నకు అవగాహన లేకపోలేదు. అందుకు మొదటిసారి అధికారులతో సమీక్ష నిర్వహించిన సమయంలోనే అనేక నూతన విధానాల ద్వారా సంఘాలను ఆర్థికంగా పటిష్టం చేయాలని, రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు.

**ప్రతీ జిల్లాలోనూ ఆప్కాబ్ శాఖల ఏర్పాటు :** ప్రతీ జిల్లాలో ఆప్కాబ్ శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద రైతులకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పా టుకు రుణ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మంత్రి ఉన్నారు. రైతులు పండించిన ధాన్యం అమ్మితే పెద్దగా లాభాలను పొందలేరు. అందులో కొన్ని బస్తాలకు విలువ ఆధారిత సేవలను జోడిస్తే ఆర్థికంగా లబ్దిపొందుతారు. అంటే ధాన్యాన్ని బియ్యంగా ఆడించి సమీప మండల కేంద్రాలు, పట్టణాల్లో అమ్మాలి. ఇది చేయాలంటే రైతులకు చిన్నపాటి రైస్ మిల్లుల ఏర్పాటుకు ఆప్కాబ్ ద్వారా రుణ సౌకర్యం కల్పించాలి. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి అమలు కోసమే ఆప్కాబ్ కేంద్రాలను ప్రతీ జిల్లాల్లో ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**పెట్రోల్ బంకులు :** రాష్ట్రంలోని అనేక సొసైటీలు మండల కేంద్రాల్లో ఉన్నాయి. ఆర్థికంగా పటిష్టంగా ఉన్నాయి. ఇటువంటి సొసైటీలు ఆదాయ వనరులు పెంచు కోడానికి పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలని ఆదేశించారు. ఆయిల్ కంపెనీల నిబంధనలకు అనుగుణంగా సొసైటీలకు స్థలం ఉంటే లైసెన్సులు, అనుమతులు తీసుకురావడం కష్టం కాదని, ఆ దిశగా సొసైటీ అధ్యక్షులను సమాయత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

**అగ్రి ఇన్ ఫ్రా ఫండ్ వినియోగం :** సొసైటీలను ఆర్థికంగా పటిష్టం చేయడానికి, పెద్ద ప్రాజెక్టులు, ఇతర అవసరాల వినియోగానికి అందుబాటులో ఉన్న అగ్రి ఇన్ ఫ్రా ఫండ్ ను వాడాలని ఆదేశించారు.

**కంప్యూటరీకరణ :** నేటి పోటీ ప్రపంచంలో సహకార సంఘాలు కూడా వాణిజ్య బ్యాంకులకు ధీటుగా రైతులకు సేవలు అందించాలి. అప్పుడే ఖాతాదారులు సేవలు అధికంగా అందించే బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభిస్తారు. అయితే వాణిజ్య బ్యాంకులకు ధీటుగా లేకపోవడంతో పెద్ద రైతులకు ఊళ్లోని సొసైటీలో ఖాతా ఉన్నా, అక్కడికి సమీపంలోని వాణిజ్య బ్యాంకుల్లో మరో ఖాతా ఉంటుంది. నగదు బదిలీ, ఎస్ ఎం ఎస్ సౌకర్యం, ఏటీఎం, డెబిట్, క్రెడిట్ కార్డులను ఇవి ఖాతాదారులకు పెద్దగా ఇవ్వలేకపోతున్నాయి. దీంతో సొసైటీల్లోని ఖాతాదారుల సంఖ్య పెరగడం లేదు. డిపాజిట్లు కూడా నామమాత్రంగానే ఉంటున్నాయి. వీటిని పరిగణలోకి తీసుకుని సహకార సంఘాలన్నింటినీ కంప్యూటరించాలని ఆదేశాలు జారీ చేశారు. వీటి ఏర్పాటు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించవచ్చు. ఆన్ లైన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల లిప్తకాలంలోనే నిధులను తమకు కావాల్సిన వ్యక్తులు, సంస్థలకు ఖాతాదారులు బదిలీ చేసే అవకాశం ఉంటుంది.

**శిక్షణా కేంద్రం :** సహకార శాఖ రాజకీయ చట్రంలో కొనసాగుతుండటంతో సిఫారసులతో సిబ్బంది నియామకాలు జరిగిపోతున్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థపై పూర్తిగా అవగాన్న ఉన్న అధికారులు, సిబ్బంది తక్కువ సంఖ్యలోనే ఉన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని మంత్రి అమరావతిలో ఉద్యోగులకు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాన, శిక్షణ ఇచ్చేందుకు ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేశించారు.

**అపసవ్య విధానాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు మంత్రి :** సహకార వ్యవస్థ పురాతనమైంది. రైతులకు ఎంతో ఉపయోగకరమైన వ్యవస్థ. ఈ వ్యవస్థ పునాదుల మీదనే రైతులు, శ్రామికుల జీవితాలు ఆధారపడి ఉన్నాయి. అయితే అనేక అపసవ్య విధానాలు ఇందులో చొచ్చుకుపోయాయి. ముందు వాటిని నియంత్రిస్తా. రైతుల బాధలు, కష్టనష్టాలు నాకు తెలియనివి కావు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా సహకార శాఖను తీర్చిదిద్దుతాను. ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటూ వారి సహకారంతో ముందుకు వెళతాను.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి అర్జీదారుని సమస్య స్వయంగా తెలుసుకుని పరిష్కరించడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ జల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం స్థానిక జవ్వారు పేటలో నియోజకవర్గ కార్యా లయం వద్ద మంత్రి కొల్లు రవీంద్ర ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీదారుని సమస్య మంత్రి సావధానంగా ఆలకించి వారి సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని, తమ ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి, ప్రతి శని ఆదివారాల్లో ఒకరోజు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతున్నదన్నారు. జూలై 1 ఎన్టీఆర్ భరోసా కింద రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టిందన్నారు. వినియోగదారులే సీనరేజీ, లోడింగ్ చార్జీలు కట్టి తెచ్చుకోవచ్చని, రాష్ట్రంలో నిర్మాణ రంగ అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, ఇది కాక నదుల్లో పూడికలు తీయడం ద్వారా కోటి లక్షల టన్నుల ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలని లక్ష్యం అన్నారు. తొలుత మంత్రి గారి కార్యాలయం వద్ద వారి సిబ్బంది ప్రతిఅర్జీదారుని పేరు నమోదు చేసుకుని టోకెన్ జారీ చేశారు. టోకెన్ వరుస క్రమంలో మంత్రి అర్జీదారుల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అర్జీదారులు తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలను మంత్రికి అందజేశారు.

## హత్యలు చేయడం వల్లే పులివెందులలో రాజకీయ మనుగడ



కడప జిల్లా: హత్యలు చేయడం వల్లే ఈ రోజు పులివెందుల రాజకీయాల్లో వైఎస్ కుటుంబం మనగడ కొనసాగుతోందని తెలుగు దేశం పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఆరోపించారు. వాళ్ల రాజకీయ పునాదే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి పుట్టిందని విమర్శించారు. పులి వెందులలో బీటెక్ రవి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంపల్లిలో యువకుడిపై జరిగిన దాడి ఘర్షణ గురించి మాజీ సీఎం వైఎస్ జగన్, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడిన మాటలు చాలా హాస్యాస్పదగా ఉన్నాయని అన్నారు. నేరచరిత్రే తెలియదన్నట్టుగా వారు మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఏజెంట్లుగా టీడీపీ వాళ్లను కూర్చోవద్దని బెదిరించలేదా అని ప్రశ్నించారు. అయినా తమ ఏజెంట్లు ఆ రోజు కూర్చున్నారని వారిని చొక్కాలు చించి కొట్టారని మండిపడ్డారు. తన్నులు తిన్న యువకుడే తమ ఏజెంట్లను కొట్టారని.. ఆ యాక్షన్ కు ప్రతి రియాక్షన్ తప్ప మరొకటి కాదని చెప్పారు. అసలు ఇలాంటి సాంప్రదాయం పులివెందులలోనే లేదని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నగరిగుట్టకు చెందిన ఇద్దరు యువకులను చంపి బ్రిడ్జి కింద దాచి పెట్టలేదా అని ప్రశ్నించారు. హత్యలు చేశాకా జగన్, వైసీపీ నేతలను పులివెందులలో ఉండొద్దనడం వల్ల అప్పటికప్పుడు బెంగళూరు పారిపోయారని ఎద్దేవా చేశారు. మొన్న వేంపల్లి దగ్గర దాడి మాత్రమే జరిగిందని.. ఐలావురం దగ్గర హత్యలు జరిగాయని చెప్పారు. వేముల ఘటనలో గన్‌మెన్ తుపాకీతో సతీష్ రెడ్డి కాల్పులు జరిపి ప్రాణరక్షణ కోసం గన్‌మెన్ కాల్పు లు జరిపాడని వైసీపీ నేత సతీష్ రెడ్డి అబద్ధాలు ఆడారన్నారు. ఇదే కేసు ఇప్పటికి నడుస్తోందని గుర్తుచేశారు. అహింస మార్గమే తమకు తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు. దాడి జరిగిందని ఆ పిల్లోడిని పెట్టుకొని మాట్లాడితే రాజకీయ లబ్ధి వస్తుందని ఆలోచించడం తెలివి తక్కువతనమని బీటెక్ రవి పేర్కొన్నారు.

# వాట్సప్ సమాచారంతో సమస్య పరిష్కారం

**● దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జీఓ విడుదల ● 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన యువనేత ● లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృథ్వీ సత్యదేవ్**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చేసి చదువు విలువ తెలిసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ దివ్యాంగ విద్యార్థులు తమ దృష్టికి తెచ్చిన ఓ సమస్యపై మెరుపువేగంతో స్పందించి 25 మంది భావిభారత పౌరుల బంగారు భవిష్యత్తును కాపాడారు. మంత్రి చూపిన చొరవ కారణంగా ఆ విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న ఐఐటి, ఎన్ఐటి వంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందగలిగారు. విజయవాడకు చెందిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృథ్వీ సత్యదేవ్ ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్ పరీక్షలో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంకు ప్రకారం సత్యదేవ్ కు చెన్నయ్ ఐఐటిలో సీటు రావాల్సి ఉంది. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే మార్కుల మెమో విషయంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ అధికారులు ఎప్పటినుంచో చేస్తున్న ఓ పొరపాటు దివ్యాంగ విద్యార్థులను ఇబ్బందుల్లో నెట్టింది. జెఇఇ అడ్వాన్స్ డ్ పరీక్షలో ర్యాంకు సాధించిన దివ్యాంగుడైన ఓ అభ్యర్థి తనకు ఇంటర్మీడియట్ బోర్డు సర్టిఫికేట్ అప్ లోడ్ విషయంలో ఎదురైన సమస్యను వాట్సప్ ద్వారా మంత్రి లోకేష్ కు తెలియజేశారు. వెంటనే స్పందించిన లోకేష్ సంబంధిత విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరించారు. విజయవాడకు చెందిన సత్యదేవ్ కు తాను సాధించిన ర్యాంకు ప్రకారం జోసా కౌన్సిలింగ్ రౌండ్ -1లో ఐఐటి మద్రాసులో సత్యదేవ్ కు సీటు కేటాయించారు. అయితే డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ఇంటర్మీడియట్ మెమో సర్టిఫికెట్‌ని అప్‌లోడ్ చేయమని అడిగారు. ఎపి ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం దివ్యాంగులకు లాంగ్వేజ్ సబ్జెక్ట్ లు రెండింటిలో ఒకదానికి మినహాయింపు ఉంది. దీని ప్రకారం సత్యదేవ్ సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష రాయలేదు. ఇంటర్ పరీక్షలలో గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించాడు. మినహాయింపు పొందిన లాంగ్వేజ్ సబ్జెక్ట్ తో కలిపి మార్కుల మెమోలో 5 సబ్జెక్ట్ మార్కులు ఉంటాయి. మినహాయింపు పొందిన సబ్జెక్టుకు సంబంధించి సర్టిఫికేట్‌లో ఇంటర్మీడియట్ బోర్డు వారు ఎప్పటినుంచో " () అని మాత్రమే పేర్కొంటూ జారీచేస్తున్నారు. కానీ ఐఐటీ మద్రాస్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ విభాగంవారు సత్యదేవ్ మెమోలో కేవలం 4 సబ్జెక్టులు మాత్రమే ఉన్నాయని, మ్యాథ్స్ ఎ, మ్యాథ్స్ బిలను ఒకే సబ్జెక్ట్‌గా పరిగణిస్తున్నామని, అందువల్ల మీ ఇంటర్మీడియట్ పత్రాన్ని అంగీకరించబోమని సమాచారమిచ్చారు. దీనిపై సత్యదేవ్ ఐఐటి మద్రాసు వారిని సంప్రదించగా, సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్టుకు సంబంధించిన సర్టిఫికెట్‌లో 'ఇ' స్థానంలో నిర్దిష్ట సంఖ్యా విలువను కలిగి ఉంటేనే కళాశాలలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. తన కెరీర్ మొత్తం ఈ ఫలితంపై ఆధారపడి ఉంది. నా జీవితాంతం నేను మీకు రుణపడి ఉంటాను. ఈ పరిస్థితి నుండి బయటపడేయడానికి దయచేసి నాకు సహాయం చేయాలని 22-6-2024న మంత్రి లోకేష్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ చేశారు. వెంటనే స్పందించిన లోకేష్ ఐఐటిలో ర్యాంకు సాధించిన దివ్యాంగ విద్యార్థి పృథ్వీ సత్యదేవ్, అతని తండ్రి జయరామ్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మినహాయింపు పొందిన సెకండ్ లాంగ్వేజ్ లో ()కి బదులుగా మార్కులతో ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ ఇవ్వాలని బోర్డు అధికారులకు ఆదేశించారు. వెనువెంటనే ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు స్పందించి ని కనిష్టంగా 35మార్కులుగా పేర్కొంటూ.... తదనుగుణంగా మార్కులతో కూడిన మెమో జారీచేశారు. తీరా మార్కులతో సర్టిఫికెట్ తీసుకెళ్లిన విద్యార్థికి తాము దీనిని అంగీకరించబోమని, ఎపి ప్రభుత్వం నుంచి జిఓ కావాలని మెలికపెట్టారు. ఇదే విషయాన్ని పృథ్వీ సత్యదేవ్ మళ్లీ మంత్రి లోకేష్ పేషీకి ఫోన్ ద్వారా తెలియజేశారు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి విద్యార్థుల భవిష్యత్ దెబ్బతినకూడదని, వెంటనే జిఓ విడుదల చేయాల్సిందిగా ఆదేశించారు. అవసరమైతే చెన్నయ్ ఐఐటి అధికారులతో మాట్లాడాలని సూచించారు. వెంటనే ఆగమేఘాలపై జిఓ విడుదల చేశారు. దీంతో పృథ్వీ సత్యదేవ్ కు ఐఐటి మద్రాసులో సీటు లభించింది.

**మంత్రి లోకేష్ చొరవతో విడుదల చేసిన జిఓ కారణంగా జాతీయస్థాయిలో సీట్లు సాధించిన విద్యార్థుల వివరాలు**

1. ఎం.పృథ్వీ సత్యదేవ్, విజయవాడ ఐఐటి, మద్రాస్.
2. ఎన్. స్నేహిత, నెల్లూరు ఐఐటి, కాన్పూర్.
3. ఎ.తేజిత చౌదరి, తిరుపతి ఐఐఐటి, గౌహతి.
4. పి.స్మిత, నెల్లూరు ఎన్ఐటి, నాగపూర్.
5. సి.రఘునాథరెడ్డి, విజయవాడ ఐఐటి, క్యాలికట్.
6. ఎం.మోహన్ నాగమణికంఠ, రాజమండ్ర ఎన్ఐటి, జలంధర్.
7. బి.విజయరాజు, పామర్రు ఐఐటి, తిరుపతి.
8. కె.ప్రశాంత్, కర్నూలు ఎన్ఐటి, సిల్చార్.
10. జి.కృష్ణసాయి సంతోష్, విజయవాడ ఎన్ఐటి, సూరత్కల్.
11. జి.వంశీకృష్ణ, రాజమండ్ర ఎన్ఐటి, వరంగల్.
12. వి.వేదచరణ్ రెడ్డి, కర్నూలు ఐఐటి, మద్రాసు.
13. నాయుడు రక్షిత్, నెల్లూరు ఎన్ఐటి, నాగాల్యాండ్.
14. ఇ.మహీధర్ రెడ్డి, పెనమలూరు ఐఐటి, ఇండోర్.
15. డి.మోక్షశ్రీ, అనంతపురం ఎన్ఐటి, నాగాల్యాండ్.
16. పి.దినేష్, రాజమండ్ర ఎన్ఐటి, కురుక్షేత్ర.
17. జె.మనోజ్ కుమార్, బి.కోట ఐఐటి, గోవా.
18. సిహెచ్ శివరామ్, నందిగామ ఐఐటి, అగర్తల
19. బి.అబిజిత్, విజయవాడ ఎన్ఐటి, అరుణాచల్ ప్రదేశ్.
20. జి.రాణి, కాకినాడ ఐఐటి, ఖరగ్ పూర్.
21. కె.గోకుల్ సాయి, గుంటూరు ఎన్ఐటి, తాడేపల్లిగూడెం.
22. ఎం.అభిలాష్, విజయవాడ ఐఐటి, తిరుపతి.
23. ఎం.అర్జున్ కుమార్, గుంటూరు సెకండ్ రౌండ్ కు దరఖాస్తు.
24. ఆర్ఎస్ భరద్వాజ నాయుడు, తాళ్లవలస ఎన్ఐటి, సిల్చార్.
25. జి.శ్మిత, ఎనికేపాడు ఐఐటి, తిరుపతి.



## చంద్రబాబు సారథ్యంలో నంబర్‌వన్‌గా ఏపీ ఖాయం

హైదరాబాద్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్‌వన్‌గా దూసుకెళ్లనుందని తెలుగుదేశం పార్టీ జాతీయ మీడియా కమిటీ మాజీ చైర్మన్ ఎల్.వి.ఎస్.ఆర్. కె. ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు నాలుగోసారి పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముఖ్యమంత్రిని ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన-భాజపా కూటమి అఖండ విజయం వెనక తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడి గారి సతీమణి నారా భువనేశ్వరి కృషి ఎంతో ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ మీడియా కమిటీ మాజీ చైర్మన్ ఎల్.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ పేర్కొన్నారు. కూటమి విజయం సందర్భంగా నారా భువనేశ్వరితో ప్రసాద్ సమావేశమై పార్టీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనేశ్వరి సారథ్యంలో చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపించిందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సారథ్య బాధ్యతలు నిర్వహిస్తూ.. వేలాది కుటుంబాల్లో ఆమె వెలుగులు నింపుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల గుండెల్లో చిరస్థాయిగా దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోయారని పలువురు నాయకులు పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రారత్న భవన్ లో కాంగ్రెస్ పార్టీ విలేకరుల సమావేశం ఆదివారం జరిగింది. .సిడబ్ల్యుసి మెంబెర్ గిడుగు రుద్రరాజు తో పాటు కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పార్టీ రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా వైఎస్ 75వ జయంతి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నామని, రెండు సార్లు ముఖ్యమంత్రి, ఒకసారి ప్రతిపక్ష నేతగా వైఎస్ పని చేశారని, ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్ర వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని చెప్పారు. వివిధ పథకాలు పెట్టి రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపారని, కాంగ్రెస్ పార్టీ కి, రాహుల్ గాంధీ కి లాయల్ గా పని చేశారని కొనియాడారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు మంగళగిరి లోని సీకే కన్వెన్షన్ లో సభ జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. మాణిక్యం ఠాగూర్ ముఖ్య అతిథిగా సభ జరుగుతుందని, పిసిసి అధ్యక్షురాలు సోనియాకు ఆహ్వానం పలుకుతూ లేఖ రాసినట్టు చెప్పారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ మాట్లాడుతూ 58 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టించిన ఘనత రాజశేఖర్ రెడ్డికి చెందుతుందని, రాయలసీమలో కక్షలు కార్పణ్యాలు లేకుండా చేశారని చెప్పారు. మైనారిటీలకు 5శాతం రిజర్వేషన్ ఇచ్చారని తెలిపారు.

## పవన్, పల్లా భేటీ
## గంటన్నరపాటు సాగిన చర్చలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శనివారం రాత్ర పొద్దు పోయిన తరువాత భేటీ అయ్యారు. పవన్ పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి పల్లా శ్రీనివాసరావు.వెళ్ళారు.దాదావు గంటన్నర పాటు ఇరువురి మధ్యాయ ఆత్మీయ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా పవన్ పల్లా శ్రీనివాసరావుకు పలు సూచనలు చేశారు. జనసేన తెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ద్వారా రాష్ట్రానికి అత్యంత ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలని ఇరు పార్టీ నేతల నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీ శ్రేణుల్లో ఎక్కడ పోరపొచ్చాలు లేకుండా నేతలు వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన అంతమొందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత పెంపొందించుకొని నిలబెట్టుకునేలా క్షేత్రస్థాయిలో వ్యవహరించాల్సిన అంశాలపై ఇరువురు నేతలు.చర్చించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ లక్ష్యం వల్లనే మోడీ ఆశీస్సుల తో ఏర్పాటైన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పల్లా శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. జన సైనికులు క్షేత్రస్థాయిలో చూపించిన రణత్సాహం, తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, భారతీయ జనతా పార్టీ అభిమానుల ఆదరణ సమిష్టిగా రాష్ట్ర ఓటర్ల తీర్పులో ప్రతిబింబించిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన ఇవ్వడం ద్వారా గత పాలనలో జరిగిన అరాచకాన్ని ప్రజలు మరింతగా అవగతం చేసుకునేలా వ్యవహరించాలని చివరగా నిర్ణయం.తీసుకున్నారు.

## పోలవరం ముంపు గ్రామాలన్నీ ఏపీవే



అమరావతి : ఏడు మండలాల విలీన వివాదంపై ఏపీ ప్రత్యేక సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 7 మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నది అవాస్తం అని అన్నారు. చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. పోలవరం ముంపు గ్రామాలన్నీ ఏపీకే చెందుతాయని..రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో ఉందని తెలిపారు. విభజన ఆస్తులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏపీపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఆస్తులను తెలంగాణకు అప్పగించారని తెలిపారు. విభజన హామీల అమలు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేయలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏపీపై దుర్మార్గంగా వ్యవహరించిందని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కారం చేయాల్సింది కేంద్రమేనన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తితో కమిటీ వేయాలంటే ఎందుకు కేంద్రం ఒప్పుకోవడం లేదని ప్రశ్నించారు.ఎన్డీఏ ప్రభుత్వం కక్షపూరితంగా తెలంగాణ ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని అన్నారు. ముంపు గ్రామాలన్నీ ఏపీలో భాగమే అని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకాల విషయంలో పంతాలకు పోవద్దని హితవు పలికారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు.


'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం



సోమవారం 8 జూలై 2024
editpage@suryaa.com

## ఆషాడం బోనాలకు స్వాగతం !



ఆషాడం బోనాలకు
శుభ మంగళ హరతులు
తెలంగాణా మహిళల
స్వాగతం ! సుస్వాగతం !
గోల్కొండ జగదాంబికా
అమ్మవారికి తొలి బోనాలు
సమర్పించిన తెలంగాణ సంస్కృతి
కళ కళ లాడే కళా సంస్కృతి
పవిత్ర సంస్కృతి కి నిదర్శనం
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ కి
భక్తితో బోనాలు
వరంగల్ భద్రకాళి కి బోనాలు
గోల్కొండ జగదాంబికా వందనాలు
గోల్కొండ లో బోనాల పండుగ కు
స్వాగతం సుస్వాగతం
వరంగల్ అమ్మవారికి వందనాలు
బోనాల స్వాగతం
తెలంగాణా సంస్కృతి కి నిలువెత్తు
నిదర్శనం ఆషాడం బోనాలు
జేజేలు అమ్మవారికి జేజేలు
తొమ్మిది వారాలు
రంగ రంగ వైభవంగా జరిగే
ఆషాఢ మాసం బోనాల పండుగ
అమ్మవారికి వందనం ! అభివందనం !

**ఎల్. ప్రపుల్ల చంద్ర**
**6300546700**

## మనసంతా ఎదురు చూపులే



రేపటి కోసం ఎదురు చూస్తారు
ఈరోజు సంగతి మరిచిపోతారు
రాత్రి మారుతుంది ఉదయానికి
ఉదయం ఉరుకులాట రాత్రి దాక
దూరాన ఆకులు రాలుతున్న చెట్టు
గూటిలో రెక్కలు దాల్చుతున్న పక్షి
గొడ్డువలే అలల దెబ్బలు
తింటున్న సముద్రం ఒడ్డు
తలల తలపులలో దర్శించే
తరంగాల లయలు
నీలి ఆకాశ మైదానంలో
మహా మాంత్రికుని గోళాల ఆట
నడి మధ్యలో అందమైన
అంతులేని ఆశల తోట
వికసించే పరిమళాల పూదోట
భూగోళం ఇరుసు అరిగి
ఒక వైపుకు వంగి తిరుగుచున్నది
అది ఋజువర్తన!
మనిషి ఆశల మారి సుఖాలకు మరిగి
ఆవర్తన లేని ప్రవర్తన
ధర్మం తప్పు అన్యం ఎరుగని ఋతువులు
ఋతు ఫలాలు అనుగ్రహిస్తున్నవి
ఏరు ఆగక అలసట లేక
పుట్టింటికి సాగిస్తున్న నడక
సాగిస్తున్నది ఏరువాక
బిడియపడుతున్న బిత్తర చూపులు
తార జాబిలి దాగుడుమూతలు
తాను విశ్రాంతిలోకి
మనసంతా ఎదురుచూపులే !

**పి. బక్కారెడ్డి**
**9705315250**

## ఇది భారత్ ప్రపంచకప్



కోట్ల మంది భారతీయుల ఆశలతో
ఏళ్ళ తరబడి నిరీక్షణతో
కప్ కొట్టాలనే లక్ష్యంతో
మైదానంలో అడుగు పెట్టి
అంచనాలున్నా ఎక్కడో భయం%ొ.
%కానీ సభ్యులందరి సంచలన
ప్రదర్శనతో
ఓటమెరుగని జట్టుగా
వరుస విజయాలతో ఫైనల్ కి
దూసుకొచ్చి
సఫారీలకి ఎదురునిల్చి
బ్యాట్ తో లక్ష్యాన్ని నిర్దేశించి
బంతితో ప్రత్యర్థిని కట్టడి చేసి
రోహిత్ నాయకత్వంలో
విరాట్ పోరాట పటిమతో
బుమ్రా వికెట్ల వేటతో
సూర్య ఒడిసి పట్టిన క్యాచ్ తో
వెరసి భారత్ ఖాతాలో మరో
ప్రపంచకప్
కోట్ల మంది భారతీయులు
ఆనందంలో మునిగి ఉన్న వేళ
దిగ్గజాల నిష్క్రమణతో
బాధని మిగిల్చి
జట్టులోని సభ్యులందరి సమిష్టి కృషితో
భారత్ కి ప్రపంచకప్ అందించిన
టీమ్ ఇండియాకి
ఇవే మా నీరాజనాలు

**కోనేటి నరేష్, 8499847863**

## ఆకుపచ్చని దోసిలితో

బతుకే భారమై వెతుకులాటలో
గొప్ప ఆశయాలను సైతం కప్పేసే
ఉప్పెనల పోరులో తప్పదిది
ఎదురుచూపు కంటే
ముందుచూపు ఆయుధం
ఈ సారి వరలోంచి తీసి
నీ మమత్వపు గుర్తింపు కార్డుతో
ముందువరసలో ఉండి
వీలైతే నాలుగు చేతలు పోయేదాక
దక్కని గౌరవం బహుదూరం
ప్రేమ మన భుజానికి దగ్గరలో
తట్టితే కొన్ని ప్రాణాలు లేస్తాయి
ఇక సమయం ఎంచుతూ పోతే
నడి సంద్రంలో సుడిగుండాల్లో
రోజు రోజుకూ
తిరిగి రాలేని అగాధాల్లో
ఓ మిత్రమా...
ఇది మహమ్మారి కాలం!
ఇకనైనా మనిషివైపో
మానవీయ దారుల్లో
ముసుగులన్నీ తీసి
జీవన రణరంగంలో
ఒక ఆకుపచ్చని దోసిలితో
తయ్యారుగా ఉండు!

**రఘు వగ్గు**
**9603245215**

## చందమామతో పనిలేదు



వెలుతురుతో పనిలేదు
దీపాలు వెలగకపోయినా పర్వాలేదు
నీ కళ్లలో ప్రస్ఫుటంగా కనిపించే
వెలుగు
నా జీవితాన్ని నడిపిస్తోంది
చందమామతో పనిలేదు
వెన్నెల వెలుగులు లేకపోయినా
పర్వాలేదు
మెరుస్తున్న నీమోము ఒక చంద్రబింబం
కశ్మీరు కన్యలతో పోలిన అందచందాలు
మాయాజాలంలో ముంచేసే
వంగభూతలపు కనికట్టులు
నీవు ఒక కవి ఊహలో ఉదయించిన
కావ్యకన్యవు
నీలో అణువణువున ఉట్టిపడే లైలా
లావణ్యం
ఒకే ఒక కోరిక
ఒకే ఒక ఆశ
పగలు రాత్రి నిన్ను ఆరాధించడం
నీవే నా కలలకు ఆధారం
నీవే నా జీవితానికి మహారాణి
ఇక నాకు వెలుతురుతో పనిలేదు....

**అరుణ డేనియల్**
**9000606889**

# కోలాహల పర్వత గర్వాన్ని అణచిన వసురాజు



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**




యావత్ మహీతలాన్ని పరిపాలించి, పేరు ప్రఖ్యాతులు గడించి, దేవేంద్రుడి నుండి వరంగా ఎన్నో గౌరవ చిహ్నాలను పొంది, మిలమిల మెరిసిపోతున్న విమానంలో ఎక్కి తిరుగుతూ వుండే, చేది దేశాధిపతైన వసువు అనే మహారాజు కథే వసుచరిత్ర. దీన్ని సూతుడు శుకశౌనకాది మహామునులకు నైమిశారణ్యంలో తెలియచేశాడు.అధిష్టానపురం అనే మహానగరం రకరకాల శోభలతో అలరారుతూ వుంటుంది. సకల విద్యలకు ఆ నగరం ఆటపట్టు. నగరంలో ఎక్కడ చూసిన ధాన్యపు రాశులే! వేదసమ్మతమైన హితోక్తులు చెప్పే బ్రాహ్మణోత్తములు ఎందరో వున్నారానగరంలో. వారు సకల విద్యలలోను ఆరితేరినవారు. సువర్ణ సంపదలతో నిండి అలరారుతూ వుంటుంది ఆ మహానగరం. ఆ నగరంలోని రాజులు ప్రతిభావైవిధ్యాలతో వెలుగొందుతుంటారు. కుబేరుడిని మించిన ధనవంతులు ఆ నగర వైశ్యులు. రైతులు ధాన్యపు రాశులను భద్రపరుస్తారు.ఆ మహానగరానికి పరాక్రమవంతుడైన వసు నృపాలుడు అధిపతి. వసురాజు ఎనలేని కీర్తి సంపద ఆర్జించాడు. శౌర్యంలో అతడికి సమానులెవరూ లేరు. దానంలో, వితరణలో ఆయనకు ఆయనే సాటి. ప్రజలపట్ల అనుగ్రహం చూపేవాడు. అవసరమైతే పరాక్రమం ప్రదర్శించేవాడు. సర్వసమర్థుడై పరిపాలన చేశాడు. ఒకనాడు హిమవత్పర్వత శాఖైన కోలాహల పర్వతం శుక్తిమతి నదీప్రవాహానికి అడ్డు నిలవగా వసురాజు తన కాలిగోటితో ఆ పర్వతాన్ని పక్కకు నెట్టాడు. దాంతో అతడి కాలిగోరు ఇంద్రుడి వజ్రాయుధంతో సమానమైనదిగా చెప్పుకున్నారు. ఆ పరాక్రమాన్ని తిలకించిన ఇంద్రుడు వసురాజుతో స్నేహం చేయసాగాడు. సామంతరాజులు ఆయనకెప్పుడూ లోబడి వుండేవారు. వసురాజు చేత పరాభవించబడిన పర్వతం కొన్నాళ్లు ఆయన కాళ్ల దగ్గరే పడి వున్నది. ఆ తరువాత దానిమీద దయతలచి వదిలేశాడు. ఆ పర్వతం మీద రాజు అప్పుడప్పుడూ విహారం చేసేవాడు.ఇదిలా వుండగా ఒక సంవత్సరం వసంత ఋతువు ప్రవేశించింది. రాజుగారి ఉద్యానవనంలో చెట్లు చిగురులు వేశాయి. మన్మథదేవుడు చైత్రమాసంలో మీనధ్వజారోహణం చేస్తాడు. మలయమారుతం అనే రథం ఎక్కి ప్రయాణం చేస్తాడు. మారుతం వసంత సమాగమంతో విజృంభిస్తుంది. అది చేసే అల్లరి అంతా-ఇంతా కాదు. వనపాలకులు మారుతం చేస్తున్న అల్లరిని, ఆగడాన్ని వసురాజుకు విన్నవించారు. వారి మాటలు వినగానే ఉద్యానవనం అంతా ఒక్కసారి తిరిగిరావాలని, విహరించాలని రాజుగారికి కోరిక కలిగింది. తనకొరకై సిద్ధం చేసిన అపురూపమైన రథంలో ఉద్యానవన విహారానికి బయల్దేరాడు రాజు.మహారాజు దర్శనానికి అదే సరైన సమయం అని భావించిన సామంతరాజులు అక్కడికి చేరుకున్నారు. రాజుగారి రథం ఉద్యానవనం దగ్గర ఆగింది. ఆయన రథం మీదనుండి కిందికి దిగాడు. వెంటవచ్చిన సామంత రాజులను పొమ్మన్నాడు. తన స్నేహితులతో కలిసి ఉద్యానవనంలోకి ప్రవేశించాడు. వనాగ్రసీమను పరికించి చూశాడు రాజు. అరటి చెట్లను, పాడుతున్న చిలకలను, సాష్టాంగపడుతున్న వన వృక్షాలను, సంపెంగచెట్లను, ఇంకా అనేక రకాల వృక్షాలను చూశాడు రాజు. ఇంతలో వసురాజుకు శుక్తిమతీనదిలో ఒదిగి దాక్కుని వున్న కోలాహల పర్వతం గుర్తుకు వచ్చింది. దాని దగ్గరికి వెళ్లాలని కుతూహలం కలిగింది.వసురాజు తన మంత్రితో సహా కోలాహల పర్వత ప్రాంతాన్ని చేరుకునేసరికి వారికి సురాపాన మత్తతతో మునిగిపోయిన దేవతాస్త్రీల మనోహర సంగీత నాదం వినవచ్చింది. ఆ నాదానికి తన్మయుడైపోయాడు వసురాజు. మరో పక్కనుండి కోకిలల గేయసముదాయం వినవస్తోంది. ఇంకో పక్క నుండి నెమళ్ళ గుంపుల నాట్యధ్వని వినవస్తోంది. అలా...అలా...అనేక గాన సంపుటలు ఒకే సమయంలో వినపడసాగాయి. పర్వత విశేషాలను తనివితీరా చూడ సాగాడు వసురాజు. తన మంత్రితో కూడి వసురాజు ఒక చంద్రశిలమీద కూచున్నాడు. ఆ సమయంలో వారికొక మధురగానం వినవచ్చింది. అది ఎక్కడినుండి వస్తున్నదో, ఎవరిదో, వారు ఎక్కడ వున్నారో కనుక్కొని రమ్మని మంత్రికి చెప్పాడు రాజు. ఆ వివరాలు తెలిస్తే అక్కడికి పోదామని అన్నాడు రాజు.మంత్రి రాజుగారి ఆదేశానుసారం బయల్దేరాడు. ఆయనకు ఒకలోయ కనిపించింది. అక్కడ నదీ ప్రవాహం, అనేక రకాల చెట్లు, పక్షులు కనిపించాయి. అక్కడ మంత్రికి ఒక దివ్య మందిరం కనిపించింది. ఆ మందిరం ముందర నవరత్నాల ముగ్గులు కనిపించాయి. అది నానా శోభలతో వెలిగిపోతున్నది. ఆ మందిరంలో కొందరు వనితా రత్నాలు వున్నట్లు ఆయన భావించాడు. చెట్లచాటునుండి ఆ మందిరంలోకి చూడసాగాడు. లోపల ఒక సుందరి కూచుని వుండడం గమనించాడు. ఆమె అక్కడ కూచుని వీణ వాయిస్తూ వున్నది. ఆమె చుట్టూ కొంతమంది చెలికత్తెలున్నారు. ఆమె గురించి మహారాజుకు చెప్పిరావడానికి మంత్రి వసురాజు దగ్గరికి వెళ్లాడు.మంత్రి తాను చూసినదంతా చెప్పాడు. తాను చూసిన సుందరి అందాన్ని వర్ణించాడు. ఆమెకు ఎదురుపడకుండా దూరంగా చెట్ల చాటు నుండి చూసిన సంగతి విన్నవించుకున్నాడు. త్వరగా వెళ్లి ఆమెను సందర్శించుకొని రావాలని రాజుగారు కుతూహలపడ్డాడు. వసురాజు విరహ వాతావరణంలో మునిగిపోయాడు. రాజు, మంత్రి కలిసి బయల్దేరారు. కన్య వున్న మందిరం కనిపించింది. ఆ దివ్యమందిరాన్ని పొదల మాటున నిలబడి అతి జాగ్రత్తగా పరిశీలించి చూశాడు వసురాజు. ఆ సుందరిని చూడగానే ఆయన కన్నులకు ఉత్సుకత ఎక్కువైంది. శరీరం అంతా అనురాగంతో నిండిపోయింది. ఆమె సౌందర్యాన్ని అలాగే చూస్తూ ఉండిపోవాలని అనుకున్నాడు. ఆమెను ఆపాదమస్తకం గమనించాడు.వసురాజు మనస్సు ఇంతవరకూ పరాయత్తం కాలేదు. ఇప్పుడు ఆయన తన మనస్సులో ఈ కన్యారూపాన్ని నిలుపుకొని కొనియాడసాగాడు. ఆమె సౌందర్యానికి ముగ్ధుడైపోయాడు. రాజు, మంత్రి ఆలోచన చేసిన తరువాత ముని వేషంలో మంత్రి ఆమె దగ్గరికి పోయాడు. ఆయన్ను చూసి సుందరి ఆయనకు నమస్కారం చేసింది. ప్రియపురుషుడిని వివాహం చేసుకుంటావని ఆమెను ఆశీర్వదించాడు ముని వేషంలోని మంత్రి. మునికి అర్ఘ్యపాద్యాది సేవలను చేసిన తరువాత ఆయన వివారాలను అడిగింది సుందరి చెలికత్తె మంజువాణి. తాను గౌతముడి వంశీయుడినని, క్షీర సముద్రంలో పుట్టానని, తన పేరు కూడా గౌతముడే అని, తాను సూర్యుడిని ప్రేమిస్తున్నానని, ఉద్యానగతుడైన తన స్వామితో అటువైపుగా వచ్చానని, అపర లక్ష్మీదేవిలాగా కనిపిస్తున్న ఆ సుందరి గోత్రనామాలు చెప్పమని అడిగాడు.ఆ కన్య పేరు సింధునందన అని, ఆమెనే అంచలేంద్ర నందన అని కూడా అంటారని, దానర్థం నదీ పుత్రి, పర్వత పుత్రి అని, అంటూ, మంజువాణి ఆ సుందరి జన్మక్రమాన్ని తెలియచేసింది ఇలా. "ఈ భూమ్మీద వసురాజు అనే చక్రవర్తి వున్నాడు. అతడి పరాక్రమం లోకాతీతమైనది. అతడి నివాస స్థలమైన అధిష్టానపురం సంపదలతో అలరారుతూ వుంటుంది. రాజధానికి కంఠాభరణం లాగా శుక్తిమతి అనే

### రామరాజభూషణుడి వసు చరిత్ర కథాంశం-1

నది వున్నది. ఆ నదికి ఇష్టసఖి నర్మదానది. వేత్రవతి, సరస్వతి నదులు చెలికత్తెలు. అంతా కలిసి ఒకనాడు బ్రహ్మదేవుడి దగ్గరకు వెళ్లివస్తుంటే ఒక సంఘటన జరిగింది. శుక్తిమతీదేవికి పర్వత శ్రేష్టుడైన ఒక పురుషుడు తారసపడ్డాడు. అతడు అనుపమ భాగ్యశాలైన హిమవంతుడి కుమారుడు. పార్వతీదేవికి తమ్ముడు. పరమేశ్వరుడికి ముద్దుల మరది. పర్వతరాజు శుక్తిమతీదేవిని చూసి ఆకర్షితుడయ్యాడు. ఇద్దరూ మోహంలో చిక్కుకుపోయారు. కోలాహలుడు శుక్తిమతి చెంతకు చేరాడు. ఆమె కూడా రాజుకు స్వాగతం పలికింది. అర్ఘ్యపాద్యాదులను ఇచ్చింది. పూజావిధులు నెరవేర్చింది"."తాను ఆమె పొందుకోరి వచ్చానని, ఎల్లప్పుడూ ఆమెను విడువకుండా వుంటానని, తనను అంగీకరించమని పర్వతరాజు కోరాడు శుక్తిమతిని. తన స్వభావం నీచాతినీచమైనదని, ఎప్పుడూ పల్లానికే పోతుంటానని, అతడేమో చలించని స్వభావం కలవాడని, తాను పరుగులు తీస్తుంటానని, అతడేమో ధైర్యంగా ఒక్క చోటే నిలుచుంటాడని, ఇలా పరస్పర విరుద్ధ గుణాలు కల ఇద్దరు ఒకటిగా కూడడం సమంజసంగా వుండదని, తమకు స్నేహం సరిపడే విషయం కాదని, కాబట్టి ఆయన పట్ల అనురాగం కలగడం కష్టం, అసాధ్యమని శుక్తిమతి తేల్చి చెప్పింది. పర్వతరాజు ఆమె చెప్పిన మాటలు వినకుండా బలం ప్రయోగించి, పరాక్రమం ప్రదర్శించి, శుక్తిమతిని లొంగదీసుకునే ప్రయత్నం చేశాడు. శుక్తిమతి అసహాయురాలై వసురాజును ప్రార్థించింది. శుక్తిమతికి అడ్డుగా నిలిచాడు కోలాహలుడు. నదీగర్భం పగిలిపోయి నీరు భూమ్మీద అనేక పాయలుగా స్రవించసాగింది. భూమండలంలో సంచలనం బయల్దేరింది. జనం కూడా వసురాజుకు మొరపెట్టుకున్నారు. వసురాజు తన కాలిగోటితో కోలాహల పర్వతాన్ని ఆకాశం వైపుకు ఎగురవేశాడు. ప్రజలంతా సంతోషించారు"."కోలాహల పర్వత గర్వాన్ని అణచిన వసురాజును ప్రజలు కీర్తించారు. తాను చేయలేని పని వసురాజు చేసినందుకు దేవేంద్రుడు ఆనంద భరితుడయ్యాడు. స్వయంగా వసురాజు దగ్గరికి వచ్చి దర్శనం ఇచ్చాడు. ఒక అపురూపమైన రథాన్ని బహుమానంగా ఇచ్చాడు. ఆ రథం మీద లక్ష్మీదేవి, విష్ణుమూర్తి సూర్యమండలం అంతా పర్యటన చేశారని చెప్పాడు. ఆ విమాన యజమానికి సువర్ణప్రాప్తి కలుగుతుందని చెప్పాడు. ఆ విమానం ఎక్కే అర్హత బ్రహ్మకు, విష్ణువుకు, శంకరుడికి తప్ప అన్య దేవతలకు లేదన్నాడు. ఆ విమానాన్ని ఎక్కి వసురాజు తన నివాసానికి రాకపోకలు సాగించాలని కోరాడు ఇంద్రుడు. వసురాజు ఆ కానుకను స్వీకరించాడు. శుక్తిమతీ తీరవాసులైన మునులు వసురాజుకు 'ఉపరిచరుడు' అనే బిరుదు ఇచ్చారు. వసురాజు ఆయన అనుకున్నప్పుడల్లా ఆ విమానం మీద విహారం చేస్తూ నానలోకాలు తిరిగేవాడు.ఆయనకు శుక్తిమతీ నది క్రీడా సరోవరం కాగా, కోలాహల పర్వతం క్రీడా పర్వతమైంది"."జలప్రవాహానికి అడ్డుగా నిలిచిన కోలాహల పర్వతరాజు సంఘర్షణవల్ల శుక్తిమతీనదికి గర్భం ఏర్పడింది. ఒక శుభ ముహూర్తాన ఒక ఆడ శిశువు, ఒక మగ శిశువు కలిగారామెకు. ఈ విషయం తెలుసుకున్న కోలాహలుడు కూడా సంతోషపడ్డాడు. శుక్తిమతి తన కుమారుడికి 'వసుపదుడు' అని పేరు పెట్టింది. బాలికకు 'గిరిక' అని నామకరణం చేశారు బ్రాహ్మణులు. తన ఇద్దరు సంతానాన్ని శుక్తిమతి జాగ్రత్తగా పెంచుకుంటూ వస్తోంది. గిరిక అల్లారుముద్దుగా పెరిగింది. తల్లి కుమార్తెను చదువుల సరస్వతిగా తయారు చేసింది. తండ్రి ఆమెను వీణా వాద్య ప్రవీణురాలిగా చేశాడు. ఆమె వీణానాదం చేయడానికి ఒక మణి గృహాన్ని నిర్మించి ఇచ్చాడు. ఆ 'గిరిక' యే ఈ కన్య. చెలికత్తెలైన వారంతా వనదేవతలు".

(తరువాయి రెండవ భాగం)
(జయంతి పబ్లికేషన్స్ వారి కమలాసనుడు వచన రచన ఆధారంగా)

# తిరుమల శ్రీవారు అందరివాడు



పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్క భక్తుడి మీద ఉంది. తిరుమల శ్రీవారి ఆలయ నిర్వహణలో ప్రభుత్వం చిత్తశుద్ధి, భక్తి శ్రద్ధలతో వ్యవహరించడంతో పాటు మితిమీరిన రాజకీయ జోక్యం తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . గత కొన్ని సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి ఆలయం చుట్టూ ప్రభుత్వ తప్పిదాలు , కొందరి అత్యాశతో పాటు అనేక అంశాలు కారణంగా తిరుమల ప్రతిష్టకు భంగం కలుగుతుంది . ప్రధానంగా సామాన్య భక్తులకు సులభంగా దర్శనభాగ్యం కలిగేలా చూడడం , వసతి సౌకర్యాలు కల్పించడం , దళారీల వ్యవస్థ లేకుండా చూడటంతో పాటు దశాబ్దాలుగా పేరుకపోయిన పనికిమాలిన సంస్కృతులను ప్రక్షాళన చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . తిరుమల ప్రతిష్టకు భంగం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భక్తుల మనోభిప్రాయాలను ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోవాలి . తిరుమలలో సామాన్యభక్తులకు మెరుగైన, సులభతరమైన దర్శనం జరగాలంటే కొన్ని కార్యక్రమాలు ప్రభుత్వం , టీటీడీ కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది . దర్శనాల విషయంలో 'వీఐపీ 'అనే పదాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉంది . స్వామి వారి చెంత అందరు భక్తులు సమానమైనపుడు వీఐపీ అనే పదం భక్తుల్లో లేనిపోని అంతరాలను సృష్టిస్తోంది . ప్రోటోకాల్ ఉన్నటువంటి భక్తులతో పాటు వీఐపీ దర్శనాలు మాత్రమే కావాలని కొందరు భక్తులు ఎగబడటం దీనికోసం అడ్డదారులు తొక్కడంతో సామాన్య భక్తులకు నరకయాతన కనిపిస్తోంది. రాష్ట్రపతి , ప్రధానమంత్రి , ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు , ప్రధాన న్యాయమూర్తులు వరకు మాత్రమే ప్రోటోకాల్ దర్శనాలను ఏర్పాటు చేయడం , మిగిలిన హోదాల్లో ఉన్నవారికి నిబంధనలతో దర్శనాలు ఏర్పాటు చేయాలి. రాజ్యాంగబద్ధమైన పదవులు, చట్టసభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు యేడాదికి ఒక్కసారి మాత్రమే ప్రోటోకాల్ దర్శనాలు కల్పించడం , మిగిలిన సమయాల్లో వారు వచ్చినా సామాన్య భక్తుల మాదిరిగానే దర్శనాలు లేదా శ్రీవాణి ట్రస్ట్ సౌకర్యాలను వినియోగించుకోనేలా చూడగలిగితే రోజుకు సుమారు 90 వేల నుండి లక్ష మంది సామాన్యభక్తులకు శ్రీఘ్రగతిన దర్శనాలు చేయడానికి వీలవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రోటోకాల్ ఉన్న వారు వారానికి ఒకసారి , నెలలో మూడు , నాలుగు దఫాలు తిరుమల స్వామి వారి దర్శనానికి మందిమార్బలంతో రావడం ,వచ్చినవారే పదేపదే దర్శనాలుకు రావడం సామాన్య భక్తులకు కష్టాలు కొనితెస్తున్నాయి. కొండపై రాజకీయాలు మాట్లాడే నేతల నోటికి తాళం వేసేలా మరోసారి వారికి దర్శనాలకు అవకాశం లేకుండా చేయాలి. టీటీడీ అధ్యక్షుడు , పాలకమండలి సభ్యులంటే కేవలం తాము దర్శనాలు చేయించుకోవడానికి , పైరవీలు చేసుకోవడానికి అనే భావన వారిలో నాటుకుపోతుంది. ప్రధానంగా చైర్మన్ గా , సభ్యులుగా పూర్తిగా రాజకీయ నాయకులతో నింపేయడంతో పాలకమండలి భ్రష్టుపట్టుకుపోతుంది. ఆధ్యాత్మికవేత్తలను , ఆలయాల అభివృద్ధికి విశేష కృషిచేస్తున్న వారిని , దాతలను హైందవ సమాజం కోసం పాటుపడుతున్న వారిని పాలకమండలిలో తీసుకోవడం వలన మెరుగైన ఫలితాలు సాధించడానికి వీలవుతుంది. కొందరు పాలకమండలి సభ్యులు , ప్రజాప్రతినిధులు, టీటీడీలో ఉద్యోగులు ముసుగులో ఉన్న దళారీలు దర్శనాల టికెట్ల విషయంలో అక్రమార్జనకు అలవాటు పడిపోయారు. దీనికి చెక్ పెట్టాలంటే పైన పేర్కొన్న వారిని సభ్యులుగా తీసుకోవడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చు. నిబద్ధతతో కూడిన సేవా దృక్పథంతో కూడిన ఆధ్యాత్మిక పాలకమండలి ఎప్పుడయితే ఏర్పాటైతే సగం వరకు తిరుమలలో సమస్యలకు అడ్డుకట్టబడుతుంది. బ్రేక్ దర్శనాలను గణనీయంగా తగ్గించి సుపథం లాంటి దర్శనాల టికెట్లను రోజువారి కూడా దొరికేలా ఏర్పాటుచేయాలి. అన్ని అన్ లైన్ లోనే బుక్ చేసుకోవాలనే నిబంధనలు నిరక్షరాస్యులైన భక్తులకు చుక్కలు కనబడుతున్నాయి. దీనిపై కూడా టీటీడీ సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలి. ప్రజాప్రతినిధులకు అందిస్తున్న సిఫార్సు లేఖల కోటాలో కూడా మార్పులు తీసుకురావాలి. స్వామి వారి దర్శనానికి విచ్చేసే పేద సామాన్య భక్తుడి కుటుంబానికి త్వరితగతిన దర్శనం కలిగేలా కనీసం రేషన్ కార్డ్ చూపిస్తే సులభంగా దర్శనం చేయించేలా ప్రభుత్వం , టీటీడీ చర్యలు చేపట్టాలి. రాష్ట్రప్రభుత్వం , టీటీడీ సమిష్టి ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళిక సొంతలాభం మానుకొని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే టీటీడీలో అదుపుతప్పిన వ్యవస్థ గాడిలో పెట్టడం గగనమేమి కాదు. దీనికి కావల్సిందల్లా%ొ% తిరుమల శ్రీవారి పై వారికి అచంచలమైన భక్తి , చిత్తశుద్ధి కావాలి. లేకుంటే తిరుమల శ్రీవారి దర్శనమంటే భక్తులు భయంతో వణికిపోయే పరిస్థితి వస్తుంది. అది మార్చగలిగితే తిరుమల కు పూర్వవైభవం రావడంతో పాటు సమాజం సుభిక్షంగా వర్ధిల్లుతుంది.

## ఎప్పటి లాగే మళ్ళీ కన్నీళ్లే వచ్చాయి

ఎన్నో ఏళ్లుగా చివరి అడుగు
అంగుళం దూరంలో తడబడుతూ
"విశ్వ"ప్రయత్నాల విజేత వేటలో
ఓటమి వర్షపు వరదనీరు
ఆగకుండా, అలసిపోకుండా
శతకోటి గుండెలపై తీవ్ర భావోద్వేగపు
మేఘాల గర్జనల మధ్య కురుస్తూనే
వుంది..!
మళ్ళీ ఓ అర్ధరాత్రి మనకు..
అవే ఐదు ఓవర్లు..!
నిర్వేదం నీడమాటున నిరాశ
మెల్లగా మేల్కొంది..!
అపజయం ఒప్పుకోలేక
మన ఆత్మవిశ్వాసపు గుండెలయలు
వడిగానే కొట్టుకుంటున్నాయి..!
రోహిత్ అంతరంగపులోయలో
"ప్రపంచ యుద్ధం"జరుగుతూనే
వుంది..!
కోహ్లి కలల గూడు గట్టిగానే విజయ
కాంక్ష దిక్సూచిగా పనిచేస్తూనే
వుంది..!
ఆఖరి ఓవర్ రానే వచ్చింది.
ఆటగాళ్లతో సహా అందరి గుండెల్లో
ట్వంటీ ట్వంటీ ఆరంభమయ్యింది..!
లిప్తపాటులో ఒక్కటే క్యాచ్..
వరల్డ్ కప్ తో కొన్నేళ్ల స్వప్నపు కష్టం
మనదైన సత్యమయ్యింది..!
మైదానంలోనే కాదు.
అఖండ భారతావని త్రివర్ణ
పతాకపు జనగణమన గీతంలో..
ఎప్పటిలాగే మళ్ళీ కన్నీళ్లే వచ్చాయి..!
ప్రసవ వేదన తర్వాత కన్నబిడ్డను
తొలిసారి చూస్తే తల్లి కళ్ళల్లో
వచ్చే సగర్వపు కన్నీళ్లు..!!

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

## బంధం!

అపార్థాలు అపోహలు.. ఇక చాలు!
అన్నీ దాటుకొని పరిపక్వత పొందిన
ప్రేమికులమయ్యాం..
కాలం కరిమేఘమై చుట్టుముట్టినా
మన ప్రేమ బంధం పున్నమినాటి
చంద్రుళ్ళా వెలుగుతూనే వుంది
మళ్ళీ వెనుతిరగ వద్దు.. నీ
అనురాగామృతంలో తడిసి ముద్దయిన
నేను నాలో నువ్వులేని నన్ను నేను
ఊహించుకోలేను!
నిత్యం నిన్ను నా ఎదలో
పరివేష్టించుకుని
అంగరంగ వైభోగంగా
బ్రతుకుతున్నాను
ఒకరినొకరు అర్థం చేసికోలేక
దూరమైన
జీవితాలు తెరిచిన పుస్తకాల్లా మన
కళ్ళ ముందే రెపరెపలాడుతోంటే..
ఏదో భయం!
ఒక్క అపోహ చాలు ప్రేమ అద్దాల
సౌధాన్ని భళ్ళుమనిపించడానికి!
ఒక్క అపార్థం చాలు బంధం
పాలకుండలో
విషపు బొట్టైవిరిచెయ్యడానికి!
నా భయమేమిటో తెల్సా!
నిన్ను కోల్పోతున్న ఆఖరి క్షణంలోకళ్ళు
తెరిచేను..
జాగర్త పడ్డ మనసుతో నిన్ను
దక్కించుకొని
నన్ను నేను రక్షించుకొన్నాను!
అందుకే నా గత తప్పిదాలన్నీ జీవితపు
పలకపై చెరిపేసి మళ్ళీ ఇప్పుడు తెల్లటి
అఆలు దిద్దుతున్నాను నీ ఒడిలో..
ఎందుకంటే నాకు బాగా తెల్సు..!
నువ్వు లేని ఒంటరి శూన్యంలో నేను
ఒక్కడ్నీ ప్రాణం లేని తిత్తిలా గిరగిరా
తిరుగుతూ బొమ్మలా వేళ్ళాడలేను..!?

**భీమవరపు పురుషోత్తమ్**
**9949800253**

## ఆరుద్ర పురుగులు

మేఘాల దుప్పట్లు ఆరేసిన ఆకసం
ఉరుములు మెరుపుల వర్ష
హెచ్చరికలు
చిటపట చినుకుల తొలకరి అక్షింతలు
మట్టి తానమాడి తన్మయత్వ తుళ్లింతలు
ఆరుద్ర పురుగుల అపురూప పరుగులు
తాకిన క్షణమేగా మృదు సిల్క్ స్పర్శలు
!
స్వగృహం వదిలిన దీపపు పురుగులు
జ్యోతియే దైవమని ప్రాణార్పణ
ప్రదక్షిణలు
అగ్గి పెట్టెల్లో దాచే బంగారు పురుగులు
ఆస్థిపాస్తులంటు మురిసిన చిన్నారులు
రసాయన సాగుతో తరమొద్దు
పురుగులు
అపురూప గురుతులు మా పల్లె
అందాలు !

**మధుపాళీ**

**9949700037**

## చెమట చుక్కలు

వాళ్ళు పొద్దున్నే నిద్ర లేచి
పూట కోసం వేటను మొదలెడతారు
పొయ్యి మీదకు పిరికెడు గింజల
కోసం
పొద్దంతా పెయ్యిని హూనం చేస్తారు
వాళ్ళు చెమట చుక్కలను చిందిస్తేనే
కదా

మన కంచంలో బువ్వ పూలు పూసేది
వాళ్ళ కండలు కర్పూరంలా
కరిగిపోతేనే కదా
మన గుండెల గోడలు గట్టి పడేది
వాళ్ళ రెక్కలను ముక్కలుగా చేస్తేనే
కదా
మనం నూలు పరుపులపై నులి
వెచ్చగా
నిద్రపోయేదిజి
వాళ్ళు మట్టి వాసనలు వెదజల్లుతేనే
కదా
మన ప్రగతికి దారులు ధృఢంగా పడేది
వాళ్ల చెమట చుక్కల తోటి
ఎంతో మంది పునాదులు గట్టి
పడ్డాయి.
వాళ్ల అరిగిన హస్తాల తోటి
మన నగరాలు నందన వనంగా
మారాయి
మనం స్వేచ్ఛా వాయువులు పీల్చ.బట్టి
ఏకంగా ఏడు దశాబ్దాలు దాటినా
ఎన్నుకున్న ఏలికలకు ఎజెండా లేదు
ఎంచుకున్న మార్గాలకు సత్తువ లేదు
బడుగు జీవుల బతుకుల్లో వెలుగు
లేదు
పల్లుబట్టిన అంగీలు , చిల్లుబట్టిన
లుంగీలు
నెర్రబారిన గోడలు , నీళ్లుగారుతున్న
పైకప్పులు , పాశిపోయిన అన్నం ,
పచ్చడి మెతుకులతోటి వాళ్ల కాలం
వంతెనపై
భారంగా కదులుతున్నారు .
జీవిత రేఖను మార్చే సూర్యుడి కోసం
వేయి కండ్ల తోటి ఎదురుచూస్తున్నారు

**తీటిపాముల రమేశ్**
**7981566031**

## కోపంగా ఉండకు



కోపంగా ఉండకు
ఒంటరిగా మిగులకు
మన కోపమే
మనకు శత్రువు
మన శాంతమే
మనకు రక్ష
కోపం ఒంటరిగానే
వస్తుంది కానీ
తనతో పాటు
అంతవరకు
కష్టపడిజి
సంపాదించిన
మంచితనం
సామాజికజి
సంబంధాలు
పేరు ప్రతిష్టలు
బంధువులు
స్నేహితులుజి
అందరినీ
తీసుకుపోయిజి
మనల్ని ఒంటరిని
చేస్తుంది.
అందుకే కోపం
రాకుండా
చూసుకోవాలిజి
పనిలోజి
సంతోషాన్ని
వెతుక్కోవాలి,
సంతృప్తిలో
సౌభాగ్యం
చూసుకోవాలిజి
కోపం వధులుకో
కలిమిడి తనం
పెంచుకో
కలిమి లేమిలో
కలహాలు వద్దు
కలిసి వుండడమే
జీవన శైలి కావాలి
కోపరహితజి
సమాజ స్థాపనకు
యోగా ధ్యానం
మనోనియంత్రణ
సాధనం కావాలి
శాంతి పథమే
మన మార్గమైతే
సంక్షోభ రహిత
సమాజం
ఆవిర్భవిస్తుంది

**నేదునూరి కనకయ్య**
**9440245771**

# బిజినెస్

## చుక్కలు చూపిస్తున్న పసిడి

అమెరికా జాబ్ డేటా తర్వాత వడ్డీ రేటు కోతలపై అంచనాలు పెరిగాయి, అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు నెల గరిష్టానికి చేరింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,399 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధర పట్టపగలే చుక్కలు చూపిస్తోంది.

ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 710 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 కేరెట్లు) ధర 650 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 530 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు ₹ 1,600 ఎగబాకింది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు**

హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ₹ 73,800 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర ₹ 67,650 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ₹ 55,350 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ₹ 99,300 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు**

విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ₹ 73,800 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ₹ 67,650 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ₹ 55,350 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ₹ 99,300 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.




## పసిడిపై పెడితేనే ప్రతిఫలం ఎక్కువ

**● జనవరి-జూన్లో14% ● ఎన్ఎస్ఈ ప్రామాణికం సూచీ రాణించింది 11 శాతమే**

ప్రస్తుత సంవత్సరం తొలి అర్ధభాగంలో అటు స్టాక్ మార్కెట్, ఇటు బంగారం () సానుకూలతలనే అందించాయి. ఈ రెండింటిలో పెట్టుబడి పెట్టిన మదుపర్లకు మంచి లాభాలే వచ్చాయి. అయితే ఎన్ఎస్ఈ ప్రామాణిక సూచీ అయిన నిఫ్టీ 50కి మించి సంప్రదాయ పెట్టుబడి సాధనమైన పసిడి () అధిక ప్రతిఫలాలను ఇవ్వడమే ఇక్కడ విశేషం. జనవరి-జూన్లో నిఫ్టీ-50 సూచీ 11% లాభపడితే.. బంగారం 14% ప్రతిఫలాలను మదుపర్లకు అందించింది.

**రెండూ భిన్న పెట్టుబడి సాధనాలు:** పసిడిని ) సురక్షిత పెట్టుబడి సాధనంగా భావిస్తుంటారు. మరోవైపు ఈక్విటీలు నష్టభయంతో కూడుకున్నవి. ఆర్థిక వ్యవస్థ రాణించడం, రాజకీయ స్థిరత్వం లాంటి అంశాలు స్టాక్ మార్కెట్కు సానుకూలం. అధిక ద్రవ్యోల్బణం, స్థూల ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి, తక్కువ వడ్డీ రేట్ల లాంటి పరిస్థితులు, బంగారం ధర పెరిగేందుకు తోడ్పడతాయి. ఈ ఏడాదిలో పసిడి () ధరకు కలిసొచ్చిన అంశాలేమిటంటే.. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కీలక రేట్లను అమెరికా తగ్గించొచ్చనే అంచనాలు. కొన్ని దిగ్గజ దేశాల కేంద్రీయ బ్యాంకులు పసిడిని దూకుడుగా కొనుగోలు చేస్తుండం.(ఉదాహరణకు 2023 డిసెంబరు 29 నాటికి ఆర్బీఐ వద్ద 49.328 బిలియన్ డాలర్ల విలువైన పసిడి ) నిల్వలు ఉండగా.. ఈ ఏడాది జూన్ 7 నాటికి ఇవి 56.982 బిలియన్ డాలర్ల స్థాయికి చేరాయి.)

చైనా 18 నెలలుగా భారీగా పసిడిని కొనుగోలు చేయడం. అమెరికా, ఐరోపా దేశాల్లో ఆర్థిక అనిశ్చితులు. పసిడి జోరు మున్ముందూ కొనసాగే అవకాశం ఉందని చాలా మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీర్ఘకాలంలో మంచి ప్రతిఫలం పొందేందుకు, పసిడి ఓ ఉత్తమ పెట్టుబడి మార్గంగా చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్రీయ బ్యాంకుల పసిడి కొనుగోళ్లు, స్థూల ఆర్థిక అనిశ్చితులు కొనసాగనుండటం; అమెరికా ఫెడ్ కీలక రేట్లను తగ్గించే అవకాశం ఉండటం, చైనాలో అధిక గిరాకీ పరిస్థితులు లాంటివి పసిడికి మున్ముందూ కలిసి వస్తాయని విశ్లేషిస్తున్నారు.

**ఇవి కీలకం :** గత అయిదేళ్లలో దేశీయంగా పసిడి ధరలు రెట్టింపు అయ్యాయి. 2003 నుంచి చూస్తే, బంగారం ధర 980 శాతానికి పైగా పెరిగింది. లోహ రూపంలో కొనడానికైనా.. పెట్టుబడి అవసరాల కోసమైనా పసిడికి గిరాకీ స్థిరంగా కొనసాగుతోందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కమొడిటీస్ విభాగ హెడ్ హరీశ్ వి చెబుతున్నారు. అంతర్జాతీయ విపణుల్లో పసిడికి కొన్ని ప్రతికూలతలూ ఎదురయ్యే అవకాశం ఉన్నందున, ఇకపై పసిడి ధర మరీ ఎక్కువగా పెరిగే అవకాశాలు తక్కువేనని అంటున్నారు. పరిమిత శ్రేణికి లోబడే ధరలు కదలాడొచ్చని అంచనా వేస్తున్నారు.

**త్వరలో 10 గ్రాములు రూ.78,000కు :** భారత విపణిలో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం ధర త్వరలోనే రూ.78,000ను తాకే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్సు (31.10 గ్రా.) పసిడి ధర 2,500 డాలర్ల దిశగా అడుగులు వేయొచ్చని ఏంజెల్ వన్ లిమిటెడ్లో కరెన్సీ, వ్యవసాయేతర కమొడిటీల పరిశోధన విభాగానికి చెందిన పార్థమేశ్ మాల్యా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం 10 గ్రాముల పసిడి ధర రూ.74,000 దరిదాపుల్లో ఉంది.

**పెట్టుబడుల్లో 10-15% పెట్టడం మేలు :** మదుపర్లు తమ పెట్టుబడుల్లో 10-12 శాతాన్ని పసిడికి కేటాయించాలని హరీశ్ సూచిస్తున్నారు. ధర దిద్దుబాటు అయిన సమయంలో పసిడి కొనుగోలుకు మొగ్గు చూపడం మంచిదని సలహా ఇస్తున్నారు. పెట్టుబడుల్లో వైవిధ్యం ఉండాలంటే కనీసం 15 శాతమైనా పసిడిపై పెట్టాలని మాల్యా అంటున్నారు. పసిడి ధరలు పెరగడం వల్ల ఆభరణాలు తనఖా పెట్టుకుని, అధిక రుణం పొందే వీలు ఏర్పడటమే కాకుండా, ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యలభ్యత పెరిగేందుకు దోహదం చేస్తోందని యునిమోనీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈఓ, డైరెక్టర్ కృష్ణన్ చెబుతున్నారు.

## బజాజ్ ఆటో ఫ్రీడమ్ 125 బైక్ విడుదల




బజాజ్ ఆటో ఫ్రీడమ్ 125 బైక్ను విడుదల చేసింది. సిఎన్జితో నడిచే ప్రపంచంలోనే తొలి బైక్ ఇదే. ఈ సీఎన్జీ బైక్ ధర 95,000 రూపాయల నుండి 1.10 లక్షల రూపాయల వరకు ఉంటుంది. ఈ బైక్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ వాహనాన్ని తయారు చేసేందుకు బజాజ్ చేసిన ప్రయత్నాన్ని ఆయన అభినందించారు.

**ఖరీదు కిలోమీటరుకు రూ.1 మాత్రమే..**

బజాజ్ సీఎన్జీ బైక్ ఫ్రీడమ్ 125 ఆచరణలో ఎంత డబ్బు ఆదా చేయగలదో నితిన్ గడ్కరీ ఒక ఉదాహరణ ఇచ్చారు. ప్రస్తుత ధరల ప్రకారం.. పెట్రోల్ ద్విచక్రవాహనం ధర కిలోమీటరుకు రూ.2.25గా ఉంది.

అయితే, సీఎన్జీ బైక్ ధర కిలోమీటరుకు ఒక్క రూపాయి మాత్రమే. ద్విచక్ర వాహనాల ఎగుమతిలో మేం నంబర్వన్. పెట్రోల్ బైక్లతో పోలిస్తే సీఎన్జీ బైక్లకు ఎక్కువ మార్కెట్ లభిస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది అని నితిన్ గడ్కరీ అన్నారు.

**బైక్లో పెట్రోల్, సీఎన్జీ ట్యాంకులు..**

బజాజ్ ఫ్రీడమ్ 125 బైక్లో డ్యూయల్ ట్యాంక్ ఉంది. సీటు కింద రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్, రెండు కిలోల సీఎన్జీ ట్యాంక్ ఉన్నాయి. కిలో సీఎన్జీ ధర రూ.60. ఒక కిలో సిఎన్జితో ఈ బైక్ 106 కి.మీల దూరం నడపగలదని బజాజ్ కంపెనీ పేర్కొంది. పెట్రోల్ ట్యాంకుల స్థానంలో ఇథనాల్ ట్యాంకులను పెట్టాలని బజాజ్ ఆటోకు నితిన్ గడ్కరీ సూచించారు. పెట్రోల్ కంటే ఇథనాల్ పర్యావరణ అనుకూలమని వారు భావిస్తున్నారు. సిఎన్జి పెట్రోలియం ఉత్పత్తి అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్తో పోలిస్తే పర్యావరణానికి తక్కువ హానికరం.

## రూ.10 లక్షలకు ఆయుష్మాన్ భారత్ పెంపు

**● మరింత మందికి పథకం విస్తరణ షురూ ● రాబోయే బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం**



డిల్లీ: ప్రతిష్ఠాత్మక పథకం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా లబ్ధిదారుల సంఖ్యను రెండింతలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. వచ్చే మూడేళ్లలో ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రణాళికలు రచిస్తోంది. తొలుత 70 ఏళ్లు పైబడిన వారిని ఈ పథకంలో భాగం చేయడం ద్వారా దీన్ని ప్రారంభించనుంది. అలాగే బీమా హామీ మొత్తాన్ని సైతం పెంచే ఆలోచనలో ఉన్నట్లు జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ అధికారులు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపితే ఖజానాపై ఏటా మరో రూ.12,076 కోట్ల భారం పడనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయంపై ప్రభుత్వం చాలా సీరియస్గా సమాలోచనలు జరుపుతోందని తెలిపారు. ఈ ప్రణాళికలు కార్యరూపం దాలిస్తే దేశంలో మూడింట రెండొంతుల మంది ఆరోగ్య బీమా పరిధిలోకి వస్తారని వివరించారు. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల హామీ మొత్తం లభిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని రూ.10 లక్షలకు పెంచే విషయాన్ని కూడా ప్రధానంగా చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలన్నీ లేదా వీటిలో కొన్నింటిని రాబోయే కేంద్ర బడ్జెట్లో ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్లో కేంద్రం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ను 12 కోట్ల కుటుంబాలకు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా కేటాయింపులను రూ.7,200 కోట్లకు పెంచింది. మరో రూ.646 కోట్లు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్కు కేటాయించింది.

ఆయుష్మాన్ భారత్ యోజనను 70 ఏళ్లు పైబడిన వారికి సైతం విస్తరిస్తున్నట్లు జూన్ 27న జరిగిన పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రకటించిన విషయం తెలిసిందే. తద్వారా ఈ పథకంలో మరో 4-5 కోట్ల మంది చేరతారని అంచనా. పీఎంజేఏవై కింద రూ.5 లక్షల పరిమితిని 2018లో విధించారు. ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చులు పెరిగిన నేపథ్యంలో దాన్ని రెండింతలు చేయాలనే డిమాండ్ గతకొంత కాలంగా వినిపిస్తోంది. 2021లో నీతి ఆయోగ్ ఓ నివేదికలో దాదావు 30 శాతం మంది మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య బీమాకు దూరంగా ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ను పెద్ద ఎత్తున విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించింది. పీఎంజేఏవై సహా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య పథకాల ద్వారా దేశంలో అట్టడుగున ఉన్న దాదావు 50 శాతం మందికి అత్యవసర వైద్య ఖర్చులు అందుతున్నాయని అంచనా. మరో 20 శాతం మంది సామాజిక, స్వచ్ఛంద ప్రైవేటు ఆరోగ్య బీమా కింద నమోదు చేసుకున్నారు. మిగిలిన 30 శాతం మంది మాత్రం ఎలాంటి ప్రయోజనాన్ని పొందడం లేదు. వారిని కూడా బీమా పరిధిలోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ వర్గం కోసం తక్కువ వ్యయంతో మెరుగైన ఆరోగ్య బీమా ప్రొడక్టను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నాయి.

## పలు బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసిన ఆర్బీఐ




రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దేశంలోని వివిధ బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. వాటికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది. ఒకవేళ ఆ బ్యాంకులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. అలాగే షింషా సహకార బ్యాంకు లైసెన్స్ ను రద్దు చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడడంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. దేశంలో డబ్బు ప్రవాహాన్ని నియంత్రించడం, ద్రవోల్బణం లేకుండా చూడడం, వివిధ బ్యాంకులకు సహాయ సహకారాలు అందజేయడం దీని ప్రధాన విధులు. తద్వారా దేశంలో ఆర్థిక స్థిరత్వం కలగడం, అభ్యున్నతి దిశగా పయనించడానికి అవకాశం కలుగుతుంది.

**నియంత్రణ..** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దేశంలోని వివిధ బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. వాటికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది. ఒకవేళ ఆ బ్యాంకులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. అలాగే షింషా సహకార బ్యాంకు లైసెన్స్ ను రద్దు చేసింది. ఆయా బ్యాంకులు నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకుంది.


**తనిఖీలు..** పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్బీ) రుణాలు, అడ్వాన్స్ లు, కేవైసీకి సంబంధించి కొన్ని నిర్దిష్ట ఆదేశాలను పాటించలేదు. ఆ బ్యాంక్ ను 2022 మార్చి 31న తనిఖీ చేసినప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఈ విషయాన్ని గమనించింది. వాటిపై సమాధానం చెప్పాలని బ్యాంకుకు నోటీసులు జారీ చేసింది. దానికి పీఎన్బీ నుంచి వచ్చిన ప్రత్యుత్తరాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత జరిమానా విధించింది.

**నిబంధనల ఉల్లంఘన..** సబ్సిడీలు / వాపసులు / రీయింబర్స్మెంట్ల ద్వారా ప్రభుత్వం నుంచి స్వీకరించదగిన మొత్తాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్లకు వర్కింగ్ క్యాపిటల్ డిమాండ్ రుణాలను పీఎన్బీ మంజూరు చేసినట్లు ఆర్బీఐ గుర్తించింది. అలాగే కొన్ని ఖాతాలలో వ్యాపార సంబంధాల సమయంలో కస్టమర్ల గుర్తింపు, వారి చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో విఫలమైంది. దీంతో పంజాబ్ నేషనల్ బ్యాంక్పై రూ.1.31 కోట్ల ద్రవ్య పెనాల్టీ విధించింది.

**షింషా బ్యాంకు లైసెన్సు రద్దు..** కర్ణాటకలోని షింషా సహకార బ్యాంక్ పైనా ఆర్బీఐ చర్యలు తీసుకుంది. ఆ బ్యాంకు ఆర్థిక పరిస్థితి దిగజారుతున్న నేపథ్యంలో దాని లైసెన్స్ను రద్దు చేసింది. దీంతో జూలై 5వ తేదీ సాయంత్రం నుంచి బ్యాంకింగ్ వ్యాపారం నిలిచిపోయింది. బ్యాంకును మూసివేయడానికి, అలాగే బ్యాంకు కోసం లిక్విడేటర్ను నియమించడానికి ఆర్డర్ జారీ చేయాలని కర్ణాటక సహకార సంఘాల రిజిస్ట్రార్ను కూడా కోరింది. లిక్విడేషన్ ప్రకారం డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) నుంచి రూ. 5 లక్షల వరకు ఖాతాదారులు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ స్వీకరించడానికి అర్హులు. షింపా బ్యాంకులో 99.96 శాతం డిపాజిటర్లు డీఐసీజీసీ నుంచి తమ డిపాజిట్ల పూర్తి మొత్తాన్ని స్వీకరించడానికి అర్హులు అని ఆర్బీఐ తెలిపింది.

**ప్రయోజనాలకు విఘాతం..** షింపా బ్యాంకుకు తగిన మూలధనం, సంపాదన అవకాశాలు లేవని ఆర్బీఐ తెలిపింది. అందువల్ల దాని కొనసాగింపు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని వివరించింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి ఆ బ్యాంకు ఖాతాదారులకు సంబంధించి బీమా చేసిన డిపాజిట్లలో రూ.11.85 కోట్లను ఇప్పటికే డీఐసీజీసీ చెల్లించింది.

## ప్యారడైజ్లో కోకా-కోలా ఫుడ్మార్క్ ప్రారంభం




డిల్లీ: కోకా-కోలా ఇండియా ఇటీవల తన రెండవ కోకా-కోలా ఫుడ్మార్క్ను భారతదేశంలోని చారిత్రక నగరమైన నవాబ్స్ - హైదరాబాద్లో ప్రారంభించింది. చాలా మందికి గో-టు కాంబో, బిర్యానీ, హలీమ్ మరియు కబాబ్ల వంటి పైపింగ్ హాట్ ప్యారడైజ్ డిలీకేస్తో అందించబడే చల్లటి కోకా-కోలా స్థానికులు మరియు పర్యాటకుల హృదయాలను గెలుచుకుంది. ఈ లాంచ్ ఢిల్లీ యొక్క ప్రియమైన రెస్టారెంట్, ఎంబసీలో ప్రారంభ ఫుడ్మార్క్ను అందిస్తుంది, ఇది కోకా-కోలా యొక్క గ్లోబల్ క్యాంపెయిన్ - ఏ రెసిపీ ఫర్ మ్యాజిక్ను హైలైట్ చేస్తుంది. సంస్కృతి నుండి ప్రేరణ పొంది, కోకాకోలా యొక్క రియల్ మ్యాజిక్తో సృష్టించబడిన 'కోకా-కోలా ఫుడ్మార్క్స్' ప్రపంచ 'ఆహార ల్యాండ్మార్క్లను' సెలబ్రేట్ చేసుకుంటుంది. ఇవి మూడు ముఖ్యమైన భాగాలతో రూపొందించబడిన స్థలాలు మరియు అనుభవాలు: రుచికరమైన భోజనం, సరైన సమయం మరియు రిఫ్రెష్ కోకా-కోలా.

ఈసారి, ప్రచారం హైదరాబాద్లోని ప్యారడైజ్ బిర్యానీకి జీవం పోసింది, ఇది గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఐకానిక్ మైలురాయి. 1953లో స్థాపించబడిన ప్యారడైజ్ బిస్కెట్లు మరియు సమోసాలు అందించే ఒక అత్యుత్తమ కేఫ్గా ప్రారంభమైంది, నేడు ఇది ఒక చారిత్రక మరియు సమకాలీన దృగ్విషయం, ఇది అత్యుత్తమ హైదరాబాదీ వంటకాలను అందిస్తోంది. కౌశిక్ ప్రసాద్, సీనియర్ డైరెక్టర్, కోకాకోలా కేటగిరీ మార్కెటింగ్, కోకాకోలా కంపెనీ ఇండియా అండ్ సౌత్వెస్ట్ ఆసియా ఆపరేటింగ్ యూనిట్ మాట్లాడుతూ కోకా-కోలా ఫుడ్మార్క్లు కోక్ యొక్క నిజమైన సారాంశాన్ని సంగ్రహిస్తుంది, ఇది అద్భుతమైన క్షణాలు, సాంస్కృతిక గొప్పతనం మరియు పాక శ్రేష్ఠతను సృష్టించే మాయాజాలాన్ని కలిగి ఉంటుంది. ఫుడ్మార్క్లకు మరో టైమ్లెస్ రెస్టారెంట్ను జోడించడం పట్ల మేము సంతోషిస్తున్నాము, ప్యారడైజ్ యొక్క పురాణ వంటకాలను అందిస్తాము మరియు ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను సృష్టించే కోకా-కోలా వారసత్వాన్ని సూచిస్తుంది. నేడు, ప్యారడైజ్ బిర్యానీ అంగిలి మరియు ప్రజలను మంత్రముగ్ధులను చేస్తూనే ఉంది. మీరు మొదటిసారిగా సందర్శించే వారైనా లేదా ముందే వచ్చిన వారైనా, ప్యారడైజ్ బిర్యానీని సందర్శించడం హైదరాబాద్లోని రుచులు మరియు సంప్రదాయాల ద్వారా అసమానమైన ప్రయాణాన్ని వాగ్దానం చేస్తుంది, ఇవన్నీ కోకాకోలా యొక్క చల్లటి, రిఫ్రెష్ సిప్తో సంపూర్ణంగా ఉంటాయి.

## తక్కువ ధరలకే స్కూట్ ప్రయాణాలు



సింగపూర్ సింగపూర్ ఎయిర్లైన్స్ యొక్క తక్కువ-ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ తన జూలై థీమాటిక్ సేల్ను ప్రారంభించింది, పన్నులతో సహా వన్-వే ఎకానమీ ఛార్జీలపై అసాధారణమైన ఒప్పందాలను అందిస్తోంది. ఈ పరిమిత-కాల ప్రమోషన్ మంగళవారం, 2 జూలై 2024 నుండి ఆదివారం వరకు, 7 జూలై 2024 వరకు అందుబాటులో ఉంటుంది. ప్రయాణికులు చెన్నై నుండి సింగపూర్కు స్వల్ప-దూర మార్గాల కోసం రూ 5,900 మరియు రూ 15,900 నుండి తక్కువ ధరలతో విమానాలలో అద్భుతమైన పొదుపు ప్రయోజనాన్ని పొందవచ్చు. విశాఖపట్నం నుండి మెల్బోర్న్ వరకు సుదూర మార్గాల కోసం. ఈ విమాన ఛార్జీలు కోయంబత్తూర్, తిరువనంతపురం మరియు విశాఖపట్నం వంటి ప్రధాన భారతీయ నగరాలకు కూడా విస్తరిస్తాయి, ప్రయాణీకులు రాయితీ ధరలతో మరిన్ని సుందరమైన గమ్యస్థానాలను అన్వేషించడానికి వీలు కల్పిస్తుంది. కోయంబత్తూర్ నుండి కౌలాలంపూర్ నుండి రూ 7,800. తిరువనంతపురం నుండి జకార్తా నుండి రూ 8,900. విశాఖపట్నం నుండి హో చి మిన్ సిటీ నుండి రూ 8,200

**ప్రయాణ కాలాలు వీటిని కలిగి ఉంటాయి:**

అమృత్సర్ 18 జూలై - 30 అక్టోబర్ 2024, 28 ఏప్రిల్ - 19 జూన్ 2025 కోయంబత్తూరు , తిరువనంతపురం , విశాఖపట్నం , చెన్నై మరియు తిరుచ్చిరాపల్లి 15 జూలై - 1 నవంబర్ 2024, 6 నవంబర్ - 14 డిసెంబర్ 2024. 8 జనవరి - 15 జనవరి 2025, 6 ఫిబ్రవరి -17 ఏప్రిల్ 2025. 16 మే - 19 జూన్ 2025, స్కూట్ అధికారిక వెబ్సైట్ను సందర్శించండి లేదా అందుబాటులో ఉన్న విమానాలను కనుగొనడానికి మరియు మీ ప్రాధాన్య ప్రయాణ ప్రణాళికలను నిర్ధారించడానికి మొబైల్ యాప్ని ఉపయోగించండి. యాత్రికులు ఇప్పుడు విభిన్న సంస్కృతులలో మునిగిపోవడానికి, ఆహ్లాదకరమైన వంటకాలను ఆస్వాదించడానికి మరియు వారి ప్రయాణంలో శాశ్వతమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి ఎదురుచూడవచ్చు. స్కూట్ జూలై థీమాటిక్ సేల్ సమయంలో మీ టిక్కెట్లను భద్రపరచుకోండి మరియు మీ తదుపరి సాహసయాత్రకు సిద్ధంగా ఉండండి! విక్రయం 2 జూలై 2024న 1000 గంటలకు ( + 8) ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

## మేడ్చల్లో నేషనల్ మార్ట్ - ఇండియా కా హైపర్ మార్ట్




హైదరాబాద్ - ఇండియా కా హైపర్ మార్ట్ వారి కొత్త స్టోర్ ఇప్పుడు జాతీయ రహదారి-44 లోని దివాన్ ఫంక్షన్ హాల్ కు ఆనుకొని ఉన్న మేడ్చల్ వినియోగదారులకు సేవలు అందించడానికి ప్రారంభమైంది మేడ్చల్ లోని నేషనల్ మార్ట్ కిరాణా, పానీయాలు, వ్యక్తిగత సంరక్షణ, స్టేషనరీ, హోమ్ కిచెన్ అప్లయెన్సెస్, కుక్ వేర్, పాదరక్షలు, దుస్తులు, ఇంకా మరెన్నో ఉత్పత్తులను సరసమైన ధరలకు ఒకే చోట అందిస్తుంది. ఈ సందర్భంగా నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ నాణ్యత, సరసమైన ధరలతో కూడిన నేషనల్ మార్ట్ ను ఈ ప్రాంతానికి అందుబాటులోకి తీసుకొచ్చినందుకు తన హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, మా వినియోగదారుల వైవిధ్యమైన అవసరాలన్నింటినీ తీర్చేందుకు ఎలాంటి ఇబ్బంది లేని షాపింగ్ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. ఈ సరికొత్త స్టోర్తో మేం కేవలం అంచనాలను అందుకోవడమే కాదు.. దాటుతాం కూడా. వినియోగదారులు తమకు కావల్సిన అన్నింటినీ ఒకేచోట, అదీ సరమైన ధరలకు పొందగలరు అన్నారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, ఇంకా ఎన్నో వివిధ రకాల ఉత్పత్తులను ఒకే చోట అందించడం ద్వారా ప్రతి వినియోగదారుడికి ఏదో ఒకటి అందించేలా నిర్ధారించడంలో నేషనల్ మార్ట్ గర్వపడుతుంది. నేషనల్ మార్ట్ స్టైల్ మార్ట్ అనే బ్రాండ్ కింద తన ఫ్యాషన్ శ్రేణిని ప్రవేశపెట్టింది. ఇక్కడ పురుషులు, మహిళలు, పిల్లల కోసం సరసమైన ధరలో విస్తృత శ్రేణి దుస్తులను అందిస్తుంది. సరసమైన ధరలు, ఎప్పటికప్పుడు డిస్కౌంట్లు ఇస్తామన్న నిబద్ధతతో, షాపింగ్ అనుభవాన్ని నేషనల్ మార్ట్ సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా ప్రతి ఒక్కరికీ ఖర్చును తగ్గించేదిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ మార్ట్ లో రోజూ అతి తక్కువ ధర ఉండటమే అసలు ఛాలెంజ్. వినియోగదారులు ఇక్కడికి వచ్చిన ప్రతి సారీ సరికొత్త సంపదను కనుగొంటారు. అదరికీ అందుబాటులో ధరలు ఉండాలన్న నేషనల్ మార్ట్ నిబద్ధత వల్ల బ్యాంకు దొంగతనాలు అక్కర్లేకుండానే నాణ్యమైన ఉత్పత్తులను ఆస్వాదించగలరు. ఇది సమగ్ర షాపింగ్ అనుభవాన్ని పెంచుతుంది. 44వ నెంబరు జాతీయ రహదారిలో రీటైల్ షాపింగ్ అనుభవంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు నేషనల్ మార్ట్ తన ద్వారాలను తెరిచేందుకు సిద్ధంగా ఉంది. ఇక్కడ ప్రజలందరికీ వారి డబ్బుకు విలువ, తగిన షాపింగ్ సౌకర్యం అందుతాయి. సరికొత్త రీటైల్ పరిష్కారాలు, విస్తృతమైన ఆఫర్లతో నేషనల్ మార్ట్ అటు నాణ్యత, ఇటు ఆదా రెండింటినీ అందించేందుకు వినియోగదారుల గమ్యస్థానంగా రూపొందాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## గూగుల్ మ్యాప్ సర్వీస్ను నిలిపేసిన ఓలా

**● ఇన్-హౌస్ ఓలా మ్యాప్స్ సేవకు మార్పు**
**● దీంతో ఏటా రూ. 100 కోట్ల లాభం వస్తుందని ప్రకటన**




యాప్ ద్వారా క్యాబ్ సేవలను అందిస్తున్న ఓలా.. సొంతంగా మ్యాపింగ్ సర్వీస్ క్రియేట్ చేసింది. ఇంతకుముందు ఇది గూగుల్ మ్యాప్స్ను ఉపయోగించేది. ఇటీవల ఓలా మైక్రోసాఫ్ట్ యొక్క అజూర్ ప్లాట్ఫారమ్ నుంచి నిష్క్రమించింది. దేశంలో ఉబెర్తో ఓలా పోటీపడుతోంది. గూగుల్ మ్యాప్స్ సేవ నుంచి వైదొలగడం ద్వారా ఏటా రూ.100 కోట్లు ఆదా అవుతుందని కంపెనీ వెల్లడించింది. ఈ అంశాన్ని ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ సోషల్ మీడియా ప్లాట్ఫామ్లో ఒక పోస్ట్లో తెలిపారు. ఇన్-హౌస్ ఓలా మ్యాప్స్ సేవకు మారడం ద్వారా, ఈ ఖర్చు సున్నాకి తగ్గిందని పేర్కొన్నారు. ఓలా ఎలక్ట్రిక్ తన ఎలక్ట్రిక్ స్కూటర్ల కోసం సాలిడ్-స్టేట్ బ్యాటరీలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఓలా సొంత విక్రయాలను వచ్చే ఏడాది ప్రారంభం నుంచి కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్లలో ఉపయోగించుకోవచ్చని అగర్వాల్ తెలిపారు. ఇందుకోసం తమిళనాడులో కంపెనీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తోంది. గత నెలలో, ఓలా ఎలక్ట్రిక్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన సుమారు 107 శాతం పెరిగాయి. గత నెలలో కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్లలో 36,716 యూనిట్లు రిజిస్టర్ అయ్యాయి. ఈ విభాగంలో తమ వాటా దాదావు 46 శాతంగా ఉందని కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ విక్రయాలు దాదావు 57 శాతం పెరిగాయి. ఈ ఫీచర్లలో ఫైండ్ మై స్కూటర్ మరియు వెకేషన్ మోడ్ ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ని సాఫ్ట్వేర్ అప్డేట్ కోసం సర్వీస్ సెంటర్కు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. కస్టమర్ ఎలక్ట్రిక్ స్కూటర్ని ఎక్కువ కాలం ఉపయోగించనప్పుడు వెకేషన్ మోడ్ యాక్టివేట్ అవుతుంది.

## నివేదికను హిండెన్బర్గ్ ముందే లీక్

**● క్లయింట్లు లాభాల్లో వాటా తీసుకుందంటూ**
**● అదానీ గ్రూప్ ఆరోపణలు**

డిల్లీ: అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ రూపొందించిన నివేదికను అమెరికా షార్ట్సెల్లర్ హిండెన్బర్గ్ ముందే తమ క్లయింట్లతో పంచుకుందని సెబీ ఆరోపించింది. నివేదిక విడుదల తర్వాత ఆయా క్లయింట్లు షార్ట్ పొజిషన్ల ద్వారా ఆర్జించిన లాభాల్లో వాటా తీసుకుందని పేర్కొంది. కింగ్డన్ అనే అమెరికా హెడ్జ్ ఫండ్ మేనేజర్తో హిండెన్బర్గ్ అనుబంధం 2022 చివర్లోనే మొదలైందని.. అంటే నివేదికకు ముందు ఇది జరిగిందని 46 పేజీల నోటీసులో సెబీ ఆరోపించింది. నివేదికను అధికారికంగా విడుదల చేయడానికి రెండు నెలల ముందే కింగ్డన్తో పంచుకున్నట్లు తెలిపింది. వాటి ఆధారంగా అదానీ కంపెనీల షేర్లలో కింగ్డన్ షార్ట్ పొజిషన్లు తీసుకున్నట్లు పేర్కొంది. హిండెన్బర్గ్ ) నివేదిక విడుదల చేశాక షేర్ల విలువ పతనమైందని.. ఆ పొజిషన్లను వదిలించుకోవడం ద్వారా కింగ్డన్ సొమ్ము చేసుకుందని వివరించింది. ఈ లాభాల్లో నుంచి 30 శాతం ఇచ్చేలా కింగ్డన్తో హిండెన్బర్గ్ ఒప్పందం చేసుకున్నట్లు ఆరోపించింది. కానీ, లాభాలను బదిలీ చేయడంలో ఆలస్యం కావటంతో దాన్ని తర్వాత 25 శాతానికి తగ్గించినట్లు పేర్కొంది. సెబీ నోటీసులను హిండెన్బర్గ్ అర్థంలేనివిగా కొట్టిపారేసిన విషయం తెలిసిందే. కేవలం తమను బెదిరించడానికే నోటీసులు జారీ చేసిందని ఆరోపించింది.

## నేపాల్‌ను ముంచెత్తిన వరదలు : ఒక నెలలోపే నమోదైన 47 మరణాలు



ఖాట్మండ్ : నేపాల్ను వరదలు ముంచెత్తాయి. నేపాల్లో ఒక నెలలోపే 47 మరణాలు నమోదయ్యాయి. వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు దేశవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి, నేపాల్ హోం మంత్రిత్వ శాఖ ప్రకారం ప్రాణనష్టంతో పాటు గణనీయ ఆస్తి నష్టం వాటిల్లింది. శుక్రవారం జరిగిన జాతీయ అసెంబ్లీ సమావేశంలో మంత్రి డోల్ ప్రసాద్ ఆర్యల్.. వరదల వల్ల సంభవించిన నష్టం గురించి వివరించారు. సమావేశంలో సామాజిక భద్రతా మంత్రి డోల్ ప్రసాద్ ఆర్యల్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు మొత్తం 55 వరద సంఘటనలు నమోదయ్యాయి. ఇందులో 4 మంది మరణించారు. ఒకరు వరదలో కొట్టుకుపోగా ఇద్దరు గాయపడ్డారు, కొండచరియలు విరిగిపడటంతో 24 మంది వ్యక్తులు మరణించారు. 46 మంది గాయపడ్డారు. 36 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి, దేశంలోని 32 జిల్లాలు ప్రభావితమయ్యాయని మంత్రి తెలిపారు. ఉప ప్రధాని, హోం మంత్రి రబీ లామిచానే తరవున మంత్రి ఆర్యల్ సమాధానమిస్తూ, నష్టం వివరాలను ఫెడరల్ పార్లమెంట్ ఎగువ సభకు తెలియజేశారు. నేపాల్లో రుతుపవనాల కాలం సాధారణంగా జూన్ 13న ప్రారంభమై సెప్టెంబర్ 23న ముగుస్తుంది. గత సంవత్సరం, ఇది సాధారణం కంటే ఒక రోజు ఆలస్యంగా జూన్ 14న ప్రారంభమైంది. నేపాల్లో వార్షిక ప్రాతిపదికన వర్షాకాలంలో కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా ప్రతి సంవత్సరం చాలా మంది చనిపోతున్నారని తెలిసిందే. ఖాట్మండు, భక్తపూర్, లలిత్పూర్ జిల్లాలను కలిగి ఉన్న ఖాట్మండు లోయలో వరదల కారణంగా కొండచరియలు విరిగిపడిన సంఘటనలు ఎక్కువగా జరుగుతాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దేశంలోని ప్రధాన నదులు పొంగిపొర్లుతున్నాయి. నేపాల్ రాజధాని ఖాట్మండులో వర్షం కొనసాగుతోంది. భారీ వర్షాల కారణంగా నగరంలోని చాలా ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఆ తర్వాత ఇక్కడ వర్షం మొదలైంది. నేపాల్లో వచ్చే మూడు నెలల పాటు రుతుపవనాల వర్షాలు కురుస్తాయి. దీని కారణంగా లోతట్టు ప్రాంతాలు, మురికివాడల్లో నివసించే ప్రజల ముందు అనేక రకాల సవాళ్లు తలెత్తుతున్నాయి.

# ఆరంభమైన జగన్నాథుని రథోత్సవం

- కనులపండువగా మారిన పూరీ వీధులు
- ఒడిశాతోపాటు దేశ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
- జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో మార్మోగుతున్న పూరీ
- ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ రఘుబర్దాస్, సీఎం మోహన్ చరణ్ మాంఝి



భువనేశ్వర్: ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రథయాత్ర కనులపండువగా జరుగుతోంది. ఒడిశాతోపాటు దేశ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పూరీ ఆలయానికి తరలివస్తున్నారు. జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో పూరీ విధులన్నీ మార్మోగుతున్నాయి. 53 ఏళ్ల తరువాత పూరీ జగన్నాథుడి రథయాత్ర రెండు రోజులపాటు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున రత్నసింహాసనంపై చతుర్థామూర్తులు కొలువు దీరారు. అనంతరం జగన్నాథుడిని అలంకరించారు. మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాల వల్లభ సేవల తర్వాత 10 గంటలకు నేత్రోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్దేవ్ రథాలపై చెరాపహరా చేశారు. సాయంత్రం 4 గంటలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టి 5 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథం లాగారు. తర్వాత దేవీ సుభద్ర దర్పదళన్ అనంతరం పురుషోత్తముని నందిఘోష్ రథం తల్లి సన్నిధి వెళ్లింది. యాత్రను విజయవంతం చేయడానికి ఒడిశా సర్కార్ ఘన ఏర్పాట్లు చేసింది.

**తొలిసారి రాష్ట్రపతి రాక..**

ఒడిశాలో ఏటా జరువుకునే పూరీ రథయాత్రకు రాష్ట్రపతులెవరూ ఇప్పటి వరకు రాలేదు. తొలిసారిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. గవర్నర్ రఘుబర్దాస్తో కలిసి రాష్ట్రపతి సుభద్రమ్మ రథం లాగారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు రథోత్సవానికి హాజరయ్యారు. కాగా రాష్ట్రపతి స్వరాష్ట్రం ఒడిశానే కావడం విశేషం. పూరీ వీధుల్లో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నాయి. మూడంచెల భద్రత నడుమ బలగాలు గస్తీ కాస్తున్నాయి. జగన్నాథుని విగ్రహం మార్చారు జగన్నాథుని ఆలయంలో 12 సంవత్సరాల తర్వాత స్వామివారి విగ్రహాలను మార్చారు. ఆ తర్వాత చెక్క విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. దేవుడి విగ్రహాలను మార్చే సమయంలో నగరంలో కరెంటు నిలిచిపోయింది. ఈ కాలంలో కేవలం పూజారి మాత్రమే ఆలయంలోకి ప్రవేశిస్తారు.

ఇవాళ్టి ఘట్టానికి మరో విశిష్టత కూడా ఉంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పూరీ జగన్నాథస్వామి రథోత్సవానికి హాజరవడమే కాదు, రథం కూడా లాగారు. ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్ తో కలిసి ఆమె సుభద్ర దర్పళదస్ రథం లాగారు. 1971 తర్వాత తొలిసారిగా ఒకే రోజున పూరీ జగన్నాథుడి నవయవ్వన దర్శనం, నేత్రోత్సవం, రథయాత్ర చేపట్టడం మరో విశేషం.

# వివిధ రంగాల ప్రతినిధులతో ఆర్థికమంత్రి భేటీ



- వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌లో పలు సూచనలు
- 23న ప్రవేశపెట్టబోతున్న నిర్మలా సీతారాం
- 'భవిష్యత్ దృష్టి'తో అనేక చారిత్రాత్మక చర్యలు, ప్రధాన ఆర్థిక నిర్ణయాలు

న్యూఢిల్లీ... కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ తయారీ ప్రక్రియలో భాగంగా పరిశ్రమలు, సామాజిక రంగ ప్రతినిధులతో సహా వివిధ రంగాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. నిర్మలా సీతారామన్ వరుసగా ఏడో సారి తన బడ్జెట్ ను జూలై 23న ప్రవేశపెట్టబోతున్నారు. 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్ గా చేయాలని ప్రధాని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్గాన్ని సెట్ చేయడానికి బడ్జెట్ లో అవసరమైన కేటాయింపులు జరగనున్నాయి. గత నెలలో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రాబోయే బడ్జెట్ సెషన్లో అనేక చారిత్రాత్మక చర్యలు, ప్రధాన ఆర్థిక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు.

18వ లోక్సభ తర్వాత పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి తన మొదటి ప్రసంగంలో ప్రధానంగా భవిష్యత్ దృ‌ష్టికి అవసరమైన సమర్థవంతమైన విధానాలను ఈ ప్రభుత్వం తీసుకోబోతోందని వివరించారు. ఇందులో ప్రధాన ఆర్థిక, సామాజిక నిర్ణయాలతో పాటు అనేక చారిత్రాత్మక చర్యలు కూడా కనిపిస్తాయని ముర్ము పేర్కొన్నారు. 2024-25కి సంబంధించిన ప్రీ-బడ్జెట్ సంప్రదింపులు జూన్ 19 నుంచి ప్రారంభమై జూలై 5, 2024న ముగిశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

సంప్రదింపుల సమయంలో, నిపుణులు, రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ ఆర్థికవేత్తలతో సహా 10 సంఘాల సమూహాలలో 120 కంటే ఎక్కువ మంది ఆహ్వానితులు పాల్గొన్నారు. వీరిలో వర్తక సంఘాలు, విద్య ఆరోగ్య రంగం, ఉపాధి నైపుణ్యం, ఎంఎస్ఎంఈ , వాణిజ్యం సేవలు, పరిశ్రమ, ఆర్థికవేత్తలు, ఆర్థిక రంగం మూలధన మార్కెట్లు, అలాగే, మౌలిక సదుపాయాలు, ఇంధనం, పట్టణ రంగానికి సంబంధించిన ఎక్స్ పర్ట్స సమావేశాలలో పాల్గొన్నారు. ఆర్థిక మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక కార్యదర్శి, టివి సోమనాథన్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్, డిపామ్ కార్యదర్శి తుహిన్ కె పాండే, ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి, రెవెన్యూ కార్యదర్శి, సంజయ్ మల్హోత్రా తదితరులు ఉన్నారు. సంప్రదింపుల సమయంలో, విలువైన సూచనలను పంచుకున్నందుకు పాల్గొనేవారికి సీతారామన్ కృతజ్ఞతలు తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్ను సిద్ధం చేసేటప్పుడు వారి సూచనలను జాగ్రత్తగా పరిశీలించి, పరిశీలిస్తామని నిపుణులు,ఈ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# వైద్యం కోసం ప్రజలు ఎక్కడికీ వెళ్లక్కర్లే

- రెండోరోజూ జమ్మూకశ్మీర్ పర్యటనలో నడ్డా
- జమ్మూలోని ప్రసిద్ధ శ్రీ రఘునాథ్జీ ఆలయాన్ని సందర్శించుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు
- ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) సందర్శన
- పాశ్చాత్య దేశాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ భారతీయ వైద్యులపైనే ఎక్కువగా ఆధారపడి ఉందని వ్యాఖ్య



జమ్మూ... కేంద్ర ఆరోగ్య మంత్రి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం రెండవ రోజు జమ్మూకశ్మీర్ పర్యటనలో ఉన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ నేతలు పార్టీ రోడ్మ్యాప్ను సిద్ధం చేసే పనిలో పడ్డారు. తన పర్యటనలో తొలిరోజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ జమ్మూ కాశ్మీర్తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ముఖర్జీ తన జీవితాన్ని భారత్ మాతా కీ జై ఆలోచనకు అంకితం చేశారు. ఆదివారం నడ్డా జమ్మూలోని ప్రసిద్ధ శ్రీ రఘునాథ్జీ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఉత్తర భారతదేశంలోని గొప్ప దేవాలయాలలో ఒకటైన ఈ ఆలయం విశిష్టమైన శిల్పకళ మరియు అతీంద్రియ ఆధ్యాత్మికతకు కేంద్రంగా ఉందని ఆయన అన్నారు. దీని తర్వాత కేంద్ర మంత్రి జమ్మూ ఎయిమ్స్ చూసేందుకు వచ్చారు. జమ్మూలోని విజయపూర్లో ఉన్న ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

భారతీయ వైద్యులు తమ నైపుణ్యం, నైపుణ్యంతో ప్రపంచ వ్యాప్తంగా తమదైన ముద్ర వేశారని కేంద్ర ఆరోగ్య మంత్రి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య దేశాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ భారతీయ వైద్యులపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. దేశ సేవ పట్ల మన వైద్యులు చూపుతున్న అచంచలమైన అంకితభావాన్ని అభినందిస్తున్నాం. గతంలో సౌకర్యాలు, విద్య లేమి కారణంగా వైద్యులు భారత్ను విడిచి వెళ్లే పరిస్థితి ఉండేది. అయితే.. నేడు మనకు 22 ఎయిమ్స్ ఉన్నాయి. ఇవి ప్రపంచ స్థాయి సౌకర్యాలు.. మౌలిక సదుపాయాలను కలిగి ఉన్నాయి. మన ఆరోగ్య సంరక్షణ దృ‌శ్యాన్ని మారుస్తున్నాయి. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ ప్రజలు చికిత్స కోసం పీజీఐ చండీగఢ్, అమృతసర్ లేదా ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదు. అని ఆయన వ్యాఖ్యానించారు. ఫిబ్రవరిలో జమ్మూలోని ఎయిమ్స్ను ప్రధాని మోడీ ప్రారంభించారని జేపీ నడ్డా తెలిపారు. ఎయిమ్స్ జమ్మూ భారతదేశంలోని అత్యుత్తమ సంస్థల్లో ఒకటిగా మారిందని తెలిపారు. ఇందులోని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, పరికరాలు, ఉపకరణాలు, లాజిస్టిక్లు ప్రపంచ స్థాయికి చేరుకున్నాయని, త్వరలో ఇక్కడ ఓపీడీ ప్రారంభమవుతుందని చెప్పారు. మరింత మంది అధ్యాపకులను ఇక్కడికి తీసు కొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు ఇక్కడికి వచ్చిన అధ్యాపకులు భారతదేశంలోనే అత్యుత్తమ అధ్యాపకులని కొనియాడారు.

# తెలంగాణలో టీడీపీకి పునర్ వైభవం తీసుకువస్తా

- విద్యావంతులైన యువతకు బాధ్యతలు అప్పగిస్తా
- సీఎం రేవంత్ రెడ్డితో పరిష్కారం దిశగా చర్చలు జరిగాయి
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్టీఆర్ భవన్కు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టీటీడీపీ క్యాడర్ తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తాని.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు ఫలప్రదంగా జరిగాయన్నారు. విభజన వలన కంటే.. జగన్ పాలనతో ఏపీ ఎక్కువ నష్టపోయిందని, ఏపీలో కూటమి రాకపోయి ఉంటే.. తెలంగాణకు ఆంధ్రకు వంద శాతం తేడా ఉండేదన్నారు. తెలంగాణలో యువతకు, చదువుకున్న వారికి నాయకత్వం అప్పగిస్తామని, తెలంగాణ గడ్డపైనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒకస్థాయికి వచ్చేసిందని, తలసారి ఆదాయంలో తెలంగాణ.. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర కంటే ముందుందన్నారు. తెలంగాణను తర్వాత స్థాయికి తీసుకెళ్ళటానికి ఇక్కడ నాయకులకు అవకాశముందన్నారు. ఆంధ్రప్రదేశ్ను ఇబ్బందుల నుంచి గట్టెకించే బాధ్యత తనదన్నారు. పక్క రాష్ట్రంతో గొడవలు పెట్టుకుంటే.. అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకుందామని, రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు తనకు తెలుసునని చంద్రబాబు అన్నారు. విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, అభివృద్ధి కోసం ఐక్యమత్యంతో పని చేద్దామని సూచించారు. తెలంగాణ గడ్డపై టీడీపీకి పునర్వైభవం వస్తుందని, ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, తెలుగు జాతి అనేక సంక్షోభాలు ఎదుర్కొందన్నారు. టీడీపీ కూడా రాజకీయంగా అనేక సంక్షోభాలు ఎదుర్కొందని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటూ టీడీపీ ఎదిగిందన్నారు. తెలంగాణలో అధికారం లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదని కొనియాడారు. తెలంగాణ టీడీపీ శ్రేణులు ఏపీలో తన విజయానికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీడీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల అభిమానం చూస్తుంటే తనకు ఉత్సాహం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. తనను ఏ కారణం లేకుండానే జైలులో పెట్టారని, తన కోసం హైదరాబాద్ వాసులు చేసిన ఆందోళన మరిచిపోలేనని, తనకు మద్దతుగా గచ్చిబౌలిలో నిర్వహించిన సభ మర్చిపోలేనని చంద్రబాబు అన్నారు. తన కోసం చేసిన ఆందోళనలు చూసి గర్వపడ్డానని, తన జన్మధన్యమైందని అనిపించిందని చంద్రబాబు అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందని, తెలంగాణ సీఎం రేవంత్కు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే టీడీపీ ధ్యేయమని, తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువన్నారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటేనే సమస్యల పరిష్కారం అవుతుందని, తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019 తర్వాత ఏపీలో విధ్వంసం జరిగిందని, విభజన వల్ల జరిగిన నష్టం కంటే..వైసీపీ పాలనలో జరిగిన నష్టమే చాలా ఎక్కువని చంద్రబాబు అన్నారు. ఏపీని గట్టెక్కించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఏపీలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికామని, తెలుగువారు గ్లోబల్ నాయకులుగా ఎదగాలని సూచించారు. బ్రిటన్ ఎన్నికల్లో 25 మంది భారతీయులు గెలిచారన్నారు. మోదీ వికసిత్ భారత్లో తెలుగు జాతి మొదటిస్థానంలో ఉంటుందని, 2047 నాటికి భారత్ నెంబర్ వన్గా ఎదుగుతుందని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు

# ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు..

- తాత్కాలికంగా చార్‌దామ్ యాత్ర నిలిపివేత
- ఉత్తరాఖండ్ గర్వాల్ డివిజన్‌లో కుంభవృష్టి



దేహ్రాదూన్: దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. ఉత్తరాఖండ్లోని గర్వాల్ ప్రాంతంలో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దీంతో చార్ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలీ జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు రాంనగర్లోని ఓ వంతెన కూలిపోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్ని కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

భారీగా వరద నీరు వచ్చి చేరడంతో గంగా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఆదివారం నాటికి నీటిమట్టం రిషికేశ్లోని త్రివేణి ఘాట్, గంగా హారతి ప్రాంతాల్లో ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో రాత్రివేళల్లో ఘాట్ల వద్దకు పర్యాటకులెవరూ వెళ్లొద్దని రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన దళం హెచ్చరికలు జారీ చేసింది. ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ఎస్పీ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

మరోవైపు మరో మూడు రోజుల పాటు ఉత్తరాఖండ్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ప్రధానంగా కుమాన్, చమోలి, రుద్రప్రయాగ, పౌడీ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. మరోవైపు దెహ్రాదూన్, తెహ్రీ, హరిద్వార్, ఉత్తరకాశీ ప్రాంతాల్లోనూ భారీ వర్ష సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరింది. మరోవైపు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామి శనివారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# నెతన్యాహుకు నిరసన సెగలు!

- అప్పుడే యుద్ధం ఆరంభమై తొమ్మిది నెలలు
- హమాస్ వద్ద బందీలుగా ఉన్న తమవారిని విడిపించాలని నిరసనలు
- ఇజ్రాయెల్ హైవేలను దిగ్బంధించిన నిరసనకారులు



ఇజ్రెయిల్ : హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్లో మారణహోమం సృష్టించి.. 250 మందికిపైగా పౌరులను బందీలుగా తీసుకెళ్లిన విషయం తెలిసిందే. దీంతో హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతిదాడులు చేపట్టింది. ఇలా గాజా లో యుద్ధం ప్రారంభమై నేటికి తొమ్మిది నెలలు పూర్తయ్యింది. ఈ క్రమంలోనే బందీలను విడిపించాలంటూ ఇజ్రాయెల్లో నిరసనకారులు కదం తొక్కారు. గాజాలో దశలవారీగా కాల్పుల విరమణకు మార్గం సుగమమైనట్లు కనిపిస్తోన్న వేళ.. ఈ పరిణామం చోటుచేసుకుంది. నిరసనకారులు దేశవ్యాప్తంగా హైవేలను దిగ్బంధించారు. ప్రజాప్రతినిధుల ఇళ్లముందు ప్రదర్శనలు నిర్వహించారు. కాల్పుల విరమణకు అంగీకరించాలని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. అక్టోబరు 7నాటి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన, బందీలుగా చిక్కుకున్నవారికి గుర్తుగా గాజా సరిహద్దు సమీపంలో 1,500 నలుపు, పసుపు రంగు బెలూన్లను ఎగురవేశారు. ఇదిలా ఉండగా.. బందీల్లో ఇప్పటివరకు 100 మందికిపైగా విడుదలయ్యారు. మరో 120 మంది అక్కడే ఉన్నారు. 40 మంది చనిపోయి ఉండొచ్చని టెల్అవీవ్ భావిస్తోంది. తమవారిని విడిపించాల్సిందిగా నెతన్యాహుపై బాధితుల కుటుంబీకులు, పౌరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో ఇప్పటివరకు 38 వేల మంది పాలస్తీనీయులు మృతి చెందినట్లు స్థానిక ఆరోగ్యశాఖ తెలిపింది. దాడులను వెంటనే ఆపాలని అనేక దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. నవంబరులో ఓసారి కాల్పుల విరమణ సాధ్యమైంది. తాజాగా అమెరికా మద్దతిస్తున్న మూడు దశల కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు సాగుతున్నాయి. గాజాలో యుద్ధాన్ని ఇజ్రాయెల్ శాశ్వతంగా ముగిస్తేనే కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరిస్తామని చెప్పిన హమాస్.. తాజాగా ఆ కీలక డిమాండ్పై వెనక్కి తగ్గింది.

# వైయస్ జయంతిలో పాల్గొననున్న సీఎం రేవంత్

- విజయవాడలో జరిగే వైయస్ వర్ధంతి కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం
- వైయస్ వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వానించిన వైయస్ షర్మిల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆంధ్రప్రదేశ్ వెళ్లనున్నారు. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ఆధ్వర్యంలో విజయవాడలో జరగనున్న వైఎస్సార్ జయంతి సభలో రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. సీఎంతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు కూడా పాల్గొనున్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం విజయవాడ సీకే కన్వెన్షన్ సెంటర్ లో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా కాంగ్రెస్ జాతీయ స్థాయి నేతలతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రముఖులను షర్మిల ఆహ్వానించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, లోక సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తోపాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను షర్మిల స్వయంగా వెళ్లి వైఎస్ ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ క్రమంలోనే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర క్యాబినెట్ మంత్రుల వద్దకు షర్మిల స్వయంగా వెళ్లి ఆహ్వానాన్ని అందించారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు విజయవాడలో జరిగే వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొనున్నారు.

# త్వరలో తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు

- రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు షురూ
- సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది
- మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డులకు సంబంధించి మార్పులు చేర్పులకు అవకాశం కల్పించింది. శనివారం నుంచి ఎడిట్ ఆప్షన్ను ఎనేబుల్ చేసింది. మరోవైపు, ఎన్నికల కోడ్ ముగియడంతో కొత్త రేషన్ కార్డుల జారీపైనా కసరత్తు చేస్తోంది. త్వరలోనే అర్హులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు కావాలనుకునే వారు మీ సేవా కేంద్రాల్లో చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేరు మార్పులతో పాటు ఇప్పటివరకూ అందులో పేర్లు లేని వారు సైతం ఎంట్రీ చేసుకోవచ్చు. మార్పులు, సవరణల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు సమర్పించాలి. వివరాల పరిశీలన అనంతరం రేషన్ కార్డుల్లో మార్పులు చేస్తారు. కొత్త రేషన్ కార్డులపై కీలక అప్ డేట్ రాష్ట్రంలో ప్రతీ ప్రభుత్వ పథకం లబ్ధి పొందేందుకు రేషన్ కార్డులనే ప్రామాణికంగా తీసుకుంటోన్న క్రమంలో చాలా మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. వీరికి త్వరలోనే కార్డులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల కోడ్ కారణంగా ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఇప్పుడు కోడ్ ముగియడంతో కొత్త కార్డుల జారీకి సర్కారు సిద్ధమవుతోంది. పాత వాటి స్థానంలో కొత్త రూపంలో కార్డులు అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులుండగా.. మరో 10 లక్షల కుటుంబాల నుంచి కొత్త వాటికి అప్లికేషన్స్ వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

**అప్పుడు అలా.. :** ఉమ్మడి రాష్ట్రంలో ఓ చిన్న పుస్తకం తరహాలో రేషన్ కార్డులు ఉండేవి. కుటుంబ యజమాని పేరుతో కార్డు జారీ చేయగా.. అందులో కుటుంబ సభ్యుల ఫోటో, పూర్తి వివరాలు ఉండేవి. ఆ తర్వాత వీటి స్థానంలో రైతు బంధు పాస్ బుక్ సైజులో రేషన్ కార్డులు అందించగా.. ఇందులో ముందువైపు కుటుంబ సభ్యుల ఫోటో, వివరాలు ఉండేవి. వెనుక వైపు అడ్రస్, ఇతర వివరాలు పొందుపరిచేవారు. ఆ తర్వాత ఆహార భద్రత కార్డులు జారీ చేశారు. సింగిల్ కార్డులో యజమాని, కుటుంబ సభ్యుల ఫోటో లేకుండా.. కార్డుదారు, కుటుంబ సభ్యులు, రేషన్ షాప్ వివరాలు మాత్రమే కార్డులో ముద్రించేవారు. ఇప్పుడు తాజాగా, కొత్త తరహాలో రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీపై అప్ డేట్ ఇవ్వనుండగా.. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుల కోసం తెల్లకాగితంపై ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. కుటుంబ సభ్యుల వివరాలు సైతం పొందుపర్చేందుకు వారు కూడా అలానే అప్లికేషన్స్ సమర్పించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో
# సమాజంలో మార్పు

- తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరిది
- ఇస్కాన్ టెంపుల్ వద్ద జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరిదని సీఎం రేవంతడ్డి అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రను ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. సర్వమతాలకు ప్రాధాన్యం ఇస్తాం. అన్ని మతాలకు చెందిన భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత. రాష్ట్రం శాంతి సౌఖ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఈ యాత్ర ద్వారా భగవంతుడిని కోరుకుంటున్నా. మానవ సేవే మాధవ సేవ అనే సూక్తితో మా ప్రభుత్వం పని చేస్తుంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు వస్తుంది అని రేవంతడ్డి అన్నారు.



# తితిదేలో అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ

● పరిపాలనా భవనంలో విజిలెన్స్ సోదాలు..
● విజిలెన్స్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో విచారణలు

తిరుపతి: గత ఐదేళ్లలో తితిదేలో చోటు చేసుకున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కొనసాగుతోంది. 40 మంది అధికారులతో కూడిన ప్రత్యేక బృఎందం తితిదేలో సోదాలు చేపట్టింది. విజిలెన్స్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో తితిదేలోని వివిధ విభాగాల్లో అక్రమాలపై ఆరా తీస్తున్నారు. మరో పది రోజుల పాటు విచారణ కొనసాగే అవకాశముంది. తితిదే పరిపాలనా భవనంలో వివిధ శాఖల దస్త్రాలను పరిశీలించడంతో పాటు స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. తితిదేలో అక్రమాలపై విచారణ నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులను భాజపా నేత నవీన్ కుమార్ రెడ్డి కలిశారు. వైకాపా పాలనలో తితిదేలో చోటు చేసుకున్న అక్రమాలపై తన వద్ద ఉన్న ఆధారాలను ఆయన విజిలెన్స్ అధికారులకు అందజేశారు. తితిదే గత ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిల హయాంలో నిబంధనలను అతిక్రమించి నిధుల కేటాయించడం, ఇంజినీరింగ్ పనులు చేపట్టడంపై విజిలెన్స్ అధికారులు కూపీ లాగుతున్నారు. శ్రీవాణి టికెట్ల కేటాయింపుతో పాటు ఆ ట్రస్టు ద్వారా వచ్చిన నిధుల వినియోగంపైనా ఆరాతీస్తున్నారు. మొత్తంగా వైకాపా హయాంలో తితిదేలో సాగిన అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు రాష్ట్ర స్థాయి విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగం పది రోజులుగా విస్తృఎతంగా తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే ఓ దఫా తనిఖీల్లో కొంత సమాచారం రాబట్టింది. రెండు రోజుల పాటు తిరుమలలోని పలు విభాగాల నుంచి వివరాలు సేకరించిన అధికారులు.. తిరుపతిలోని ప్రధాన కార్యాలయంతో పాటు ప్రింటింగ్ ప్రెస్లోని రికార్డులను పరిశీలించారు.

# ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తాం.. అన్నారుగా

● పులివెందులలో జగన్ నిర్మించిన ఇళ్లు ఎన్ని? ● ఇళ్ల మాటున విధేయులు రూ. కోట్లు మింగేశారంటూ ఆరోపణలు ● పేదలకు అప్పులు మిగిల్చిన పెద్దలంటున్న టిడిపి శ్రేణులు ● దాదాపు రూ. 200 కోట్లు కరిగిపోయాయని ఫిర్యాదులు ● దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలంటున్న నేతలు ● ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ?

పులివెందుల.. టీడీపీ అధినేతఎన్. చంద్రబాబు ప్రాతినిధ్యం వహించిన కుప్పం నియోజకవర్గాన్ని గత ప్రభుత్వంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ద్వారా వైఎస్. జగన్ టార్గెట్ చేశారు రాష్ట్రంలో అధికారం మారింది. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీ.టెక్ రవి ద్వారా పులివెందులపై సీఎం ఎన్. చంద్రబాబు ఫోకస్ పెట్టారు ఊర్లు అన్నారు. కాలనీ కారు కదా.. వీధి కూడా నిర్మాణం కాలేదు. అనుకూలయైన వారికి బిల్లులు చెల్లింపులో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వేల సంఖ్యలో చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో కనీసం వంద ఇళ్ళు కూడా పూర్తి చేయలేదు. దాదావు రూ. 200 కోట్లు కరిగిపోయాయి. దీనిపై ఫిర్యాదు అందుకున్న ఈ వ్యవహారంలో నిగ్గు తేల్చాలని సీఎం చంద్రబాబు స్పందించిన తీరు వెనక అసలు కథేమిటి?గత ప్రభుత్వ కాలంలో జరిగిన అక్రమాలపై సీఎం ఎన్. చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం దృఎష్టి పెట్టింది. ఇప్పటికే అనేక శాఖల్లో సాగించిన అక్రమాలు వెలుగులోకి తీసుకుని వస్తోంది. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారందరి తోపాటు వారికి సారధ్యం వహించిన మాజీ సీఎం వైఎస్. జగన్ పైనే నేరుగా



ఫోకస్ పెట్టారు. పులివెందులలో జగనన్న మెగా లే అవుట్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశించారు. కాగా, అధికారం కోల్పోయిన తరువాత రెండోసారి పులివెందులకు చేరుకునేలోపే మాజీ సీఎం వైఎస్. జగన్ కు సీఎం ఎన్. చంద్రబాబు షాక్ ఇచ్చారని భావిస్తున్నారు. కాంట్రాక్టర్ అవతారమెత్తిన మాజీ ఎమ్మెల్యేతో పాటు కొందరు అధికారులు కూడా ఇందులో చిక్కుకునే అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు.ఇళ్లు కాదు. ఊళ్లు నిర్మిస్తాం మాటను సొంత ఊరిలోనే మాజీ సీఎం వైఎస్. జగన్ సాకారం చేసుకోలేకపోయారు. దీనిని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసింది. పులివెందులలో ఇళ్లు నిర్మించకుండానే రూ. 64 కోట్లు చెల్లించారు. ఈ వ్యవహారంపై పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఫిర్యాదు నేపథ్యంలో సీఎం ఎన్. చంద్రబాబునాయుడు విచారణకు ఆదేశించారు. క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఇందుకు ప్రధాన కారణం తమ పార్టీకి అనుకూలమైన వారు ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి ద్వారాలు తెరిచింది. స్థలాల కేటాయింపు నుంచి, ఇళ్ల మంజూరు, నిర్మాణం, కాంట్రాక్టర్లకు అప్పగించే సాగించిన అక్రమాలను టీడీపీ ప్రభుత్వం వెలుగులోకి తెస్తోంది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నవైఎస్. జగన్ సీఎం హోదాలో 2021 డిసెంబర్ 25వ తేదీ క్రిస్మస్ పర్వదినం రోజు 8,400 జగనన్న మెగా లేఅవుట్ కు పునాది వేశారు. లబ్ధిదారులకు పట్టాలు కూడా పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని పేదలకు ఇళ్ల నిర్మాణంతో పాటు ఆధునిక వసతులు కల్పించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో ఇళ్ల నిర్మాణాలకు అప్పటి సీఎం వైఎస్. జగన్ సారధ్యంలోని ప్రభుత్వం లబ్ధిదారులకు మూడు ప్రత్యామ్నాయాలు చూపించారు. కోర్టు కేసుల కారణంగా గత ఏడాది పట్టాలు ఇవ్వలేకపోయాను. క్రిస్మస్ రోజు పంపిణీ చేయడం ఆనందంగా ఉంది అని మాజీ సీఎం వైఎస్. జగన్ వ్యాఖ్యానించారు. చిరునవ్వులతో ఆప్యాయత కురిపించి, ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుని చూసుకునే పులివెందుల ప్రజలకు ఎంత చేసినా తక్కువే అని భావోద్వేగానికి కూడా గురయ్యారు. 1.లబ్ధిదారులు తమ ఇళ్లను మోడల్ యూనిట్ ప్రకారం నిర్మించుకోవచ్చు. అంటే ప్రభుత్వమే ఇల్లు నిర్మిస్తుంది.మోడల్ హౌస్లో లివింగ్ రూం, బెడ్రూం, వరండా, కిచెన్, సింథిటిక్ వాటర్ ట్యాంక్, రెండు ట్యూబు లైట్లు, రెండు ఫ్యాన్లు, రెండు ఎల్ఈడీ బల్బులు ఉచితంగా ఇస్తారు. 2. ప్రభుత్వం నుంచి డబ్బు తీసుకుని ఇల్లు నిర్మించుకోవచ్చు. పులివెందులలో నిర్మించే మెగా లే అవుట్ కావడంతో ప్రభుత్వం ద్వారానే నిర్మించి ఇవ్వడానికి స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకున్నారు. ఇందులో తిరకాసు ఉందనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**మూడేళ్లలో 99 ఇళ్లే :**

పులివెందుల పట్టణ శివార్లలో జగనన్న హౌసింగ్ మెగా లేఅవుట్ అప్పటి సీఎం వైఎస్. జగన్ ప్రారంభించారు. 323 ఎకరాల్లో మొత్తం 8,042 మంది పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. వారిలో ముగ్గురు మహిళలకు లాంఛనంగా పట్టా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కాలనీలో రూ. 147 కోట్లతో మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నారు. ఇవన్నీ లెక్కవేస్తే, ఒక్కో లబ్ధిదారుడి పట్టా రూ. ఆరు లక్షలు విలువ చేస్తుందనడంలో సందేహం లేదు.

**అయిన వారికి పనులు :**

మెగా కాలనీలోని లబ్ధిదారుల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ వందల సంఖ్యలో ఆధార్ వివరాలు లేవని తెలిసింది. వాటిలో 6,900 ఇళ్ల పనులు కాంట్రాక్టరుకు అప్పగించారు. ఇళ్ల నిర్మాణం పనుల కాంట్రాక్టు దక్కించుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశరెడ్డికి చెందిన రాకక్రట్ సంస్థకు 4,937 ఇళ్ల నిర్మాణ పనుల బాధ్యతలు అప్పగించడంతో పాటు అ రూ. కోట్ల 84 కోట్లు బిల్లులు కూడా చెల్లించారని సమాచారం. కాగా, మూడేళ్లలో. నిర్మాణం సా...గుతూనే ఉంది. ఇన్ని రోజులు కాలగర్భంలో కలిసినా, కేవలం 99 ఇళ్లను మాత్రమే పూర్తి చేయగలిగారు.



మిగతావన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ముళ్లపొదలకు ఆవాసంగా మారిన పరిస్థితి. నిధులు మంజూరు అనంతరం పనులు చేపట్టడానికి ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను గాలికి వదిలేయడం వెనుక అధికార పార్టీ వారికి మేలు చేయడానికి మాత్రమే యత్నించారని టీడీపీ నేతలు ఆరోపించారు. అందుకు సజీవసాక్ష్యం మెగా లే అవుట్లో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోవడమే. కాలనీలోని వేలాది ఇళ్లు పునాదులు, గోడల వరకే పరిమితం అయ్యాయి. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇనుము, సిమెంట్ దశలవారీగా మంజూరు చేయాలనే నిబంధనలు కూడా తుంగలో తొక్కారని తెలిసింది. అంతేకాకుండా, గతంలో పునాదుల వరకు ఇంటి నిర్మాణానికి రూ. 53 వేలు మంజూరు చేసేవారు. కాంట్రాక్టర్ తమ వాడు కావడంతో ఆ మొత్తం రూ. 70 వేలకు పెంచారని చెబుతున్నారు. దీంతో పునాదుల వరకు నిర్మాణాలు పూర్తి చేసిన కాంట్రాక్టర్ పనులు అర్ధంతరంగా ఆపేసి, వెళ్లారని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. బిల్లుల రూపంలో రూ. 85 కోట్లు చెల్లించారని, మౌలిక సదుపాయాల కోసం రూ. వంద కోట్లు కేటాయించారు. అంటే మొత్తం మీద రూ. 200 కోట్లు ధారబోసినా వంద ఇళ్లు కూడా పూర్తి చేయని పరిస్థితి. అనంతపురం జిల్లాలో కూడా రాకక్రట్ సంస్థ ఇదే విధంగా వేలాది ఇళ్లను అర్ధంతరంగా వదలేశారని సమాచారం.

**ఫిర్యాదుతో కదిలిన డొంక :** రాష్ట్రంలో గతంలో జరిగిన అవినీతి కార్యక్రమాలను తాజాగా టీడీపీ కూటమి ప్రభుత్వం బయటపెడుతోంది. రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ సీఎం వైఎస్. జగన్ కోట పులివెందులలో అనేక అక్రమాలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రెండు రోజుల క్రితం లేఖ ద్వారా సీఎం ఎన్. చంద్రబాబునాయుడుకు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా జగనన్న మెగా హౌసింగ్ లేఅవుట్లో అనర్హులకు, లేని వారికి పట్టాలు ఇచ్చారు. పనులు చేయకుండానే రూ. దాదావు 200 కోట్ల వరకు స్వాహా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో సీరియస్ గా స్పందించిన సీఎం ఎన్. చంద్రబాబు విచారణకు ఆదేశించడంతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం పులివెందులలో ఎలాంటి మలుపు తిరుగుతుంది? అనంతపురం జల్లా రాప్తాడు వరకు వ్యాపించిని పులివెందుల ప్రకంపనలు ఎవరిని చుట్టుముడతాయి. ఈ పాపంలో బలయ్యే అధికారులు ఎవరు? అనేది చర్చనీయాంశంగా మారింది. రానున్న కాలంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

## జగన్ అరాచకాలు అన్నిన్ని కాదయా

● ఉపాధ్యాయ వృత్తిని కించపరిచిన జగన్ ● గత పాలకుల వేధింపులు అన్నీ ఇన్నీ కావు ● అందుకే గత ప్రభుత్వాన్ని సాగనంపారు ● నాపై నా 23కేసులు పెట్టింది: హోంశాఖ మంత్రి అనిత



అనకాపల్లి: గత వైసీపీ ప్రభుత్వం లో తనపై 23కేసులు బనాయించారని హోంమంత్రి అనిత అన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేసిందని, మద్యం దుకాణాల ఎదుట వారిని కాపలాగా పెట్టారని దుయ్యబట్టారు. జగన్ అరాచకాలు భరించలేక గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులు సైతం రాజకీయాలపై దృఎష్టి పెట్టి వైసీపీని ఇంటికి సాగనంపారని చెప్పారు. ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించకుండా నాడు-నేడు పేరుతో ఇతర పనులు చేయిస్తే ఉత్తీర్ణత శాతం ఎలా పెరుగుతుందని మండిపడ్డారు. సాధారణ ఉపాధ్యాయురాలైన తనకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే సీటు ఇచ్చి ఆపై హోంమంత్రి పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పారు. తనకు ఇంతటి సముచిత స్థానం కల్పించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తండ్రిలా ఆదరించారని భావోద్వేగానికి గురయ్యారు. దేశానికి రాష్ట్రపతి అయినా ఉపాధ్యాయుడికి మొక్కాల్సిందే అని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎనలేని గౌరవం ఉన్న ఉపాధ్యాయ వృఎత్తిని వైసీపీ ప్రభుత్వం కించపరిచిందని హోంమంత్రి అనిత అన్నారు.

## అవకతవకలు బైటకు రాకూడదనే కీలక పత్రాల దగ్ధం

● పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డాక్యుమెంట్లు దగ్ధం కేసులో దర్యాప్తు ముమ్మరం ● ప్రజా దర్బార్లతో ప్రజల సమస్యలు పరిష్కారం ● 120 స్టాక్ పాయింట్ల నుంచి ఇసుకను ప్రజలకు అందిస్తాం ● మంత్రి కొల్లు రవీంద్ర



కృఎష్ణా: ప్రజాదర్బార్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో ఈరోజు(ఆదివారం) ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు ఇచ్చారు. ఈ సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు వాటిని పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృఎష్టి కి తీసుకు రావాలని కోరారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డాక్యు మెంట్లు దగ్ధం కేసు దర్యాప్తు సాగుతుందని చెప్పారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని అన్నారు. గత పాలకులు, అధికారులు కలిసి అనేక అక్రమాలు, అవకతవకలు చేశారని ఆరోపించారు. తప్పు బయట పడుతుందనే భయంతో సాక్ష్యాలు లేకుండా పత్రాలు తగుల పెట్టారని అన్నారు. రేపటి నుంచి ఉచిత ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని స్పష్టం చేశారు. 120 స్టాక్ పాయింట్ల నుంచి ఇసుకను ప్రజలకు అందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం నిధులు మళ్లించింది

● ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం
● కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



పశ్చిమగోదావరి: ఆంధ్రప్రదేశ్ అభివృఎద్ధికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. కేంద్రం కేటాయించిన నిధులను వైసీపీ ప్రభుత్వం అభివృఎద్ధి పనులకు కాకుండా, వేరే వాటికి మళ్లించారని మండిపడ్డారు. యుటిలిటీ సర్టిఫికెట్స్ ఇవ్వలేదని, తాము ఇచ్చిన డబ్బులు ఏమయ్యాయనే క్లారిటీ లేదన్నారు. కాబట్టి తాము నిధులు ఇచ్చే పరిస్థితి లేదని ఆయా శాఖల కార్యదర్శులు ఇటీవల సీఎం చంద్రబాబుకు చెప్పారని గుర్తుచేశారు. ఆయన 9 శాఖల అధికారులతో సమావేశం అయితే అందరూ ఇదే చెప్పారని.. దీనిని బట్టి గత ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మళ్లించారనే విషయాన్ని గ్రహించాలని అన్నారు.

## ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అభివృద్ధి చేయాలి

● సంబేపల్లి సర్వసభ్య సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ● దుమ్మా కొట్టిన ఎంపీటీసీ, జడ్పీటీసీలు ● ప్రజాప్రతినిధులపై తీవ్రస్థాయిలో మండిపాటు

సంబేపల్లి ... అన్నమయ్య జిల్లా రాయచోటిలోని సంబేపల్లి మండలంలో సర్వసభ్య సమావేశంలో మంత్రి మండిపల్లి రాంపప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గైర్హాజర్ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృఎద్ధికి నోచుకోని మండలం సంబేపల్లి అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 90 శాతం అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తే సంబేపల్లి మండలం మాత్రం కరువు మండలంగా ప్రకటించలేదు అని ఆరోపించారు. మండల కేంద్రాలలో ఎటువంటి పని లేకున్నా.. సర్వసభ్య సమావేశాలలో అధికారులపై పెత్తనం చెలాయించిన ప్రజాప్రతినిధులు ఇప్పుడెక్కడున్నారు అంటూ ప్రశ్నించారు. అప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ప్రభుద్దులకు సమావేశానికి రాకపోవడానికి సిగ్గుశరం ఉందా అని మంత్రి రాంపప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఇక, ఈ సమావేశం తెలుగుదేశం పార్టీ సొంత మీటింగ్ కాదు అని మంత్రి మండిపల్లి రాంపప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలం అభివృఎద్ధికి కావాల్సిన వాటి గురించి చర్చ జరగడానికే ఈ సమావేశం.. అలాంటి సమావేశానికి సిగ్గు శరంలేకుండా రాలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ



ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి మండల అభివృఎద్ధి కోసం ప్రతి ప్రజా ప్రతినిధి కృఎషి చేయాలి అని పేర్కొన్నారు. అలా చేయని యెడల ప్రజల దగ్గర అవమానాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ఉన్నప్పుడే కావాల్సిన అభివృఎద్ధి చేసుకోవడం జరుగుతుంది.. తెలుగుదేశం పార్టీని సంబేపల్లి మండల ప్రజలు ఎంతో ఆదరించారు.. ఈ ఐదేండ్లలో సంబేపల్లి మండలాన్ని అభివృఎద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణాన్ని తీర్చుకుంటాను అని మంత్రి రాంపప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

## మీరు ఏం చర్చించారు?

● ఏ సాధాంచారో ప్రజలకు చెప్పరా ● సమావేశానికి ఒక దశ దిశా లేదు ● బాబూ.. రేవంత్లపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి మండిపాటు



నెల్లూరు జిల్లా: చంద్రబాబు.. రేవంతడ్డితో ఏం చర్చించారో రాష్ట ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందన్నారు. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమాధానం చెప్పాలి. వెంకటేశ్వరస్వామి ఆస్తుల్లో తెలంగాణ వాటా కోరింది నిజామా కాదా?. ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు రూపంలో ఏపీకి పాపం తగిలింది. రాష్ట్ర విభజనకు చంద్రబాబే కారణం. ఓటుకు నోటు కేసులో దొరికిపోయి పారిపోయి వచ్చారు. ఏపీకి చెందిన ఆస్తులు వదిలేసి ఎందుకు పారిపోయి వచ్చారు. అంటూ కాకాణి నిలదీశారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్నీ ఆరంభ శూరత్వాలే. ఆయన అనుకూలం మీడియా ఆహా.. ఓహో అనడం తప్ప సాధించిన ఫలితాలు లేవు. తెలంగాణ ముఖ్యమంత్రితో సమావేశంపై ఎంతో హైప్ క్రియేట్ చేశారు. ఈ భేటీలో ఏ అంశాలపై స్పందించారో.. వేటికి పరిష్కారం లభించిందనే విషయాన్ని వెల్లడించలేదు. హైదరాబాద్ నగరాన్ని అభివృఎద్ధి చేసేందుకు కోసం ఒక ఆర్కిటెక్ మాదిరిగా చంద్రబాబును రేవంతడ్డి పిలిచినట్టుంది అంటూ కాకాణి ఎద్దేవా చేశారు.

ఈ సమావేశానికి ఒక దశ.. దిశా లేదు.. పరా డబ్బా.. పరస్పర డబ్బా తప్ప సాధించింది ఏమీ లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినేలా వీరి చర్యలు ఉన్నాయి. పోలవరానికి సంబంధించి ఐదు గ్రామాలు ఇవ్వాలని తెలంగాణ కోరినట్లు.. దానిపై చంద్రబాబు ఏమి మాట్లాడారనే విషయాన్ని వెల్లడించలేదు. తొమ్మిదేళ్లు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు పోలవరం గురించి ఆలోచించలేదు. పోలవరం ప్రాజెక్టు సంబంధించి ఆ గ్రామాలపై నిర్ణయం తీసుకుంటే భారీ తప్పిదమే అవుతుంది. అని గోవర్ధన్రెడ్డి హెచ్చరించారు.ముంపు మండలాల్లోని గ్రామాలను తెలంగాణలో విలీనం చేస్తే సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. టీటీడీలో కూడా వాటా అడిగినట్లుగా సమాచారం వచ్చింది.. దీనిని మంత్రులు ఎవరూ ఖండించలేదు. ఓటుకు నోటు కేసులో.. చిక్కుకున్న చంద్రబాబు హడావుడిగా.. అక్కడ నుంచి వచ్చేశారు.. దీనివల్ల లక్షన్నర కోట్ల మేర ఆంధ్ర రాష్ట్రానికి నష్టం కలిగింది. 9,10 షెడ్యూల్ కింద రావాల్సిన ఆస్తులు ఎన్నో ఉన్నాయి.. వీటిపై చంద్రబాబు స్పందించ లేదు అంటూ కాకాణి గోవర్ధన్రెడ్డి దుయ్యబట్టారు.

## ఏపీ సీఎంఓలో కొత్త టీం

● పేషీలోకి ఐఏఎస్ ఏవీ రాజమౌళి
● అపాయింట్ మెంట్స్ కేబినెట్ కమిటీ డిప్యూటేషన్కు సమ్మతి
● కేరళ కేడర్ అధికారి కృష్ణతేజకీ లైన్ క్లియర్



అమరావతి : సీఎం చంద్రబాబు పేషీలోకి ఉత్తరప్రదేశ్ కేడర్ కు చెందిన ఐఏఎస్ ఏవీ రాజమౌళి వస్తున్నారు. ఆయన నేడు రిపోర్ట్ చేయనున్నారు. సిఎంఓలో ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఇప్పటికే అపాయింట్ మెంట్స్ కేబినెట్ కమిటీ ఆయన డివ్యుటేషన్ కు సమ్మతి తెలిపింది. రాజమౌళితో పాటు కేరళ కేడర్ అధికారి కృఎష్ణతేజకీ కూడా లైన్ క్లియర్ అయ్యింది. ఆయన డివ్యూటేషన్ ను రేవు ఆమోదించే అవకాశం ఉంది. మూడేళ్ల పాటు ఏపీలో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. కొత్త ప్రభుత్వం రాగానే రాజమౌళిని తమ రాష్ట్రానికి కేటాయించాలంటూ డీవోపీటికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో కేంద్రం ఆయనను డివ్యుటేషన్పై పంపించేందుకు అంగీకరించింది. రాజమౌళి గత టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2019 వరకూ రాష్ట్రంలో డివ్యుటేషన్ పై పని చేశారు. రాజమౌళి రాకతో సీఎంవో అధికారులు సంఖ్య నాలుగుకు చేరింది. మరోవైపు.. డివ్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వనతితో ఏపీకి రాబోతున్నారు కృఎష్ణతేజ. కేరళ ప్రభుత్వం ఆయనను రిలీవ్ చేసేందుకు ఆమోదం తెలిపింది. కేంద్రం కూడా కృఎష్ణతేజను ఏపీకి పంపించేందుకు ఒప్పుకుంది. దీనికి సంబంధించి రేవు అపాయింట్స్ మెంట్ కమిటీ ఆమోదం తెలుపనుంది. కృఎష్ణతేజ బుధ,గురు వారాల్లో ఏపీలో రిపోర్ట్ చేస్తారు. డివ్యూటీ సీఎం కీలక అధికారిగా ఆయన కొనసాగనున్నారు.

## రాజధాని కోసం మరోమారు భూసేకరణ?

● 4,181 ఎకరాల భూమి అక్కడక్కడ సమీకరించాల్సిన పరిస్థితి ● అమరావతి భూ సమీకరణకు నేటికీ అంగీకరించని కొందరు రైతులు ● ఇప్పటికే పలు కోర్టుల్లో కేసులు ● గత ప్రభుత్వం వెనక్కు తీసుకున్న భూ సేకరణ నోటీసులు ● రైతులతో నేరుగా మాట్లాడేందుకు సిద్ధమవుతున్న మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ ● ఈ కారణంగా ఆగిపోయిన సీడ్ యాక్సెస్ రోడ్డు

అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో భూ సమీకరణ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. 4,181 ఎకరాల భూమి అక్కడక్కడ సమీకరించాల్సి ఉంది. ఈ భూముల రైతులు తమ భూమిని సమీకరణకు ఇచ్చేది లేదని, కే ంద్ర ప్రభుత్వ చట్టం ప్రకారం భూ సేకరణ నోటీసులు ఇచ్చి తీసుకోవాలని కోరుతున్నారు. ఎలాగైనా సమీకరణకు ఒప్పించి తీసుకోవాలనే ఆలోచలో ప్రభుత్వం ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 191.62 ఎకరాలను మాత్రమే సమీకరించ గలిగింది. రైతుల అంగీకరంతో భూ సమీకరణ ద్వారా ఈ భూమిని తీసుకున్నారు.

**సమీకరణకు, సేకకరణకు తేడా ఏమిటి? :** రాజధానిలో భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) ద్వారానే ఇప్పటి వరకు ప్రభుత్వం భూములు తీసుకుంది. అయితే ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, నవులూరు గ్రామాలకు చెందిన భూ సమీకరణకు తమ భూములు ఇవ్వలేమని, తమకు కొద్ది భూమి మాత్రమే ఉందని, ఈ భూమిని కూడా ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చేస్తే చాలా నష్టపోతామని చెబుతున్నారు. అందుకే తమ భూమిని భూ సేకరణ ద్వారా తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం ఇవ్వాలని వారు కోరుతున్నారు. అలా కాకుండా వారిని భూ సమీకరణకు ఒప్పించేందుకు అధికారులు సమావేవాలు పెట్టి ప్రయత్నింస్తుండటంతో వివాదమై కోర్టుల్లో కేసులు వేశారు. నేటికీ ఒక కొలిక్కి రాలేదు. ప్రధానంగా ఉండవల్లి, పెనుమాక గ్రామాలకు చెందిన రైతుల భూములు సీడ్ యాక్సెస్ రోడ్డులో ఉండటంతో రోడ్డు నిర్మాణం ఆగిపోయింది.

రాజధాని ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ జరిగిన చోట రైతులకు ప్లాట్లు కేటాయించాల్సిన ప్రాంతంలో 4,300 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఇందులో 2,680 ఎకరాలకు సంబంధించి ప్రక్రియ మొదులు పెట్టారు. ఇందులో 191.62 ఎకరాలు మాత్రమే ప్రభుత్వం సేకరించ గలిగింది. మిగిలిన 4,181 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఉండవల్లి, పెనుమాక, నవులూరు, నిడమర్రు గ్రామాలకు చెందిన 1,197.30 ఎకరాలకు సంబంధించి భూ సేకరణ కోసం 2023లో భూ సేకరణ కోసం



అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు వెనక్కు తీసుకుంది. ఈ గ్రామాల్లో 2,010 ఎకరాలు సేకరించాలని సీఆర్డీఏ కమిషనర్ సూచనల మేరకు గుంటూరు కలెక్టర్ భూ సేకరణ నోటీసు ఇచ్చిన పలు చోట్ల సమావేశాలు నిర్వహించారు. నెగోసియేషన్స్ జరిగాయి. 369.23 ఎకరాల రైతులు పూలింగ్కు భూమి ఇచ్చేందుకు అంగీకరించడంతో వారిని భూసేరణ నోటీసు నుంచి మినహా యించారు. వీరికి డబ్బులు కూడా చెల్లించారు. రోడ్ల కింద 334.95 ఎకరాలు పోయాయి. వేరు వేరు సంస్థలకు 8.40 ఎకరాలు కేటాయించారు. మిగిలిన 1,197.30 ఎకరాల భూ సేకరణ నోటీస్ను ప్రభుత్వం అప్పట్లోనే వెనక్కు తీసుకుంది. దీంతో సేకరణ జరగాలంటే తిరిగి మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తోంది. ఇప్పటికే కోర్టుల్లో కేసులు ఉన్నందున రైతులతో పూర్తిగా మాట్లాడి వారి నుంచి సమస్యలు పరిష్కరించుకుని, కోర్టు కేసులు వెనక్కు తీసుకుంటేనే రోడ్ల సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఇందుకోసం అధికారులు తమ ప్రయత్నాలు ప్రారంబించారు. అవసరమనుకుంటే రైతులతో నేరుగా మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నారని అధికార వర్గాల ద్వారా సమాచారం అందింది.

## పూరీ రథయాత్రలో అపశృతి ఒకరి మృతి

పూరీ: ఒడిశాలోని పూరీలో విశ్వప్రసిద్ధ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. రథం లాగుతుండగా తోపులాట జరగడంతో ఓ భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. దాదావు 300 మందికిపైగా స్వల్పగాయలైనట్లు సమాచారం. గాయాలపాలైన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్దేవ్ రథాలపై చెరాపహరా (బంగారు చీపురుతో రథాల ముందు ఊడ్చడం) పూర్తి చేశారు. సాయంత్రం 4 గంటలకు రథాలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టారు. అనంతరం బలభద్రుని తాళధ్వజ రథం ముందుకు కదిలింది. ఆ తర్వాత కొద్ది సేపటికే భక్తుల మధ్య తోపులాట జరిగింది.

# ఆషాడం వచ్చింది బోనం తెచ్చింది

- అంగరంగ వైభవంగా బోనాల పండుగ
- తొలి బోనంతో గోల్కొండలో ప్రారంభం



బోనాలు ఒక హిందూ పండుగ, ఇక్కడ మహాకాళి దేవిని పూజిస్తారు. ఇది వార్షిక నగరమైన హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఆషాడ మాసం వచ్చిందంటే చాలు బోనాల సందడి మొదలవుతుంది. ప్రధానంగా గ్రేటర్ నగరం కళకళలాడుతోంది అమ్మ బైలెల్లినాదే అంటూ అమ్మవారికి భక్తులు చీర, సారెలు, నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తుంటారు. ప్రతీ ఏడాది లాగే ఈ సారి కూడా హైదరాబాద్‌లో బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. గోల్కొండ కోటపై కొలువై ఉన్న జగదాంబిక ఎల్లమ్మ అమ్మవారికి కుమ్మరులు తొలిబోనంను సమర్పించడంతో బోనాల జాతర షురూ అవుతుంది. ఆగస్టు 4వ తేదీ వరకు గోల్కొండ బోనాల జాతర ఉత్సవాలు కొనసాగనున్నాయి. బోనాల ఉత్సవాలు ప్రారంభం కాగా తెల్లవారు జాము నుంచే జగదాంబ అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు.



బోనలు సాధారణంగా జూలై / ఆగస్టులో వచ్చే ఆశా మాసం సందర్భంగా జరుపుకుంటారు. పండుగ మొదటి మరియు చివరి రోజులలో యల్లమ్మ దేవత కోసం ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పండుగ ప్రతిజ్ఞ నెరవేర్చిన తరువాత దేవతకు కృాఎతజ్ఞతలు తెలువుతుంది. బోనమ్ అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది మాతృాఎదేవికి నైవేద్యం. ఇంట్లో ఉన్న జానపద ప్రజలు పాలు, బెల్లంతో పాటు నూనె మట్టి లేదా ఇత్తడి కుండలో వండుతారు, వీటిని వేప ఆకులు, పసువు మరియు వెర్మిలియన్లతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తమ తలపై మోసుకెళ్ళి, దేవాలయాల వద్ద ఉన్న మాతృాఎదేవికి గాజులు మరియు చీరలతో సహా బోనం సమర్పణ చేస్తారు. బోనలులో మైసమ్మ, పోచమ్మ, యెల్లమ్మ, డోక్కలమ్మ, పెడమ్మ, పోలరమ్మ, అంకలమ్మ, మరేమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో కాశీని ఆరాధించడం జరుగుతుంది.

## బోనలు పండుగ -ఒరిజిన్

పండుగ చరిత్ర 1813 లో హైదరాబాద్ సికింద్రాబాద్ ప్రాంతంలో ప్రారంభమైనప్పుడు, జంట నగరాల్లో ప్లేగు వ్యాధి వ్యాప్తి చెందడంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నుండి ఒక సైనిక బెటాలియన్ను ఉజ్జయినికు నియమించారు మరియు హైదరాబాద్లో ప్లేగు బెదిరింపు గురించి ఆందోళన చెందారు, సైనిక బెటాలియన్ మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినిలోని మహంకాలి ఆలయంలో మాతృాఎదేవతకు ప్రార్థనలు చేసింది, ప్రజలు అంటువ్యాధి నుండి విముక్తి పొందినట్లయితే వారు విగ్రహాన్ని వ్యవస్థాపించబోతున్నారని మహంకాలి తిరిగి సికింద్రాబాద్. మిలటరీ బెటాలియన్ ఇక్కడికి తిరిగి వచ్చి మహానకాళికి బోనలు అర్పించడం ద్వారా విగ్రహాన్ని ఏర్పాటు చేయగా మహంకాలి ఈ వ్యాధి వ్యాప్తిని నిలిపివేసినట్లు భక్తుల అభిప్రాయం.

## ఆచారం

బోనలు నగరంలోని వివిధ ప్రాంతాలలో జరుపుకుంటారు. ఆషాదం మొదటి ఆదివారం సందర్భంగా, గోల్కొండ కోట వద్ద వేడుకలు ప్రారంభమవుతాయి, తరువాత సికింద్రాబాద్లోని ఉజ్జయిని మహాకాళి ఆలయం మరియు రెండవ ఆదివారం బాల్కంపేటలోని బాల్కంపేట యెల్లమ్మ ఆలయం, మరియు మూడవ ఆదివారం, చిల్కల్గూడ సమీపంలోని పోచమ్మ మరియు కట్టా మైసమ్మ ఆలయం మరియు లాల్ దార్వ్జారి ఆలయంలో హైదరాబాద్ ఓల్డ్ సిటీలో. హరిబౌలిలోని అక్కన్న మదన్నా ఆలయం, షా అలీ బండాలోని ముత్యలమ్మ ఆలయం వంటి ఇతర దేవాలయాలు బోనాలు జరుపుకునే ప్రసిద్ధ వేదికలు. లక్షల మంది భక్తులు మహంకలికి నమస్కారం చేయడానికి దేవాలయాలకు వస్తారు.



ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ చీరలో ఆభరణాలు మరియు ఇతర ఉపకరణాలతో దుస్తులు ధరిస్తారు.

టీనేజ్ గర్ల్స్ వేషధారణ యొక్క సాంప్రదాయ కృాఎపను ప్రతిబింబించేలా హాఫ్-చీరలను ఆభరణాలతో అలంకరిస్తారు. కొంతమంది మహిళలు దేవత గౌరవార్థం డ్రమ్స్ చేసిన లయబద్ధమైన బీట్లకు బ్యాలెన్సింగ్ కుండలతో నృాఎత్యం చేసే జాడను ఎదుర్కొంటారు. ఈ పండుగ గోల్కొండలో ప్రారంభమవుతుంది, బోనలు మోసే స్త్రీలు మాతృాఎదేవత యొక్క ఆత్మను కలిగి ఉన్నారని నమ్ముతారు, మరియు వారు దేవాలయానికి చేరుకున్నప్పుడు, ప్రజలు ఆత్మను శాంతింపచేయడానికి వారి కాళ్ళపై నీరు చల్లుతారు, ఇది దూకుడుగా భావిస్తారు. భక్తులు తోటేలును అందిస్తారు. ఇవి చిన్న, రంగురంగుల కాగితపు నిర్మాణాలు, వీటిని కర్రలచే మద్దతు ఇస్తారు గౌరవ చిహ్నంగా అందిస్తారు.

## పోతురాజు


పోతురాజు, మాతృాఎదేవత యొక్క సోదరుడిగా పరిగణించబడ్డాడు, అతను కేవలం శరీరంతో మరియు బాగా నిర్మించిన వ్యక్తి చేత ప్రాతినిధ్యం వహిస్తాడు, అతను చిన్నగా గట్టిగా కప్పబడిన ఎర్రటి ధోటి మరియు చీలమండల దగ్గర గంటలను ధరిస్తాడు మరియు అతని శరీరంపై పసువును వర్తిస్తాడు, అతని నుదిటిపై సింధూరం సహా. పోతురాజు అద్భుతమైన డ్రమ్స్కు నృాఎత్యం చేస్తాడు మరియు ఊరేగింపు అయిన పలహారం బండికి దగ్గరగా నృాఎత్యం చేస్తాడు.

## విందు

బోనలు ఒక పండుగ, ఇక్కడ మాతృాఎదేవికి దైవ ప్రసాదం ఉంది కుటుంబాలు కూడా ఈ సమర్పణలను ఇతర కుటుంబ సభ్యులు మరియు అతిథులతో పంచుకుంటాయి. అసలు పండుగ మరుసటి రోజు ఉదయం తర్వాత రంగం, లేదా పెర్ఫార్మింగ్ ది ఒరాకిల్ జరుగుతుంది. ఒక స్త్రీ మహంకాళి దేవతను తనపైకి ఆహ్వానించి ఈ ఆచారం చేస్తుంది. భక్తులు భవిష్యత్తు గురించి సమాచారం అడిగినప్పుడు మరుసటి సంవత్సరం ఆమె ముందే చెబుతుంది.

## ఘటం

ఘటం ఒక రాగి కుండను సూచిస్తుంది, ఇది తల్లి దేవత రూపంలో అలంకరించబడి పూజారి చేత తీసుకువెళ్ళబడి, సాంప్రదాయ ధోతిని అలంకరిస్తుంది మరియు అతని శరీరం పూర్తిగా పసువు రంగులో ఉంటుంది. పండుగ మొదటి రోజు నుండి చివరి రోజు వరకు నీటిలో మునిగిపోయినప్పుడు ఘటం ఊరేగింపు గా తీసుకుంటారు. ఘటం డ్రమ్స్తో పాటు వస్తుంది. సాధారణంగా హరిబౌలిలోని అక్కన్న మదన్నా ఆలయానికి చెందిన ఘటం ఊరేగింపు కు నాయకత్వం వహిస్తుంది, ఏనుగు లోపలికి ఎక్కిన గుర్రాలు మరియు మోడళ్లతో పాటు అక్కన్న మరియు మదన్నలను వర్ణిస్తుంది. ఇది నాయపుల్ వద్ద ఘటమ్స్ నిమజ్జనం చేసిన తరువాత సాయంత్రం మెరిసే ఊరేగింపుగా ముగుస్తుంది. జంట నగరాల్లోని మహాకాళిలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాల నుండి ఘటమ్లు ఇక్కడ సమావేశమవుతారు.



విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181

## గోల్కొండలో ఆషాఢం బోనాల సందడి



గోల్కొండలోని జగదాంబికా అమ్మవారి ఆలయం వద్ద బోనాల సందడి నెలకొంది. మహిళలు పెద్దఎత్తున బోనాలతో అక్కడికి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. డప్పు చప్పుళ్లు, తీన్మార్ దరువులతో ఆ ప్రాంతమంతా మార్మోగుతోంది. పోతరాజుల వీరంగాలు, శివసత్తుల ఆటలతో జాతర శోభ సంతరించుకుంది. దశాబ్ది బోనాల వేడుకల పేరుతో ఈ సారి ప్రభుత్వం బోనాలను మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రూ.20 కోట్ల నిధులను కేటాయించింది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి నేటి నుంచి ఆషాఢమాసం మొత్తం గురు, ఆదివారాల్లో బోనాలను నిర్వహించారు. అమ్మవారికి మొత్తం 9 వారాలు 9 పూజలు ప్రత్యేకంగా చేయనుంది. నేడు తొలిపూజ కావడంతో ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు లంగర్ హౌస్ నుంచి ఊరేగింపుగా వెళ్లి చోటాబజార్లోని పూజారి ఇంట్లో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం బంజారా దర్వాజ వైపు నుంచి నజర్ బోనంతో అమ్మవారి ఊరేగింపు గోల్కొండ కోటకు చేరుకుంటుంది. ఆలయంలో అమ్మవారి ఘటాలను ఉంచిన తరువాత భక్తులు బోనాలు ఎక్కిస్తారు. నేటి నుంచి ఆగస్టు 4 వరకు గోల్కొండలో బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి. అనంతరం ఈ నెల 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి.. 28, 29 తేదీల్లో లాల్ దర్వాజా బోనాలు జరగనున్నాయి.

## అమ్మవారికి మంత్రి పట్టు వస్త్రాలు



హైదరాబాద్లో అషాఢమాన బోనాల సందడి మొదలైంది. ఇందులో భాగంగా గోల్కొండ శ్రీజగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించారు మంత్రి కొండా సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు . గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు లంగర్హౌస్ నుంచి బోనాల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. . నెలరోజులపాటు బోనాల జాతర అంగరంగ వైభవంగా సాగనుంది. మరోవైపు బోనాల ఉత్సవాల ఊరేగింపు ప్రారంభమైంది. డప్పువాయిద్యాలు, పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య కోలాహలంగా ఊరేగింపు సాగింది. లంగర్ హౌజ్ నుండి గోల్కొండ కోట వరకు ఘటాల ఊరేగింపు జరిగింది. కళాకారులు పూనకాలతో ఊగిపోయారు. కాగా గోల్కొండ బోనాలకు పలువురు రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరయ్యారు. అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. పోతురాజుల ఊరేగింపులు, విన్యాసాలు తిలకించారు. బోనాల పండుగ జరిగే అన్ని రోజులు భక్తులకు ప్రభుత్వం కోటలోకి ఉచిత ప్రవేశం కల్పించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హెల్త్, ట్రాఫిక్, ఎలక్ట్రిసిటీ అధికారులు విధుల్లో ఉన్నారు. ఇదిలా ఉంటే వేడుకలు వీక్షించేందుకు వచ్చే భక్తులకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా జలమండలి భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. అలాగే ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేకంగా హెల్త్ క్యాంప్ల ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైయ్యే అంబులెన్సు సిద్ధం చేశారు. అగ్ని మాపక సిబ్బంది కూడా అన్ని ఏర్పాట్లు చేశారు.



## దిగ్గజాల పోరు : హర్భజన్ కమ్రాన్ అక్మల్ డిష్యుం డిష్యుం

వరల్డ్ ఛాంపియషిప్ ఆఫ్ లెజెండ్స్-2024లో భాగంగా పాకిస్థాన్ ఛాంపియన్స్తో తలపడిన మ్యాచ్లో ఇండియా ఛాంపియన్స్ 68 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 243 పరుగులు చేసింది. టాప్ ఆర్డర్ కమ్రాన్ అక్మల్ (77; 40 బంతుల్లో, 9 ఫోర్లు, 4 సిక్సర్లు), షర్జీల్ ఖాన్ (72; 30 బంతుల్లో, 7 ఫోర్లు, 5 సిక్సర్లు), మక్సూద్ (51; 26 బంతుల్లో, 2 ఫోర్లు, 5 సిక్సర్లు ) సత్తాచాటారు.ఆర్పీ సింగ్, అనురీథ్ సింగ్, ధావల్ కులకర్ణి, పవన్ నేగి తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో భారత్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. సురేశ్ రైనా (52; 40 బంతుల్లో, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకంతో పోరాడాడు. ఓపెనర్లు అంబటి రాయుడు (39; 23 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), రాబిన్ ఉతప్ప (22; 12 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్) పరుగులు చేశారు. అయితే మ్యాచ్ అనంతరం ఇండియా ఛాంపియన్స్ కెప్టెన్ హర్భజన్ సింగ్, పాకిస్థాన్ ఛాంపియన్స్ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ సీరియస్గా మాట్లాడుకున్నారు.సిబ్బంది వాళ్ల సంభాషణ ముగించాలని కోరినా.. కమ్రాన్ను భజ్జీ పక్కకి తీసుకెళ్లి మరి మాట్లాడాడు. అయితే ఇటీవల జరిగిన టీ20 వరల్డ్ కప్ భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అనంతరం కమ్రాన్ చేసిన వ్యాఖ్యలకు హర్భజన్ క్లాస్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.భారత్-పాకిస్థాన్ మ్యాచ్ను ఉద్దేశిస్తూ ఓ న్యూస్ ఛానెల్లో కమ్రాన్ అక్మల్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అర్షదీప్ సింగ్ను అవమానిస్తూ, సిక్కు మతం గురించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీనిపై హర్భజన్ ట్విటర్ వేదికగా అప్పుడే తీవ్రంగా స్పందించాడు. సిక్కుల గురించి నోరుజారక ముందే చరిత్ర తెలుసుకోవాలని, చేసిన మేలు గుర్తుంచుకోవాలని మండిపడ్డాడు. ఆ తర్వాత కమ్రాన్ అక్మల్ కమ్రాన్ అక్మల్ భజ్జీకి, సిక్కుల కమ్యూనిటీకి క్షమాపణలు చెప్పాడు.

# జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం

## ఓటమికి పదింతల ప్రతీకారం





జింబాబ్వే పర్యటనలో టీమిండియా తొలి విజయాన్నందుకుంది. ఐదు టీ20ల సిరీస్ను ఓటమితో ప్రారంభించిన టీమిండియా 24 గంటల వ్యవధిలోనే పదింతల ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో సమష్టిగా చెలరేగిన టీమిండియా 100 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ను 1-1తో సమం చేసింది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 234 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(46 బంతుల్లో 7 బౌండరీలు, 8 సిక్సతో 100) శతక్కొట్టగా.. రుతురాజ్ గైక్వాడ్(47 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్తో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. చివర్లో రింకూ సింగ్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సతో 48 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, వెల్లింగ్టన్ మసకడ్జా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన జింబాబ్వే 18.4 ఓవర్లలో 134 పరుగులకు కుప్పకూలింది. ముఖేష్ కుమార్(3/37), ఆవేశ్ ఖాన్(3/15) మూడేసి వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించగా.. రవి బిష్ణోయ్(2/11), వాషింగ్టన్ సుందర్(1/28) కీలక వికెట్లు తీసారు. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ వెస్లీ మధెవెరె(43), లూక్ జోంగ్వే(33) బ్రియాన్ బెన్నెట్(26) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్ల ధాటికి ముగ్గురు బ్యాటర్లు ఖతా తెరవలేకపోయారు. ఇరు జట్ల మధ్య మూడో టీ20 బుధవారం(జులై 10) జరగనుంది. శనివారం జరిగిన తొలి టీ20లో టీమిండియా 13 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక 102 పరుగులకు ఆలౌటైంది.

### అభిషేక్ శర్మ విధ్వంసం.. 46 బంతుల్లో శతకం!

టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. అరంగేట్ర మ్యాచ్లో డకౌట్గా వెనుదిరిగిన ఈ సన్రైజర్స్ బ్యాటర్.. రెండో మ్యాచ్లో మాత్రం శతక్కొట్టాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన అభిషేక్ శర్మ 46 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. 7 బౌండరీలు, 8 సిక్సతో జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డాడు.ఇన్నింగ్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ.. ఐపీఎల్ తరహా బ్యాటింగ్తో చెలరేగాడు. 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ.. మరో 13 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకొని రెండో ఇన్నింగ్స్లోనే శతకాల ఖాతా తెరిచాడు. మసకడ్జా వేసిన 14వ ఓవర్లో భారీ సిక్స్ బాది.. శతకం పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ.. మరుసటి బంతికే ఔటయ్యాడు.

ఈ సెంచరీతో అభిషేక్ శర్మ పలు రికార్డులను తమ పేరిట లిఖించుకున్నాడు. భారత్ తరవున అత్యంత వేగంగా సెంచరీ చేసిన నాలుగో బ్యాటర్గా గుర్తింపు పొందాడు. ఈ జాబితాలో 38 బంతుల్లో సెంచరీ సాధించిన రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉండగా.. సూర్యకుమార్ యాదవ్(45), కేఎల్ రాహుల్(46), అభిషేక్ శర్మ(46) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

అంతర్జాతీయ టీ20ల్లో అతి తక్కువ ఇన్నింగ్స్లోనే తొలి శతకం బాదిన మొదటి భారత బ్యాటర్గా కూడా అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. రెండు ఇన్నింగ్స్లోనే అభిషేక్ శర్మ తొలి టీ20 సెంచరీ అందుకోగా.. దీపక్ హుడా మూడు ఇన్నింగ్స్ల తర్వాత, కేఎల్ రాహుల్ నాలుగు ఇన్నింగ్స్ల తర్వాత శతకాలు నమోదు చేశారు.అభిషేక్ శర్మ శతకానికి రుతురాజ్ గైక్వాడ్(47 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్తో 77), రింకూ సింగ్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సతో 48 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్ తోడవ్వడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 234 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్మన్ గిల్(2) ఒక్కడే నిరాశపరిచాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, వెల్లింగ్టన్ మసకడ్జా తలో వికెట్ తీసారు.

ఆ మరుసటి ఓవర్లో డియోన్ మేయర్స్(0), సికిందర్ రాజా(4)లను ఆవేశ్ ఖాన్ పెవిలియన్ చేర్చడంతో జింబాబ్వే 46 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో జోనాథన్ కాంప్బెల్, మధెవెరె ఆచితూచి ఆడారు. అయితే జోనాథన్(10)ను సుంధర్ ఔట్ చేయగా.. క్లైవ్ మదండే(0)ను రవి బిష్ణోయ్ డకౌట్గా పెవిలియన్ చేర్చాడు. వెల్లింగ్టన్(1)ను జురెల్ సూపర్ త్రోతో రనౌట్ చేయగా.. హాఫ్ సెంచరీకి చేరువైన వెస్లీని రవి బిష్ణోయ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. చివరి రెండు వికెట్లను ముఖేష్, ఆవేశ్ ఖాన్ పడగొట్టడంతో భారత విజయం లాంఛనమైంది.


## అప్పటివరకు రోహిత్ శర్మనే కెప్టెన్ : జై షా



టీ20 వరల్డ్ కప్-2024లో భారత్ ఛాంపియన్గా నిలిచింది. అయితే ట్రోఫీ సాధించిన అనంతరం స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా టీ20 ఫార్మాట్కు గుడ్బై చెప్పారు. భవిష్యత్ తరానికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రోహిత్-కోహ్లి ప్రకటించారు. దశాబ్ద కాలం పాటు భారత విజయాల్లో ఈ ఇద్దరూ కీలక పాత్ర పోషించారు.అన్నిఫార్మాట్లలో భారత బ్యాటింగ్కు మూలస్తంభాలుగా సేవలు అందించారు.

అలాంటి ఈ ఇద్దరు ఒకేసారి పొట్టి ఫార్మాట్కు గుడ్బై పలకడంతో అభిమానులు ఆందోళన చెందారు. అంతేగాక వన్డే, టెస్టు ఫార్మాట్కు కూడా ఏ దశలో అయినా రిటైర్మెంట్ ప్రకటిస్తారనే సందేహాలు మొదలయ్యాయి. అయితే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కనీసం ఎప్పటివరకు భారత్కు ప్రాతినిథ్యం వహిస్తారనే విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ జైషా పేర్కొన్నాడు. 2025లో జరిగే వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ వరకు సీనియర్లు కచ్చితంగా జట్టులో ఉంటారని జైషా తెలిపాడు. అంతేగాక అప్పటివరకు రోహిత్ శర్మనే కెప్టెన్ అని జై షా పేర్కొన్నాడు. "వరుసగా పది మ్యాచ్లు గెలిచాం. కానీ నవంబర్ 23న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ విజయం సాధించలేకపోయాం. ట్రోఫీని సాధించనప్పటికీ హృ ఎదయాలు గెలిచాం. ఆ తర్వాత రాజ్కోట్లో నేనో విషయం చెప్పాను. జూన్ 29న హృఎదయాలతో టీ20 వరల్డ్ కప్ను గెలుస్తున్నాం. బార్బడోస్ భారత జెండా పాతుతున్నాం. చెప్పినట్లుగానే మన కెప్టెన్ రోహిత్ బార్బడోస్ మైదానంలో మువ్వన్నెల జెండాను పాతాడు" "ఇక రానున్న ఐసీసీ టోర్నమెంట్లు.. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్, ఛాంపియన్స్ ట్రోఫీని కూడా రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా గెలుస్తుందని, మరోసారి ఛాంపియన్లుగా నిలుస్తామని గట్టిగా నమ్ముతున్నాను" అని జై షా పేర్కొన్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ ఇంగ్లండ్లోని లార్డ్స్ వేదికగా వచ్చే ఏడాది జూన్లో జరగనుంది. ప్రస్తుతం విరాట్ కోహ్లి వయస్సు 35, రోహిత్ శర్మ వయస్సు 37 ఏళ్లు.

## రిటైర్మెంట్ ప్రకటించిన డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్ జాన్ సీనా



డబ్ల్యూడబ్ల్యూఈ అభిమానులకు హార్ట్ బ్రేకింగ్ న్యూస్. స్టార్ రెజ్లర్ జాన్ సీనా రెజ్లింగ్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వచ్చే ఏడాది జరగనున్న 'రెసిల్ మేనియా 41'తో ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. 2001లో రెజ్లింగ్లో ఎంట్రీ ఇచ్చిన జాన్ సీనా 16 సార్లు డబ్లూడబ్ల్యూఈ ఛాంపియన్గా నిలిచారు.రెజ్లింగ్తో పాటు నటనతోనూ జాన్ సీనా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు సంపాదించుకున్నాడు. హాలీవుడ్ సినిమాల్లో, టీవీ షోల్లో సీనా నటించాడు. గతేడాది ఈవెంట్లో భాగంగా ఈ స్టార్ హైదరాబాద్కు కూడా వచ్చాడు. అతన్ని చూడటానికి తెలుగు అభిమానులు ఎగబడ్డారు. పవర్ఫుల్ పంచ్లతో ప్రత్యర్థులపై విరుచుకుడే సీనా అటాకింగ్ గేమ్కు అభిమానులు ఫిదా అవుతుంటారు. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా రెజ్లింగ్లో ఉన్న తాను ఎన్నో అనుభవాలు ఆస్వాదించానని జాన్ సీనా పేర్కొన్నాడు. ఇక వీడ్కోలు తీసుకునేందుకు సమయం ఆసన్నమైందని భావిస్తున్నట్లు చెప్పాడు. తన అభిమానులకు ప్రత్యేక కృఎతజ్ఞతలు తెలిపాడు. వాళ్ల వల్లే తన కెరీర్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నానని వివరించాడు. డబ్ల్యూడబ్ల్యూఈకీ ఉన్న ఆదరణను తన మాటల్లో వర్ణించలేనని జాన్ సీనా ఎమోషనల్ అయ్యాడు. 2025లో జాన్ సీనా రాయల్ రంబుల్, ది ఎలిమినేటర్ ఛాంబర్, రెసిల్ మేనియా 41లో తలపడనున్నాడు. కాగా, రెసిల్ మేనియా లాస్ వెగాస్లోని అల్లెజియంట్ స్టేడియంలో జరగనుంది.

# 'ద్రావిడ్' కు భారతరత్న ఇవ్వాలన్న భారత క్రికెట్ దిగ్గజం



టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024 విజయంలో కీలక పాత్ర పోషించిన దిగ్గజ క్రికెటర్, దివాల్ రాహుల్ ద్రవిడ్కు భారత రత్న ఇవ్వాలని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. కెప్టెన్గా.. ఆటగాడిగా.. కోచ్గా ఎనలేని సేవలు అందించిన రాహుల్ ద్రవిడ్ను కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారంతో గౌరవించాలని లిటిల్ మాస్టర్ డిమాండ్ చేశాడు.

అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన టీమిండియా.. సౌతాఫ్రికాను ఓడించి 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టైటిల్ను ముద్దాడింది. ఓటమెరుగని జట్టుగా టీ20 ప్రపంచకప్ అందుకున్న తొలి జట్టుగా చరిత్రకెక్కింది.

టీమిండియా విజయం వెనుక హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పాత్ర ఎంతో ఉంది. గత సెప్టెంబర్లోనే అతని పదవి కాలం ముగియగా కెప్టెన్ రోహిత్ శర్మ విజ్ఞప్తితో అతను తన కోచింగ్ బాధ్యతలను ప్రపంచకప్ వరకు పొడిగించుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2021 అనంతరం టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ ద్రవిడ్.. రోహిత్ సేన అసాధారణ విజయంలో కీలక పాత్ర పోషించాడు.



టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టే ముందు రాహుల్ ద్రవిడ్ రెండేళ్ల పాటు ఎన్సీఏ డైరెక్టర్గా కుర్రాళ్లను తయారు చేశాడు. భారత్ అండర్ 19 జట్టుతో పాటు భారత్-ఏ జట్టుకు కోచ్గా వ్యవహరించాడు. ప్రస్తుతం జట్టులో ఉన్న రిషభ్ పంత్తో పాటు అర్ష్దీప్ సింగ్లు రాహుల్ ద్రవిడ్ తయారు చేసిన ఆటగాళ్లే. ఈ క్రమంలోనే రాహుల్ ద్రవిడ్కు భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ చేద్దామని సునీల్ గవాస్కర్ ఓ దిన పత్రికకు రాసిన కాలమ్లో పిలువు నిచ్చాడు.

'రాహుల్ ద్రవిడ్ సారథిగా.. ఆటగాడిగా.. కోచ్గా టీమిండియాకు ఎనలేని సేవలు అందించాడు. ఎన్సీఏ డైరెక్టర్గా ప్రతిభావంతులైన కుర్రాళ్లను భారత క్రికెట్కు పరిచయం చేశాడు. హెడ్ కోచ్గా టీమిండియాకు అద్భుతమైన ఫలితాలు అందించాడు. 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టీమిండియాను విశ్వవిజేతగా నిలబెట్టాడు. కెరీర్లో ఏనాడు స్వార్థం చూపించలేదు. రాహుల్ ద్రవిడ్ అన్ని వర్గాలను అలరించిన వ్యక్తి. రాహుల్ ద్రవిడ్కు దేశ అత్యున్న పురస్కారం భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ చేద్దాం. భారత రత్న రాహుల్ ద్రవిడ్.. ఈ మాట వింటేనే అద్భుతంగా అనిపిస్తోంది. రాహుల్ ద్రవిడ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుదాం. మీరు కూడా నాతో చేయి కలపండి. రాహుల్ ద్రవిడ్కు భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ ప్రభుత్వం ముందు ఉంచుదాం'అని సునీల్ గవాస్కర్ తన కథనంలో రాసుకొచ్చాడు.

దేశ అత్యున్నత పురస్కారాన్ని క్రీడా రంగం నుంచి దిగ్గజ క్రికెటర్, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ మాత్రమే అందుకున్నారు. 2014లో అతనికి ఈ అత్యున్నత పురస్కారం లభించింది. ఈ అవార్డు అందుకున్న అతి పిన్నవయస్కుడిగా కూడా సచిన్ చరిత్రకెక్కారు.

## ధోనీనే భారత అత్యుత్తమ కెప్టెన్..: గంభీర్



భారత మాజీ కెప్టెన్, ప్రపంచకప్ విజేత మహేంద్ర సింగ్ ధోనీ పుట్టినరోజు నేడు. తన 43వ బర్త్డే సెలబ్రేషన్ను ధోనీ చాలా సింపుల్గా చేసుకున్నాడు. అతికొద్ది మంతి ఆత్మీయుల సమక్షంలో కేక్ను కట్ చేసి స్పెషల్ డేను ప్రత్యేకంగా మలుచుకున్నాడు. అయితే ఈ సందర్భంగా ధోనీ గురించి స్టార్ స్పోర్ట్స్ ఓ ప్రత్యేక వీడియోను రిలీజ్ చేసింది.ఈ వీడియోలో మాజీ క్రికెటర్లు గౌతమ్ గంభీర్, ఇర్ఫాన్ పఠాన్, నాజర్ హుస్సేన్, డ్వేన్ బ్రావో, ఆర్పీ సింగ్ ధోనీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. అంతేగాక ధోనీ గొప్పదనాన్ని వివరిస్తూ కొనియాడారు. భారత క్రికెట్ చరిత్రలో ధోనీనే అత్యుత్తమ కెప్టెన్ అని గంభీర్ ప్రశంసించాడు. ధోనీతో గల అనుబంధాన్ని పంచుకున్నాడు. "ఎంతో మంది కెప్టెన్లు వస్తుంటారు, వెళ్తుంటారు. కానీ టీమిండియా తరఫున ధోనీ సాధించిన రికార్డును అందుకోవడం చాలా కష్టం. టెస్టుల్లో నంబర్ వన్ స్థానాన్ని అందుకోవచ్చు. విదేశాల్లో మ్యాచ్లను గెలవచ్చు. కానీ రెండు ఐసీసీ వరల్డ్ కప్లను, ఓ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని అందుకోవడం ఎంతో ప్రత్యేకం. దీని కంటే గొప్ప విజయం మరొకటి లేదు""మేం ఎన్నో కీలక ఘట్టాల్లో కలిసి ఉన్నాం. టీ20 వరల్డ్ కప్, వన్డే వరల్డ్ కప్ విజయం, ఆస్ట్రేలియాలో కామెన్వెల్త్ బ్యాంక్ సిరీస్, న్యూజిలాండ్లో టెస్టు సిరీస్ గెలవడం, దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ను డ్రా చేయడం, ఆసియా కప్ విజేతగా నిలవడం.. ఇలా ఎన్నో మధుర క్షణాల్లో భాగస్వామిగా ఉన్నాను. అతను భారతదేశ అత్యుత్తమ కెప్టెన్" అని గంభీర్ పేర్కొన్నాడు.సారథిగా ధోనీ మూడు ఐసీసీ ట్రోఫీలను దేశానికి అందించిన విషయం తెలిసిందే. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే వరల్డ్ కప్, 2013 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలను గెలిచాడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్కు మహీ అయిదు టైటిళ్లు అందించాడు. అయితే గత సీజన్లో కెప్టెన్సీ నుంచి తప్పుకున్న ధోనీ వికెట్కీపర్గా సీఎస్కే జట్టులో కొనసాగుతున్నాడు.

# సెమీస్‌లో నెదర్లాండ్స్



యూరో కప్లో సెమీఫైనల్స్లో తలపడే జట్లు ఏంటో తేలిపోయాయి. క్వార్టర్ ఫైనల్లో టర్కీపై నెదర్లాండ్స్ 2-1 తేడాతో విజయం సాధించి సెమీస్కు దూసుకెళ్లింది. జులై 11న సెమీఫైనల్లో ఇంగ్లండ్తో నెదర్లాండ్స్ తలపడనుంది. జులై 10 జరగనున్న మరో సెమీస్లో స్పెయిన్తో ఫ్రాన్స్ పోటీపడనుంది.

నెదర్లాండ్స్-టర్కీ మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. తొలి అర్ధభాగంలో టర్కీ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. సమేత్ అకైడిన్ హెడర్ ద్వారా గోల్ సాధించాడు. అయితే రెండో అర్ధభాగంలో నెదర్లాండ్స్ పుంజుకుంది. 70వ నిమిషంలో స్టెఫాన్ గోల్ చేసి స్కోరును సమం చేశాడు. అయితే మెర్ట్ ముల్డర్ సెల్ఫ్ గోల్తో నెదర్లాండ్స్ 2-1తో విజయం సాధించింది.

స్విట్జర్లాండ్తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఇంగ్లండ్ పెనాల్టీ షూటౌట్లో 5-3తో గెలిచి సెమీస్కు చేరింది. అయితే ఇంగ్లండ్కు స్విట్జర్లాండ్ గట్టిపోటీని ఇచ్చింది. మ్యాచ్ను అంత సులువుగా స్విస్ వదులుకోలేదు. ఇంగ్లండ్ కంటే ముందే స్విట్జర్లాండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. 75వ నిమిషంలో బ్రీల్ ఎంబోలో గోల్ కొట్టి స్కోరు ఖాతా ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత ఇంగ్లండ్ గొప్పగా పుంజుకుంది. అయిదు నిమిషాలకే గోల్ సాధించి స్కోరు సమం చేసింది.బుకాయో సాకా గోల్ సాధించి ఇంగ్లండ్ను పోటీలోకి తెచ్చాడు. నిర్ణీత సమయంతో పాటు అదనపు సమయం ముగిసేసరికి ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ షూటౌట్కు దారితీసింది. ఇందులో ఇంగ్లండ్ 5-3తో స్విట్జర్లాండ్ను ఓడించింది. కాగా, యూరో కప్ ఫైనల్ జులై 15న జరగనుంది.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
సోమవారం
8 జూలై 2024


# సూర్య సినిమా

## జూలై 8న ‘మిస్టర్ బచ్చన్’ ఫస్ట్ సింగిల్



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కిక్కాస్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘మిస్టర్ బచ్చన్’ కోసం మరోసారి కలిశారు. మాస్ మహారాజా, మాస్ మేకర్ మాస్ రీయూనియన్ మునుపెన్నడూ లేని ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. రీసెంట్ గా రిలీజైన షోరీల్ వీడియో కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఇప్పుడు ‘మిస్టర్ బచ్చన్’ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. ఫస్ట్ సింగిల్ సితార్ సాంగ్ జులై 8న రిలీజ్ కానుంది. స్టార్ కంపోజర్ మిక్కీ జె మేయర్ ఈ సినిమా కోసం అదిరిపోయే ఆల్బం కంపోజ్ చేశారు. రవితేజ, హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు మ్యూజికల్ గా హిట్స్ గా అలరించాయి. ‘మిరపకాయ్’ ఆడియో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ‘మిస్టర్ బచ్చన్’ ఆల్బమ్ కూడా చార్ట్ బస్టర్ హిట్ కాబోతోంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ నటిస్తుండగా, జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.

ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు, అయనంక బోస్ డీవోపీ కాగా బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీం సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న “మిస్టర్ బచ్చన్” కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## 26న “తుఫాన్” ట్రైలర్



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ “తుఫాన్”. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో “తుఫాన్” సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. “తుఫాన్” సినిమాను ఈ నెల 26వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. ఇటీవల విడుదల చేసిన “తుఫాన్” ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో ఈ రోజు ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ మీరంతా చూపిస్తున్న లవ్ అండ్ ఎఫెక్షన్‌కు చాలా థ్యాంక్స్. హైదరాబాద్‌లో త్వరలో ఒక లైవ్ కాన్సర్ట్ చేస్తాను. “తుఫాన్” ను ఈనెల 26న థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం. మీతో కలిసి నేనూ ఈ సినిమా థియేటర్స్‌లో చూడాలని అనుకుంటున్నా. “తుఫాన్” వంటి మంచి మూవీ నాకు ఇచ్చిన దర్శకుడు విజయ్ మిల్టన్‌గారికి థ్యాంక్స్. ఆయన అద్భుతమైన దర్శకుడే కాదు సినిమాటోగ్రాఫర్ కూడా. “తుఫాన్” సినిమాకు ఎక్స్‌లెంట్ విజువల్స్ క్యాప్చర్ చేశారు. ఈ సినిమా నేపథ్యం కొత్తగా ఉంటుంది. మేఘా నేనూ పెయిర్‌గా ఆకట్టుకుంటాం. మీరంతా “తుఫాన్” సినిమాను ఎంజాయ్ చేస్తారు.

## ‘సరిపోదా శనివారం’



**చారులతగా ప్రియాంక మోహన్**

పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్ ‘సరిపోదా శనివారం’లో నేచురల్ స్టార్ నాని సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. గ్యాంగ్ లీడర్ తర్వాత నానితో ఆమెకిది రెండో సినిమా. మేకర్స్ ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రియాంక మోహన్ చారులత అనే ఇన్నోసెంట్ పోలీసుగా కనిపించింది. ఆమె క్యారెక్టర్‌లో ఫిట్‌గా కనిపిస్తుంది. అందమైన చిరునవ్వు ఆకట్టు కుంది. ఖాకీ దుస్తులు ధరించి, భుజంపై బ్యాగ్‌తో నడుస్తూ కనిపిం చింది. సినిమాలో ప్రియాంక పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డివివి ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. మురళి జి డీవోపీ కాగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## ‘బచ్చల మల్లి’ డబ్బింగ్ ప్రారంభం

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ ‘బచ్చల మల్లి’లో ఇంటెన్స్ రోల్ లో కనిపించబోతున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్ గా రిలీజ్ చేసిన హీరో నరేష్



మాస్-అప్పీలింగ్ బర్త్ డే గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ‘బచ్చల మల్లి’ మూవీని ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ ఇటీవలే ఎనౌన్స్ చేశారు. తాజాగా మేకర్స్ సినిమా డబ్బింగ్‌ని ప్రారంభించారు. ఈ మూవీలో నరేష్ ఇంతకు ముందు ఎన్నడూ చేయని మాస్ క్యారెక్టర్‌లో ఆదర గొట్టబోతున్నారు. డైరెక్టర్ సుబ్బు నరేష్ ని మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

## టైటానిక్,అవతార్‌ల నిర్మాత కన్నుమూత

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులకు కొన్ని సినిమాల పేర్లు సుపరిచితం. వాటిల్లో టైటానిక్ మరియు అవతార్ లు ముందు ఉంటాయి అనడంలో సందేహం లేదు. టైటానిక్ వచ్చి నాలుగు దశాబ్దాలు అవుతున్నా కూడా ఇంకా ఆ సినిమా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇప్పుడు విడుదల చేసిన వందల కోట్ల వసూళ్లు ఆ సినిమా రాబట్టడం




ఖాయం. ఇక అవతార్ సినిమాతో ప్రపంచ సినీ ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకు వెళ్లారు. ఈ రెండు సినిమాలను రూపొందించిన దర్శకుడు జేమ్స్ కామెరూన్ అయితే ఆయన వెనుక ఉండి నడిపించింది మాత్రం జోన్ లాండో. ప్రపంచం మెచ్చిన సినిమాలను నిర్మించిన జోన్ లాండో కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న లాండో ఆరోగ్యం మరింతగా విషమించడంతో తుది శ్వాస విడిచినట్లు ఫ్యామిలీ మెంబర్స్ ప్రకటించారు. లాండో కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. 1980 లో ప్రొడక్షన్ హౌస్ ను ఏర్పాటు చేసిన జోన్ లాండో ఏ సినిమా పడితే అది తీయకుండా ఇప్పటి వరకు అవతార్ 4 పార్ట్ లతో కలిపి కేవలం 8 సినిమాలను మాత్రమే నిర్మించాడు. ఈయన నిర్మించిన సినిమాల్లో 14 ఆస్కార్ నామినేషన్స్ ను సొంతం చేసుకోగా 11 ఆస్కార్ అవార్డులను సొంతం చేసుకున్నాయి. టైటానిక్ కోసం భారీగా ఖర్చు చేస్తున్న సమయంలో చాలా మంది ఈయన తీరును తప్పుబట్టారట.

## “కలి” మూవీ టీజర్

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా “కలి”. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో “రుద్ర క్రియేషన్స్” సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం



వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. “కలి” మూవీ టీజర్ ను రిలీజ్ చేశారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ నాగ్ అశ్విన్. “కలి” మూవీ టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఆకట్టుకుందని, ఒక కొత్త కాన్సెప్ట్‌ను డైరెక్టర్ శివ శేషు తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొ స్తున్నట్లు టీజర్ తో తెలుస్తోందని ఆయన అన్నారు. “కలి” మూవీ టీమ్ కు నాగ్ అశ్విన్ బెస్ట్ విశెస్ అందజేశారు. ఈ చిత్ర నిర్మాత లీలా గౌతం వర్మ మాట్లాడుతూ నాగ్ అశ్విన్‌గారు ఎంతో బిజీగా ఉన్నా మాకు టైమ్ ఇచ్చి “కలి” మూవీ టీజర్‌ను లాంఛ్ చేసినందుకు ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం అని చెప్పారు.

## ‘డార్లింగ్’ ట్రైలర్ చాలా హిలేరియస్ గా వుంది



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో అశ్విన్ రామ్ దర్శకత్వం వహించిన యూనిక్ రోమ్-కామ్ ‘డార్లింగ్’ హిలేరియస్ టీజర్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది, ఆ తర్వాత రెండు సూపర్ హిట్ పాటలు అలరించాయి. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. డిఫరెంట్ క్యారెక్టరైజేషన్స్ ఉన్న ఓ యంగ్ కపుల్ స్టోరీ ఇది. హీరో చాలా అమాయకుడు, జీవితంలో అతని ఏకైక లక్ష్యం ఒక మంచి అమ్మాయిని పెళ్లి చేసుకుని పారిస్‌లో హనీమూన్‌కి తీసుకెళ్లడం. అయితే, ఆనంది తన జీవితంలోకి భార్యగా ప్రవేశించడంతో అతని కలలు చెదిరిపోతాయి. అతని డ్రీమ్స్ ని చెదరగొడుతూ, ప్రతిరోజూ తనకి చుక్కలు చూపిస్తూ, అతన్ని కొడుతుంది. ఆమెను దుష్టశక్తి ఆవహించిందని చాలామంది అనుకుంటుండగా, ఆమెకు స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉందని తెలుతుంది. మేకర్స్ ట్రైలర్ ద్వారా సినిమా స్టోరీ లైన్ డిస్ క్లోజ్ చేసినప్పటికీ, కథలో కొన్ని మలుపులు ఉన్నాయి. లీడ్ పెయిర్‌కి బలమైన క్యారెక్టరైజేషన్స్ రాశాడు దర్శకుడు అశ్విన్ రామ్. పెళ్లి గురించి కలలు కనే యువకుడి పాత్రలో ప్రియదర్శి అత్యద్భుతంగా నటించారు, నభా పాత్రకు డిఫరెంట్ లేయర్స్ వున్నాయి. స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ పాత్రకు కొత్త కోణాన్ని యాడ్ చేస్తోంది. అనన్య నాగళ్ల ఓ ఇంపార్టెంట్ క్యారెక్టర్లో కనిపించింది. ఒకే ఒక్క సీక్వెన్స్‌లో బ్రహ్మానందం తన ప్రజెన్స్ ని చాటుకున్నారు.

## ఎవరు ఎందుకు ఫస్ట్ లుక్



వీటి ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై రవి సిరోర్, నివిష్క పాటిల్, హీరో హీరోయిన్లుగా ఎస్ జి ఆర్ దర్శకత్వంలో జి. వెంకటేష్ రెడ్డి నిర్మించిన ఫ్యామిలీ ఎంటర్ టైనర్ “ఎవరు ఎందుకు”. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ ని రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి నిన్న ఆవిష్కరించారు. అలాగే ఈ చిత్ర లిరికల్ సాంగ్‌ని ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హీరో రవి సిరూర్ , సంగీత దర్శకులు సతీష్ ఆర్యన్,సహనిర్మాతలు పిడిఆర్ ప్రసాద్ రెడ్డి, వినయ్ రెడ్డి,లేపాక్షి ఆలయ చైర్మన్ రామానంద్ శర్మ, కృష్ణంరాజు స్టేట్ ప్రెసిడెంట్ రామచంద్ర శాస్త్రి, , ఆర్టిస్ట్ శృతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి మాట్లాడుతూ “వెంకటరెడ్డి ప్రభాస్ ఫ్యాన్స్ హిందూపూర్ ప్రెసిడెంట్‌గా ఎప్పటినుంచో ఉన్నారు. ఆయన మా ఫ్యామిలీ మొత్తానికి అభిమాని. అటువంటి ఆయన నిర్మాతగా మారడం చాలా ఆనందంగా ఉంది. ఈరోజు ఇంతమంది ప్రముఖ నటుల ఫోటోల మధ్యన ,ఫిలిం ఛాంబర్‌లో ఈ ఫస్ట్ లుక్ ఆవిష్కరణ చూస్తుంటే మహానటుల దీవెన వీళ్లకు ఉన్నట్లుగా అనిపిస్తుంది. ప్రభాస్ ఫ్యాన్స్ నుంచి సినీ పరిశ్రమకు ఒక డైరెక్టర్ రావాలి, ఒక ప్రొడ్యూసర్ కావాలి, ఒక యాక్టర్ రావాలి. మాతోపాటు మా అభిమానులు అందరూ బాగుండాలి అని కోరుకుంటున్నాను” అన్నారు.



## అందాల మృణాల్

హిందీ బుల్లితెర మరియు వెండి తెర ప్రేక్షకులను సుదీర్ఘ కాలంగా అలరిస్తూ వస్తున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తెలుగు లో సీతారామం సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. చాలా కాలంగా హిందీలో చేస్తున్న సినిమాలు, సీరియల్స్ ద్వారా రాని గుర్తింపు కేవలం సీతారామం సినిమాతో వచ్చింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరోయిన్ మృణాల్. భారీ పారితోషికం తీసుకుంటూ, వరుస సినిమాలు చేస్తున్న మృణాల్ ఠాకూర్ రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. మరోసారి తన అందాల ఆరబోత వీడియో తో వైరల్ అయ్యింది. ముంబైలోని బాంద్ర లో మృణాల్ ఠాకూర్ కనిపించింది. జీన్స్ షర్ట్ ధరించిన మృణాల్ కన్నుల విందు చేసింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ మధ్య కాలంలో మృణాల్ బరువు తగ్గినట్లు ఉంది అంటూ ఈ వీడియోను చూసిన చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.